

# పిల్లల భవిష్యత్తు ఉజ్వలంగా మార్చే బాధ్యత ఉపాధ్యాయులది

రాష్ట్ర విద్యా శాఖ కార్యదర్శి డాక్టర్ యోగితా రాణా

16వ పేజీలో...

ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం



వార్త

శుక్రవారం 25, జూలై 2025    16 పేజీలు



# జోరు వాన

రెండు రోజులుగా భారీ వర్షాలు

సింగరేణిలో నిలిచిపోయిన బొగ్గు ఉత్పత్తి

పంటలకు జీవం పోసిన వర్షం

## తడిసి ముద్దయిన ఖమ్మం భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలు

2 లో..

**ఖమ్మం బ్యూరో, ప్రభాతవార్త**

తుఫాను ప్రభావంతో రెండు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు ఉమ్మడి ఖమ్మం జిల్లా తడిసి ముద్దయింది. ప్రధానంగా ఈ వర్షాల వల్ల సింగరేణిలో బొగ్గు ఉత్పత్తి నిలిచిపోయింది. అలాగే వర్షాల ప్రభావంతో చెరువులు కుంటలు మీడియం ఇరిగేషన్ ప్రాజెక్టులో నీరు చేరి కళకళలాడుతున్నాయి. వర్షాభావ పరిస్థితుల వల్ల దెబ్బతిన్న పంటలకు ఈ వర్షాలు జీవం పోసినట్లయింది.ఖమ్మం జిల్లాలో సరాసరి 20 మండలాల్లో కలిపి 5.4 మిల్లీమీటర్ల వర్షపాతం గురువారం నమోదయింది. ప్రధానంగా పెనుబల్లి మండలంలో 10.4 మిల్లీమీటర్ల వర్షపాతం



2 లో..

# ఇష్టానుసారంగా రెస్టారెంట్లలో డొమెస్టిక్ సిలిండర్ల వాడకం

- డొమెస్టిక్ సిలిండర్లను నియంత్రించలేని స్థితిలో పౌర సరఫరాల శాఖ
- బ్లాక్ సిలిండర్లు సప్లై చేస్తున్న ప్రముఖ ఏజెన్సీలు
- నామ మాత్రపు చర్యలు తీసుకోవడం వెనుక ఆంతర్యం ఏంటి,,
- ఫైన్లు తప్ప చర్యలు తీసుకోవడంపై పలు అనుమానాలు
- తమకు పట్టనట్లుగా వ్యవహరిస్తున్న మున్సిపల్‌శాఖ
- అందుబాటులో లేని ఫుడ్ ఇన్‌స్పెక్టర్
- జిల్లా కలెక్టర్ దృష్టి సారించాలి

**కొత్తగూడెం, జూలై 24 – ప్రభాతవార్త:**

ఇంట్లో వంటకు వినియోగించే సిలిండర్ల ధర తక్కువగా ఉంటుంది... అందులోనూ వాటిని ఎక్కువగా డెలివరీ చేస్తారు... అదే కమర్షియల్ సిలిండర్లు అంటే ఎక్కువ ధర పలుకుతుంది... అవి నిబంధనల ప్రకారమే సరఫరా చేస్తారా... ఇవన్నీ తంటాలు ఎందుకు... రిస్కు ఎందుకు తీసుకోవాలి... డొమెస్టిక్ సిలిండర్లు తెచ్చుకుంటే సరిపోతుంది కదా.. అని చాలా వరకు రెస్టారెంట్లు, హోటళ్లలో ఇంట్లో వాడే సిలిండర్లనే వినియోగిస్తున్నారు... అసలే అనుమతులు లేకుండా రెస్టారెంట్లు, హోటళ్లు నిర్వహిస్తుంటే... ఇక సిలిండర్ల వినియోగం గురించి అధికారుల వద్ద అనుమతులు తీసుకుంటారా...అంటూ ప్రజలు ఆరోపిస్తున్నారు. అయితే పౌర సరఫరాల శాఖాధికారులు మాత్రం అటు వైపు కన్నెత్తి చూడటం

# దారుణం

చదువుకుంటున్న కన్న కూతురిని కాలితో తన్నిన తండ్రి

సారపాకలో ఘటన





2వ పేజీలో...

**ప్రభాతవార్త, బూర్గంపాడు**

బుద్ధిగా హోంవర్క్ చేసుకుంటున్న బాలిక పట్ల కన్నతండ్రి మూర్ఖంగా ప్రవర్తించాడు. అకారణంగా ఆమెను దండించాడు. భార్య అడ్డుపడినా పదే పదే చిన్నారి బిగ్గరగా రోదిస్తున్నా ఆమె ముఖంపై కాలుతో తన్నాడు! పైగా ఆ దృశ్యాలను తన వాట్సాప్ స్టేటస్‌గా పెట్టుకున్నాడు. కొత్తగూడెం జిల్లా బూర్గంపాడు మండలం సారపాక గ్రామంలో ఈ ఘటన జరిగింది. బూర్గంపాడు మండలం నాగినేనిప్రోలు రెడ్డిపాలెంకు చెందిన రమేశ్ అనే వ్యక్తి సారపాక ఐటీసీ కర్మాగారంలో ఉద్యోగం చేస్తూ అక్కడే ఓ ఇంటిని అద్దెకు తీసుకుని భార్య భవాని, కుమార్తెతో కలిసి

# మున్నేరులో చిక్కుకున్న పశువుల కాపర్లు

ప్రాణం నష్టం జరగకూడదని , భట్టి, తుమ్మల జే.సి కి ఆదేశాలు...

రంగంలో దిగిన ఎన్ డి ఆర్ ఎఫ్ బృందాలు..

సురక్షితంగా బయటపడ్డ ఐదుగురు కాపర్లు..



2వ పేజీలో...

**చింతకాని ప్రభాత వార్త జులై 24**

మండలంలో చిన్న మండవ గ్రామ శివారు ప్రాంతమైన మున్నేరులో గేదెల మేపుకునేందుకు వెళ్లిన ఐదుగురు పశువుల కాపర్లు వరద ఉద్రుక్తం

# వాన

**(మొదటి పేజీ తరువాయి..)**

నేలకొండపల్లిలో 7.5 కూరులో 7.9 మిల్లీమీటర్లు కల్లూరులో 8 మిల్లీమీటర్ల చొప్పున వర్షపాతం నమోదయింది పాలెం బోనకల్లు ఎర్రుపాలెంలో రెండు మూడు మిల్లీమీటర్ల చొప్పున వసపాతం నమోదయింది తక్కువ వర్షపాతం నమోదైన మండలాల్లో ఈ మూడు మండలాలే ఉండటం గమన హారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని 22 మండలాల్లో వర్షాలు కురవడం వల్ల ఏజెన్సీ ప్రాంతం లోని సాగునీటి ప్రాజెక్టులు నిండిపోయాయి ఉమ్మడి జిల్లాలో 10 లక్షల ఎకరాల్లో వివిధ రకాల పంటలను సాగు చేస్తున్నారు ప్రధానంగా నాలుగు లక్షల ఎకరాలలో పత్తి పంట మరో నాలుగు లక్షల ఎకరాల్లో వరి ని సాగు చేస్తున్నారు వీటిలో వర్షాభావ పరిస్థితుల వల్ల పత్తి పంట బాగా దెబ్బతింది ఈ వర్షాలు తో పత్తికి జీవం పోసినట్టు అయింది వరినారులు పోసుకొని రైతులు నాట్లు వేసేందుకు సిద్ధమయ్యారు ప్రధానంగా ఉమ్మడి జిల్లాలోని వైరా లంకాసాగర్ బేతపల్లి తాళి పేరు ముఖమామిడి తదితర ప్రాజెక్టుల్లో నీరు చేరిపోయింది చెరువులు కుంటల్లో నీరు చేరడంతో వరి నాట్లు వేసేందుకు రైతులు సన్నద్ధమవుతున్నారు పత్తి వరి పంటలతో పాటు మొక్కజొన్న మిరప కంది తదితర పంటలను సాగు చేయనున్నారు ఈ వర్షాల వల్ల ప్రజాజీవనానికి ఎలాంటి ఇబ్బంది లేకపోయినప్పటికీ మూడు రోజులుగా కురుస్తున్న ఈ వర్షాలకు పనులు లేక కూలీలు ఇబ్బంది పడుతున్నారు పట్టణ ప్రాంతాలు పల్లెల్లో రోడ్లన్నీ బురదమయం

అయిపో యాయి ఖమ్మంలోని మున్నేరు కు నీటి ప్రభావం పెరుగుతుండటంతో పరిసర ప్రాంతాలవాసులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు గత ఏడాది ఇదే సమయంలో కురిసిన భారీ వర్షాలకు మున్నేరుకు రెండువైపుల ఉన్న పట్టణ ప్రాంతం లోని ఇండ్లు కొట్టకపోయి కొట్లాది రూపాయల ఆస్తికి నష్టం జరిగింది అధికారులు అప్రమత్తమై మున్నేరు పరిసర ప్రాంతాల్లో నివసిస్తున్న వారిని ఖాళీ చేయించారు ఖమ్మం భద్రాద్రి జిల్లాల కలెక్టర్లు అధికార యంత్ర రంగాన్ని అప్రమత్తం చేశారు వర్షాల వల్ల ప్రజలకు ఎలాంటి ఇబ్బంది జరగకుండా చూడాలని అధికార యంత్రంగాన్ని కోరారు

# ఇష్టానుసారంగా రెస్టారెంట్లలో డొమెస్టిక్ సిలిండర్ల వాడకం...

**(మొదటి పేజీ తరువాయి..)**

లేదు... ఇటీవల పదుల సంఖ్యలో సిలిండర్లను పట్టుకున్న అధికారులు రెగ్యులర్‌గా తనిఖీలు చేస్తే మరిన్ని సిలిండర్లు బయటపడే అవకాశం ఉంటుందని పలువురు చెప్తున్నారు.

**- ఇష్టానుసారంగా రెస్టారెంట్‌లో డొమెస్టిక్ సిలిండర్ల వాడకం...**

జిల్లా వ్యాప్తంగా పుట్టగొడుగుల్లా రెస్టారెంట్లు ఏర్పాటు చేయడంతో పాటు డొమెస్టిక్ సిలిండర్లను కూడా ఎక్కువగానే వినియోగిస్తున్నట్లు ఆరోపణలు వస్తున్నాయి. ఇవి ఆరోపణలు కావు నిజాలే అంటూ ప్రజలు చెప్పుకుంటున్నారు. ఇష్టానుసారంగా డొమెస్టిక్ సిలిండర్లు వినియోగిస్తున్నా కానీ అధికారులు ఎవరూ పట్టించుకోవడం లేదంటూ ప్రజలు నిలదీస్తున్నారు. డొమెస్టిక్ సిలిండర్లను నియంత్రించలేని స్థితిలో పౌర సరఫరాల శాఖాధికారులు ఉన్నారని పలు ఆరోపణలు వస్తున్నాయి. నామ మాత్రంగానే తనిఖీలు చేస్తూ సరిపెట్టుకుంటున్నారని, ఒకసారి తనిఖీలు చేస్తే ఇంచుమించు రెండు మూడు నెలల వరకు అటువైపు కన్నెత్తి కూడా చూడటం లేదంటూ ప్రజలు చెప్పుకుంటున్నారు.

**- రెస్టారెంట్లపై నియంత్రణ కరువు...**

జిల్లా వ్యాప్తంగా పుట్టగొడుగుల్లా ఆహార పదార్థాల విక్రయ కేంద్రాలు, రెస్టారెంట్లు వెలుస్తున్నాయి. చిన్నపాటి జంక్షన్లో కూడా నాలుగైదు తోపుడు బండ్లపై ఫాస్ట్ ఫుడ్ సెంటర్లు, అనుమతులు లేకుండా రెస్టారెంట్లు నిర్వహిస్తున్నారు. ఒకింత పెద్ద జంక్షన్ అయితే ఏకంగా పదుల సంఖ్యలో ఆ తరహా సెంటర్లు వెలుస్తున్నాయి. అంతేకాకుండా చిన్నపాటి గదులను అద్దెకు తీసుకుని మరీ పకోడి, టిఫిన్ షాపులు, న్యూడిల్స్, పానీపూరి అమ్మకాలు కొనసాగిస్తున్నారు. పెద్దపెద్ద రెస్టారెంట్లు, హోటళ్లు అయితే పదుల సంఖ్యలోనే కనిపిస్తున్నాయి.ప్రభుత్వ నిబంధనల మేరకు ఏడాదిలో రూ.12 లక్షల ఆదాయం వచ్చే హోటళ్లు, రెస్టారెంట్లు రూ.2 వేలు చెల్లించి తమ లైసెన్సులు ఏటా రెన్యూవల్ చేయించుకోవాలి. ఏడాదిలో రూ. 12 లక్షల్లోపు ఆదాయం సంపాదించే చిన్నపాటి దుకాణాలు నిర్వహించే వారు ఏడాదికి రూ.500 చెల్లించి లైసెన్సులు డెన్యూవల్ చేసుకోవాలి. ఇవేమీ పట్టనట్లుగా యజమానులు వ్యవహరిస్తుంటే అధికారులు వారికి వత్తాసు పలుకుతూ ముడుపులు తీసుకొని గప్‌చుప్‌గా నోరుమూసుకొని ఉంటున్నారని పలువురు ఆరోపిస్తున్నారు.

**- బ్లాక్ సిలిండర్లు సప్లై చేస్తున్న ప్రముఖ ఏజెన్సీలు**

అసలు సూత్రధారులు గ్యాస్ ఏజెన్సీలని చెప్పక తప్పడం లేదంటూ పలువురు చెప్పుకుంటున్నారు. గ్యాస్ ఏజెన్సీలు డొమెస్టిక్ సిలిండర్లను రెస్టారెంట్లు, హోటళ్లకు సరఫరా చేయకపోతే వారి వద్ద ఎక్కడి నుంచి వస్తాయంటూ ప్రజలు ప్రశ్నిస్తున్నారు. కమర్షియల్ సిలిండర్లను వినియోగించాల్సిన చోట డొమెస్టిక్ సిలిండర్లు వాడుతున్నారని చెప్పుకోవడం కంటే అసలు వారికి సిలిండర్లు సరఫరా చేసే ఏజెన్సీలపై కూడా చర్యలు తీసుకుంటే ఇలాంటివి జరగవు కదా అంటూ పలువురు ప్రజలు చెప్తున్నారు. సదరు అధికారులు చర్యలు తీసుకోకపోవడం, నామ మాత్రపు చర్యలు తీసుకోవడం వెనుక ఆంతర్యం ఏంటని పలువురు నిలదీస్తున్నారు.

**- అందుబాటులో లేని ఫుడ్ ఇన్‌స్పెక్టర్...**

హోటళ్లు, రెస్టారెంట్లు, టిఫిన్ సెంటర్లు, ఫాస్ట్ ఫుడ్ సెంటర్లలో ఎప్పటికప్పుడు ఫుడ్ సేఫ్టీ అధికారులు, మున్సిపాలిటీకి చెందిన శానిటేషన్ అధికారులు తనిఖీలు నిర్వహిస్తూ కల్తీ ఆహార పదార్థాలతో పాటు శుభ్రత పాటించని హోటళ్ల పై కేసులు నమోదు చేస్తూ జరిమానాలు విధిస్తే నాణ్యమైన ఆహార పదార్థాలు ప్రజలకు అందుతుండేవని భావిస్తున్నారు. అయితే ఇవేమీ అధికారులు పట్టనట్లు వ్యవహరించడం వల్లనే వ్యాపారులు కల్తీకి అడ్డూ అదుపు లేకుండా పోయింది.జిల్లా కేంద్రమైన కొత్తగూడెంతో పాటు చుట్టుపక్కల మున్సిపాలిటీలు, మండల కేంద్రాల్లో గల టిఫిన్ సెంటర్లు, హోటల్లు, ఫాస్ట్ ఫుడ్ సెంటర్లలో ఎప్పుడో ఒకసారి చుక్క తెగిపడినట్లుగా లేదా అధికారులకు గుర్తుకు వచ్చినప్పుడు తనిఖీలు చేసి మమా అనిపిస్తున్నారే తప్ప వారి పై కేసులు నమోదు చేయడం, భారీ ఎత్తున జరిమానాలు విధించడం లేదనే ఆరోపణలు ఉన్నాయి.

# క్రాంతిపురంలో గిరిజనుడి దారుణ హత్య

## కత్తులతో పొడిచిన దుండగులు

**చర్ల, జులై 24,( ప్రభాతవార్త )**

చర్ల మండలం సుబ్బంపేట గ్రామపంచాయతీ పరిధిలోని క్రాంతి పురం గ్రామంలో మడివి భద్రయ్య ( 45 ) ను భుదవారం రాత్రి గుర్తు తెలియని వ్యక్తులు కత్తులతో పొడిచి దారుణ హత్యచేసారు.అంతలో అడ్డు వచ్చిన భార్యను కుమార్తెను చేతులతో కొట్టి అక్కడి నుండి పారిపొయారు.తీవ్ర గాయాలతో ప్రాణాపాయ స్థితిలో అతన్ని కుటుంబ సభ్యులు గ్రామస్తులు హుటాహుటిన అంబులెన్స్ సాయంతో చర్ల వైద్యశాలకు తరలించి అక్కడ నుండి మెరుగైన వైద్యం కోసం భద్రాచలం ఏరియా హాస్పిటల్ కి తరలిస్తుండగా మార్గమధ్యంలో మృతిచెందాడు. ఈ హత్యకు గ్రామానికి చెందిన కొవ్వాసి బుద్రయ్య పై గ్రామస్తులు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు.ఇతను చత్తీస్ ఘడ్ రాష్ట్రం సుకుమా జిల్లా గోర్ల సొంత గ్రామానికి వెళ్లి ఈ ఏడాది జూన్ నెలలో క్రాంతిపురం గ్రామానికి వచ్చాడు.ఈ క్రమంలో భద్రయ్యకు



సంబంధించిన పోడు భూమిని దున్నుచుండగా అందులో ఎకరంన్నర ఉన్నది అని అడ్డుతగిలి వాగ్వాధానికి దిగినట్లు తెలిసింది.ఈ పోడు భూమి వ్యవహారంలో జరిగిన ఘర్షణ నేపథ్యంలో ఈ హత్య జరిగినట్లు అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి.హత్య ఘటన విషయాన్ని తెలుసుకున్న సిఐ రాజువర్మ ఎస్ఐ నర్సి రెడ్డిలు డాగ్ స్వాడ్ బృందాలను రప్పించి ఆ ప్రాంతాన్ని



గాలించిగా జాగిలం గ్రామ సమీపంలోని వాగు దగ్గరకు వెళ్లి వెనుదిరినట్లు తెలిసింది.ఈ హత్య పోడు వ్యవహారంలో జరిగిందా లేక మరే ఇతర కారణాలతో జరిగిందా అన్న అనుమానాలతో ఆదిశగా పొలీసులు విచారణ చేస్తున్నారు.

# దారుణం

**(మొదటి పేజీ తరువాయి..)**

ఉంటున్నాడు. అతడి కూతురు నాలుగో తరగతి చదువుతోంది. ఈ నెల 20న బాలిక ఇంట్లో హోంవర్క్ చేసుకుంటుండగా పక్కన కుర్చీ వేసుకొని కూర్చొని.. ఆమెను కాలితో తన్నుతూ తీవ్ర భయభ్రాంతులకు గురిచేశాడు. భార్య అడ్డుపడగా ఆమెతో గొడవకు దిగాడు.కూతురిని భర్త తన్నుతున్న దృశ్యాలను భార్య వీడియో తీసి.. దాన్ని అధికారులకు పంపుతానని అతడిని బెదిరించింది. అయితే.. 'నువ్వేంటి అ!!ధికారులకు పంపేది?'అంటూ రెచ్చిపోయిన అతడు.. సెల్‌ఫోన్‌ను లాక్కుని ఆ వీడియోను తీసుకుని వాట్సాప్ స్టేట్‌సగా పెట్టుకున్నాడు. ఆ వీడియో సోషల్‌మీడియాలో వైరల్‌గా మారగా.. కొందరు చైల్డ్ హెల్ప్ లైన్ నంబరుకు ఫోన్ చేసి సమాచారమిచ్చారు. స్పందించిన ఆ అధికారులు ఐసీడీఎస్ అధికారులను అప్రమత్తం చేశారు. ఐసీడీఎస్ సూపర్‌వైజర్ సక్కుబాయి విచారణ జరిపి ఘటనపై మంగళవారం రాత్రి పోలీసులకు ఫిర్యాదు చేశారు. రమేశ్‌పై జువైనల్ జస్టిస్ యాక్ట్ కింద కేసు నమోదు చేశామని ఎస్సై ప్రసాద్ తెలిపారు. కాగా, ఘటన అనంతరం రమేశ్ భార్య కూతురిని తీసుకుని పుట్టింటికి వెళ్లిపోయినట్టు తెలుస్తోంది. రమేశ్.. క్రికెట్ బెట్టింగులకు అలవాటుపడి అప్పులపాలయ్యాడని, మద్యానికి బానిసై తరచూ ఇంట్లో గొడవ పడుతుండేవాడని స్థానికులు చెబుతున్నారు.

# మున్నేరులో చిక్కుకున్న పశువులు కాపర్లు...

**(మొదటి పేజీ తరువాయి..)**

కావడంతో మున్నేరు నడి వాగులో చిక్కుకున్న సంఘటన మండలంలో సంచలనం రేపింది... వివరాలు ఇలా ఉన్నాయి చిన్నమండవ గ్రామానికి చెందిన గుండ్ల సాలయ్య, మొండితోక పుల్లయ్య,వెంకటేశ్వర్లు, దారెల్లి శ్రీను, కుక్కల గోపి, అనే ఐదుగురు గేదెల కాపర్లు గురువారం ఉదయం పశువులను ప్రతిరోజు లాగానే మేతకు తోలుకొని మున్నేరు లంక లోకి వరద ప్రవాహం తక్కువగా ఉండటంతో లంకలోకి వెళ్ళమని నాలుగు గంటల వ్యవధిలోనే వరద ఉధృతం ఎక్కువ అవడంతో భయభ్రాంతులకు గురయ్యామని వారు తెలిపారు...దీంతో గ్రామంలో ఉన్నవారికి సమాచారం ఇవ్వడంతో గ్రామ పెద్దలు అధికారులకు సమాచారం ఇవ్వగా విషయం తెలుసుకున్న పోలీస్ రెవెన్యూ అధికారులు ఘటన స్థలానికి చేరుకున్నారు..దీంతో. విషయం తెలుసుకున్న తెలంగాణ రాష్ట్ర డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు వెంటనే స్పందించి జాయింట్ కలెక్టర్ కు ఎలాంటి ప్రాణహాని జరగకుండా అయిదుగురు గేదెల కాపరులను సురక్షి తంగా బయటకు తీసుకురావాలని ఆదేశాలు జారీ చేయడంతో జాయింట్ కలెక్టర్ ఎన్ డి ఆర్ ఎఫ్ బృందాలను రంగంలోకి దింపి మున్నేరు నడిలంకలో ఉన్న ఐదుగురు గేదెల కాపరులను ఒడ్డుకు చేర్చడం జరిగిందని వారు తెలిపారు. ఎటువంటి నష్టం వాటిల్లకుండా సురక్షి తంగా ఐదుగురు పశువుల కాపరులు బయటపడటంతో చిన్నమండవ గ్రామంతో పాటు చుట్టుపక్కల గ్రామాల ప్రజలు ఊపిరి పీల్చుకున్నారు ఈ కార్యక్రమంలో వైరా ఏసిపి రెహమాన్, తహసిల్దార్ టీ కరుణాకర్ రెడ్డి, ఎస్సై షేక్ నాగులు మీరా, ఎంపీడీవో చుంచు రామయ్య, ఆర్ ఐ సాయం రఘు, రెవెన్యూ అధికారులు పోలీస్ బృందాలు గేదెల కాపరులు కాపాడేందుకు చర్యలు చేపట్టారు

# బీజాపూర్ జిల్లాలో 25 మంది మావోయిస్టులు లొంగుబాటు

## వీరిపై కోటి రూపాయల రివార్డు

**చర్ల ,జులై 24,( ప్రభాతవార్త )**

చత్తీస్‌గఢ్ రాష్ట్రం బీజాపూర్ జిల్లా పొలీసుల ఎదుట గురువారం 25 మంది మావోయిస్టులు లొంగిపొయారు.లొంగిపొయిన మావోయిస్టులపై కోటి రూపాయల రివార్డు ఉంది.చత్తీస్‌గఢ్ లో గత కొంతకాలంగా వరస లొంగుబాట్లు జరుగుతున్నాయి.ఆపరేషన్ కగార్ లో భాగంగా కేంద్ర ప్రభుత్వం చేపడుతున్న నక్సల్స్ వ్యతిరేక ప్రచారాన్ని విశృత పరిచింది.నియాద్ నెల్లా నార్ పధకానికి ఆకర్షితులై లొంగుబాట్లు జరుగుతున్నట్లు బస్తర్ ఐజీ సుందర్ రాజ్.పి తెలిపారు.అడవిలో ఉండి మావోయిస్టులు సాధించేది ఏమిలేదని లొంగిపొయి జన జీవన స్రవంతిలో కలిసి మెరుగైన జీవితం గడపాలని అన్నారు.లొంగిపొయిన వారిలో ఒరిస్సా రాష్ట్ర కమిటీ మెంబర్ డివిజన్ కమిటి సభ్యులు ఏరియా కమిటీ సభ్యులు దళ సభ్యులు ఉన్నారని అన్నారు వీరందరికీ పునరావాసం క్రింద సాయం అందిస్తామని తెలిపారు.ఈ సమావేశంలో డిఐజి కమలోచన్ కశ్యప్ బీజాపూర్ ఎస్పీ జితేంద్ర యాదవ్ సిఆర్పీఎఫ్ అధికారులు పాల్గొన్నారు.

# సమాజాభివృద్ధిలో జర్నలిస్టులదే కీలక పాత్ర మంత్రి తుమ్మల

### జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి కృషి మంత్రి పొంగులేటి





వైరా జూలై 24 ప్రభాతవార్త:
సమాజాభివృద్ధిలో జర్నలిస్టులదే కీలక పాత్ర అని మీరందిస్తున్న సమాచారాన్ని నిరంతరం పరిశీలించి తగు సూచనలు చేయడం ద్వారా ప్రజలకు మేలు జరుగుతుందని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. జర్నలిజం సమాజహితం కోరాలని జర్నలిస్టుగా పనిచేసేందుకు దక్కిన అవకాశాన్ని ప్రజలకు సేవ చేసేందుకు వినియోగించాలని ఆయన సూచించారు. తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ జర్నలిస్టు యూనియన్ టియుడబ్ల్యూజె (ఐజెయు) ఖమ్మం జిల్లా నాల్గవ మహాసభలు గురువారం వైరాలోని శబరి గార్డెన్స్లో జరిగింది. జిల్లా నలుమూలల నుంచి వందలాది మంది జర్నలిస్టులు మహాసభకు తరలి వచ్చారు. మహాసభను మంత్రి తుమ్మల నాగేశ్వరరావు జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. జిల్లా అధ్యక్షులు వనం వెంకటేశ్వరరావు అధ్యక్షతన జరిగిన సభలో తుమ్మల మాట్లాడుతూ 40 ఏళ్ల నా రాజకీయ జీవితంలో పెద్ద సంఖ్యలో జర్నలిస్టు మిత్రులు నాకు అన్ని విధాలా సహాయ సహకరాలను అందించారన్నారు. దేశంలో నాలుగు ప్రధాన వ్యవస్థల్లో మీడియా ఒకటని అన్ని వ్యవస్థలు గాడి తప్పినట్లే మీడియా కూడా గాడి తప్పిందని నిబద్ధతతో పని చేసి తిరిగి వ్యవస్థ పట్ల ప్రజల్లో నమ్మకాన్ని పెంచాలని ఆయన సూచించారు. జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి గతంలో కృషి చేశానని మరో మారు సమస్యను పరిష్కరించేందుకు సంబంధిత మంత్రులతో మాట్లాడతానని అవసరమైతే ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్తానన్నారు. ఐజెయు జర్నలిస్టు పక్షాన నిలబడి మరింత బలపడాలని తుమ్మల ఆకాంక్షి ంచారు. జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి కృషిమంత్రి పొంగులేటిజర్నలిస్టులు నేను అధికారంలో ఉన్నా లేకపోయినా నేను రాజకీయాల్లోకి వచ్చిన దగ్గర నుంచి వెన్నంటి నిలిచారని వారి సమస్యలా పరిష్కారానికి తప్పక కృషి చేస్తానని రాష్ట్ర రెవెన్యూ, సమాచార, గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. టియుడబ్ల్యూజె (ఐజెయు) జిల్లా మహాసభలకు ముఖ్య అతిథిగా హాజరైన పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ ఖమ్మం జిల్లా జర్నలిస్టులతో పాటు రాష్ట్ర వ్యాప్తంగా జర్నలిస్టుల అక్రిడేషన్లు, హెల్త్ కార్డులకు సంబంధించి అతి త్వరలో పరిష్కారం చూపుతానని!! హామీ ఇచ్చారు. రెండు మూడు రోజుల్లో జర్నలిస్టు సంఘాలతో కూర్చుని అక్రిడేషన్లకు సంబంధించి విధి విధానాలు రూపొందిస్తామని ఆయన తెలిపారు. అక్రిడేషన్ల సమస్య పరిష్కారమైతే హెల్త్ కార్డుల సమస్య కూడా పరిష్కారమవుతుందన్నారు. సమాజాభివృద్ధి కోసం నిరంతరం పాటుపడుతున్న జర్నలిస్టుల పక్షాన ఈ ప్రభుత్వం ఆలోచన చేస్తుందని ఇందుకు సంబంధించి ఇందిరమ్మ ప్రభుత్వానికి మరో ఆలోచన లేదన్నారు. గతంలో జర్నలిస్టులు నిర్బంధాలను ఎదుర్కొన్నారని అనేక ఇబ్బందులు పడ్డారని కానీ ఈ ప్రభుత్వంలో నిర్భయంగా వార్తలు రాసే స్వేచ్ఛను కల్పిస్తున్నామన్నారు. జర్నలిస్టు ఇండ్ల స్థలాలు ఎటువంటి సమస్య లేకుండా పంపిణీ చేసేందుకు అన్ని రకాల ప్రయత్నాలు జరుగుతుందని పొంగులేటి తెలిపారు. జర్నలిస్టుల హక్కులకు ఎవరు భంగం కలిగించినా సహించబోమని ఆయన తెలిపారు. హక్కులు, సంక్షేమం కోసం పోరాటం : విరాహత్ అలీ, రాంనారాయజర్నలిస్టుల హక్కులు, సంక్షేమం కోసం నిరంతరం ఐజెయు పోరాడుతుందని రాష్ట్ర అధ్యక్షులు విరాహత్ అలీ, ప్రధాన కార్యదర్శి కె. రాంనారాయణ లు తెలిపారు. రాష్ట్రంలో అతిపెద్ద జర్నలిస్టు సంఘంగా కొనసాగుతున్న టియుడబ్ల్యూజె (ఐజెయు) అనేక హక్కులు సాధించిందని భవిష్యత్తులో మరిన్ని హక్కులు సాధించేందుకు పోరాడుతుందన్నారు. పాలకులు ఎవరైనా జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి కృషి చేయడం జరుగుతుందన్నారు. ఈ మహాసభల్లో వైరా శాసన సభ్యులు మాలోత్ రాందాస్ నాయక్, సత్తుపల్లి శాసన సభ్యురాలు మట్టా రాగమయి దయానంద్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రవీంద్రశేషు, మాటేటి వేణుగోపాల్, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు నర్వనేని వెంకట్రావు, సామినేని కృష్ణ మురారి, జిల్లా కార్యదర్శి ఏనుగు వెంకటేశ్వరరావు, ఆహ్వాన సంఘ అధ్యక్ష, కార్యదర్శులు కొత్త వెంకటేశ్వరరావు, ఏపూరి రాజారావు, ఖమ్మం జిల్లాకు చెందిన యూనియన్ నాయకులు మైసా పాపారావు, నలజాల వెంకట్రావు, కనకం సైదులు, భూపాల్, మహేందర్, నారాయణ, శివానంద, సత్యనారాయణ, మురళి, పురుషోత్తం, శ్రీనివాస్, చారి, కృష్ణార్జున్ తదితరులు పాల్గొన్నారు.

## మండలం లో 514 ఎకరాల సాగు భూములకు పరిహారం ఇవ్వరు...

కామేపల్లి,జూలై 24 ప్రభాత వార్త :
సీతారామ ప్రాజెక్ట్ నిర్మాణం లో భాగంగా కామేపల్లి మండలం లో రైతులు నుంచి 514 ఎకరాల సాగు భూమి సేకరణ చేసిన ప్రభుత్వం నేటి కి పరిహారం అందించలేదు అని, ప్రభుత్వ రికార్డుల్లో ప్రభుత్వ భూములుగా చూపి గత ఏడు సంవత్సరాలుగా 14 సీజన్ ల రైతు బంధు, భరోసా అందించడం లేదని తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు, నిర్వాసితుల సంఘం నేత దుగ్గి కృష్ణ అన్నారు. గురువారం కామేపల్లి మండలం అడవి మదులపల్లి లో తెలంగాణ రైతు సంఘం మండల కార్యదర్శి సకినాల శ్రీనివాసరావు అధ్యక్షతన జరిగిన రైతు సదస్సులో రాంబాబు, కృష్ణ మాట్లాడుతూ గోదావరి జలాలు పాలేరు



రిజర్వాయర్ అనుసంధానం కోసం దుమ్ముగూడెం సీతారామ ప్రాజెక్ట్ ప్రధాన కెనాల్ కోసం 2018 కేసిఆర్ ప్రభుత్వం భూసేకరణ చేసి 2019 లో పరిహారం అవార్డు ప్రకటించిన నేటికీ రైతులకు నష్టపరిహారం అందించలేదు అని అన్నారు, గిరిజన రైతులు, సన్న చిన్న కారు రైతులు అధిక సంఖ్యలో ఉండి తమ కుటుంబ అవసరాలకు విక్రయం చేయలేక, ఆడబిడ్డ లకు పసుపుకుంకుమ క్రింద ఇచ్చిన భూములు వారి పేర్లు మీద కు బదిలీ కాక అనేక ఇబ్బందులు పడుతున్నారు అని అన్నారు. ప్రభుత్వం పరిహారం రైతులకు అందించకుండా రికార్డు నుంచి రైతుల పేర్లు తొలిగించి రైతు భరోసా ఇవ్వడం లేదని కామేపల్లి, ఏన్కూరు మండల రైతులు సమస్యలు పరిష్కారం చేయకపోతే వ్యవసాయ, రెవెన్యూ మంత్రులు క్యాంపు కార్యాలయాల ను రైతులు తో కలిసి ముట్టడి చేస్తాం అని అన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రైతు సంఘం నాయకులు అంబటి శ్రీనివాస రెడ్డి, అడపా ఉపేందర్, మేడా నాగేశ్వరరావు, సైదులు, కోటేరు న ే ం ే న ి ం ఎ ే ే ా ం డ ి ్డ , దుగ్గి, అనంతరాములు, వెంకటరెడ్డి, రాజశేఖర్ , కోటయ్య, రామనాథం , నాగేంద్ర బాబు తదితరులు పాల్గొన్నారు.

## ప్రమాదవశాత్తు పైనంపల్లి ఏటిలో పడి యువకుడు మృతి

నేలకొండపల్లి, జూలై 24!! ప్రభాతవార్త:
పైనంపల్లి గ్రామం వద్ద గల పాలేరు ఏటి లో అదే గ్రామానికి చెందిన ఓ యువకుడు ప్రమాదవశాత్తు పడిపోయి మృతి చెందాడు. తమకు కుమారుడు మృతికి రైతు కుటుంబమే కారణం అంటూ మృతుడి తల్లిదండ్రులు, కుటుంబ సభ్యులు ఆరోపిస్తూ మృతదేహాన్ని గురువారం సదరు రైతు ఇంటి ముందు ఉంచి ఆందోళన నిర్వహించారు. దీంతో గ్రామంలో తీవ్ర ఉధృత పరిస్థితి నెలకొంది. ఇందుకు సంబంధించి గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం, పైనంపల్లి గ్రామానికి చెందిన ఓ రైతుకు చెందిన వ్యవసాయ విద్యుత్ మోటార్ను వ్యవసాయ పంటల సాగు నిమిత్తం పాలేరు ఏటి వాగు వద్ద అమర్చారు. ప్రస్తుతం కురుస్తున్న వర్షాలకు వరద ప్రవాహం ఎక్కువ కావడంతో విద్యుత్ మోటారు నీటిలో మునిగిపోయింది. వాగులో మునిగిన విద్యుత్ మోటార్ ను తరలించేందుకు సదరు రైతు గ్రామానికి చెందిన నలుగురు కూలీలను పురమాయించారు. గత బుధవారం విద్యుత్ మోటార్ ను వాగు వద్ద నుండి వేరొక చోటుకు తరలించే క్రమంలో గ్రామానికి చెందిన యువకుడు సిద్దిల ఆదిత్య(19) ప్రమాదవశాత్తు ఏటిలో పడి గల్లంతయ్యాడు. విషయం తెలుసుకున్న కుటుంబ సభ్యులు ఏటిలో ఎంత వెతికినా అతని ఆచూకీ దొరకలేదు. గురువారం గ్రామ సమీపంలో మృతదేహాన్ని గమనించిన కుటుంబ సభ్యులు అక్కడికి వెళ్లి గ్రామస్తులు సహకారంతో బయటకు తీశారు తమ కుమారుడు మృతికి కారణమైన సదరు రైతుపై తగిన చర్యలు తీసుకోవాలని, తమ కుటుంబానికి న్యాయం చేయాలని కుటుంబ సభ్యులు డిమాండ్ చేశారు. కుమారుని మృతదేహాన్ని సదరు రైతు ఇంటి వద్దకు తీసుకెళ్లి ఆందోళన చేసారు. ఒక దశలో గ్రామంలో తీవ్ర ఉద్రిక్త పరిస్థితులు నెలకొనడంతో విషయం తెలుసుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకొని బాధిత కుటుంబ సభ్యులకు సర్ది చెప్పే ప్రయత్నం చేశారు. అనంతరం మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం నేలకొండపల్లి ప్రభుత్వ హాస్పిటల్ కు తరలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# నేరాలు-దారుణాలు

## నలుగురు యువకుల నుండి గంజాయి స్వాధీనం

### స్కూటీ, మూడు సెల్ ఫోన్ లు సీజ్ కేసు నమోదు,

కామేపల్లి,జూలై 24 ప్రభాతవా ర్త :
నలుగురు యువకుల నుండి గంజాయి, స్కూటీ, మూడు సెల్ ఫోన్ లను స్వాధీనం చేసుకొని సీజ్ చేసి వారిపై కేసు నమోదు చేసి అరెస్టు చేసి రిమాండ్ కు పంపించినట్లు కారేపల్లి రూరల్ సిఐ బి.తిరుపతి రెడ్డి,కామేపల్లి ఎస్సై బి.సాయికుమార్ గురువారం తెలిపారు. కొత్త లింగాల జాస్తిపల్లి రహదారి లో పెట్రోలింగ్ నిర్వహిస్తుండగా నలుగురు యువకులు అనుమానస్పదంగా సంచరి స్తుండటంతో అనుమానం రావడంతో వారిని ప్రశ్నించగా వారి నుండి సమాధానం రాలేదని, వారి వద్ద కవర్లలో గంజాయి ఉండడంతో గంజాయి తోపాటు, స్కూటీ, మూడు సెల్ ఫోన్లను స్వాధీనం చేసుకొని సీజ్ చేయటం జరిగిందని తెలిపారు. ఆ నలుగురు యువకులపై కేసు నమోదు చేసి అరెస్ట్ చేసి రిమాండ్ నిమిత్తం కోర్టుకు పంపించినట్లు వారు తెలిపారు. యువత గంజాయికి బానిస కావద్దని,వ్యసనాలకు అలవాటు పడవద్దు అని ఈ సందర్భంగా వారు కోరారు.

## ఘనంగా కేటీఆర్ జన్మదిన వేడుకలు



దమ్మపేట రూరల్ జూలై 24 ప్రభాతవార్త
:బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ మాజీ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు జన్మదిన వేడుకలను మండల కమిటీ ఆధ్వర్యంలో దమ్మపేట మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మాజీ ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరావు హాజరయ్యారు. పార్టీ నాయకులతో కలిసి కేక్ కట్ చేశారు. తదనంతరం ఇటీవల విద్యుత్



ప్రమాదంలో మృతి చెందిన మొద్దుల గూడెం గ్రామానికి చెందిన పార్టీ కార్యకర్త తంగేళ్ల మూడి పోలయ్య కుటుంబ సభ్యులకు గిఫ్ట్ ఏ స్మైల్ కార్యక్రమంలో భాగంగా బిఆర్ఎస్ పార్టీ ఎన్నారై సెల్ విభాగం బాధ్యులైన తన్నీరు మహేష్, వెన్నేపల్లి రఘురామ్, దేవులపల్లి ప్రవీణ్ పంపిన లక్ష రూపాయలు చెక్కును బాధ్యత కుటుంబానికి అందించారు. ప్రభుత్వ ఆసుపత్రిలో పేషెంట్లకు పండ్లు, బ్రెడ్ ని పంపిణీ చేశారు. కార్యక్రమంలో మండల కార్యదర్శి దొడ్డ రమేష్, మాజీ వైస్ ఎంపీపీ ధారా మల్లికార్జునరావు, మాజీ ఎంపీపీ దేవరపల్లి అజయ్ కుమార్, మాజీ ఉపసర్పంచ్ దారా యుగంధర్, అంకతమహేశ్వరరావు జలగం వాసు, గాజుబోయిన యేసు, శ్రీను, యార్లగడ్డ శీను, అబ్దుల్ జిన్నా, పాల్గొన్నారు

## తృటిలో తప్పిన ప్రమాదం.

అశ్వాపురం(ప్రభాత వార్త)
మల్లెల మడుగు గ్రామపంచాయతీ చింతకుంట కు చెందిన సోడే సుక్కయ్య అనే ఆదివాసి రైతు తమ చేలో ట్రాక్టర్ తో వ్యవసాయ పనులు నిర్వహిస్తుండగా ట్రాక్టర్ తిరగబడటం జరిగినది. సమాచారం అందుకున్న గ్రామస్తులు 108 ద్వారా భద్రాచలం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించినారు. మార్గమధ్యంలో శ్వాస ఆడకపోవటంతో తక్షణమే స్పందించిన 108 సిబ్బంది సిపిఆర్ చేయటంతో స్పృహలోకి రావడంతో కుటుంబ సభ్యులు ఊపిరి పీల్చుకున్నారు.

## విద్యుత్ ఘాతానికి గురై రెండు పాడి గేదల మృతి

మధిర జూలై 24 ప్రభాతవార్త
ఆత్కూరు గ్రామంలో విద్యుత్ షాక్ గురై రెండు పాడి గేదెలు మృతి చెందిన సంఘటన గురువారం చోటుచేసుకుంది. బట్ట కృష్ణ వ్యవసాయ భూముల్లో గేదలను మేత మేపుతుండగా విషాద ఘటన చోటుచేసుకుంది. ఈ ప్రాంతంలో విద్యుత్ తీగలు కిందికి వేలాడుతుండడం వాటికి విద్యుత్ సరఫరా అవుతుండడం తో పొలంలో మేతకు తీసుకెళ్లిన గేదెలు వైర్లకు తగిలి విద్యుదాఘాతానికి గురై అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయాయి.

# ఆర్ఎంపీ డాక్టర్లు పరిమితికి మించి వైద్యం అందించరాదు

**- జిల్లా వైద్యశాఖ సూచనలు తప్పక పాటించాలి**

**- డాక్టర్ ఎం. లక్ష్మీ సాహితి**



బూర్గంపహాడ్, జూలై 25, (ప్రభాతవార్త): ఆర్ఎంపీలు పరిమితికి మించి వైద్యం అందించవద్దని మోరం పల్లి బంజర ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యురాలు డాక్టర్ లక్ష్మీసాహితీ అన్నారు. గురువారం మండల పరిధిలోని మోరంపల్లి బంజరు గ్రామంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మండల ఆర్ఎంపీలు, రక్త పరీక్ష కేంద్ర నిర్వాహకులు తో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆమె పాల్గొని మాట్లాడారు. జిల్లా వైద్యశాఖ అధికారులు ఆదేశాలు మేరకు ఆర్ఎంపీ డాక్టర్లతో సమావేశం నిర్వహించి పలు సూచనలు ఇచ్చారు. మండలంలో ఆర్ఎంపీ డాక్టర్లు ప్రాథమిక వైద్యం మాత్రమే అందించాలని అనంతరం ప్రభుత్వ ఆసుపత్రికి పంపించే ఏర్పాట్లు చేయాలని, ఎవరైనా పరిమితికి మించి వైద్యం అందించినట్లయితే వారిపై జిల్లా వైద్య అధికారి దృష్టికి తీసుకెళ్తామన్నారు జిల్లా అధికారులు తీసుకునే చర్యలకు బాధ్యులవుతారని సున్నితంగా హెచ్చరించారు. రక్త పరీక్షకేంద్రాల నిర్వాహకులు కూడా అవసరమైన రక్త పరీక్షలు మాత్రమే నిర్వహించాలని, ఇదే అదునుగా చూసుకొని పేద ప్రజల నుంచి అధిక మొత్తంలో డబ్బులు వసూలు చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. సీజనల్ సమయంలో పేదవారికి వైద్యం చేసే అదృష్టం ప్రతి ఒక్కరికి రావడం ఒక వరంగా భావించి గ్రామీణ ప్రాంతంలో ఉన్న ఆర్ఎంపీ డాక్టర్లు నిర్వహించే ప్రాథమిక వైద్యం అందించి తమకు సహకరించాలన్నారు. రోగులను డబ్బుతో కాకుండా ప్రేమతో పలకరించి తమ వైద్యం అందించాలని సూచించారు. అదేవిధంగా ప్రజలు వ్యక్తిగత శుభ్రత కూడా పాటించి ఇంట్లో టైర్లు కూలర్లు పనికిరాని గాజులు లలో నీటిని నిల్వ ఉంచకుండా జాగ్రత్త పడేవిధంగా అవగాహన కల్పించాలన్నారు. గ్రామీణ వైద్యులు తమ సిబ్బందితో కోఆర్డినేట్ చేసుకోవాలని డెంగ్యూ కేసులు వస్తే తమ దృష్టికి తీసుకురావాలని సూచించారు. సీజన్ వ్యాధులను ప్రతి ఒక్కరు సమన్వయంతో తరిమికొట్టాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది జీతు, రమణ, ఆర్ఎంపీ డాక్టర్లు, రక్త పరీక్ష కేంద్రాల నిర్వహకులు తదితరులు పాల్గొన్నారు

# ఘనంగా కేటీఆర్ పుట్టినరోజు వేడుకలు



బూర్గంపహాడ్, జూలై 25, (ప్రభాతవార్త): బూర్గంపహాడ్ మండల కేంద్రంలో గురువారం రాష్ట్ర మాజీ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు పుట్టినరోజు సందర్భంగా మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు గోపిరెడ్డి రమణారెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా పుట్టినరోజు వేడుకలు నిర్వహించారు. ముందుగా సారపాక బస్టాండ్ ప్రాంతంలో కేక్ ని కట్ చేసి వేడుకలు నిర్వహించారు. అనంతరం మండల కేంద్రంలో ప్రభుత్వ ఆసుపత్రి నందు రోగులకు బ్రెడ్డు ఫ్రూట్స్ అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత పది సంవత్సరాలు తెలంగాణ రాష్ట్రం బి.ఆర్ ఎస్ ప్రభుత్వంలో ప్రజలు సుభిక్షంగా ఉన్నారని రైతులు, విద్యార్థులు, అన్ని రంగాలలు అభివృద్ధి చెంది సువర్ణ పరిపాలనందించిన చరిత్ర ఉందన్నారు. ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వంలో అన్ని వర్గాల ప్రజలు ఇబ్బంది పడుతున్నారని అన్నారు. భవిష్యత్తులో కూడా తిరిగి మళ్లీ ప్రతి ఒక్కరు బిఆర్ఎస్ పార్టీ వైపు ఎదురు చూస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో మండల బిఆర్ఎస్ పార్టీ నాయకులు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

# దరఖాస్తులు ఆహ్వానం



బూర్గంపహాడ్/భద్రాచలం జూలై 25, (ప్రభాతవార్త): తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఉపాధి , శిక్షణ విభాగం ప్రకారం రాష్ట్రంలోని ప్రభుత్వ ఐ.టి.ఐ. ప్రైవేటు ఐ.టి.ఐ.లు / మైనారిటీ ఐ.టి.ఐ.లు మరియు ఆధునిక సాంకేతిక కేంద్రాలలో ఆగష్టు 2025 ఐ.టి.ఐ. కోర్సులలో రెండవ దఫా ప్రవేశాలు ప్రారంభించబడ్డాయని ప్రభుత్వ ఐటిఐ కృష్ణ సాగర్ ప్రిన్సిపాల్ ధర్మాచారి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కోర్సుల ప్రవేశాలకు అర్హతలు 10 వ తరగతి / 8 వ తరగతి పాస్ అయిన అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవచ్చని అభ్యర్థులు ఆగస్టు ఒకటవ తేదీ నాటికి కనీసం 14 సంవత్సరాలు వయస్సు కలిగి ఉండాలని, గరిష్ట వయోపరిమితి లేదని ఆయన అన్నారు. అన్ని అసలు సర్టిఫికేట్లను స్కాన్ చేసి ఆన్లైన్ లో అప్లోడ్ చేయాలని, అభ్యర్థులు ఒకే దరఖాస్తు ద్వారా రాష్ట్రంలోని ఏదైనా ఐ.టి.ఐ. /ఏ టి సి కు వెబ్ ఆప్షన్ల ద్వారా ఎంపికయ్యే అవకాశం ఉందని అన్నారు. ఆన్లైన్ ద్వారా దరఖాస్తులను ఈ నెల 22వ తేదీ నుండి 31వ తేదీ వరకు ధరఖాస్తు ఫీజు: రూ. 100/చెల్లించి చేసుకోవాలని ఆయన అన్నారు. దరఖాస్తులో ఆధార్ నెంబర్, మొబైల్ నెంబర్, మెయిల్ ఐడి తప్పనిసరిగా ఇవ్వాలని,దరఖాస్తులో ఇచ్చిన సమాచారం మారితే సీటు రద్దు అయ్యే అవకాశం ఉందని, మొదటి దఫాలో ధరఖాస్తు చేసుకున్న అభ్యర్థులు డబ్బులు చెల్లించకుండానే ఆప్షన్లను మార్చుకో వచ్చని , మొదటి దఫాలో ధరఖాస్తు చేసుకోని అభ్యర్థులు రెండోవ దఫా లో కొత్తగా దరఖాస్తు చేసుకోగలరని, రిజర్వేషన్ నిబంధనల ప్రకారం, వెబ్ ఆప్షన్ల ఆధారంగా సీట్లు కేటాయించబడతాయని, ఎంపికైన అభ్యర్థులకు రిజిస్టర్డ్ మొబైల్ నెంబర్ కు ఎస్ఎంఎస్ ద్వారా సమాచారం ఇవ్వబడుతుందని ఆయన తెలిపారు. అభ్యర్థులు ఈ అవకాశాన్ని వినియోగించుకుని తగిన ధ్రువపత్రాలతో తొందరగా ధరఖాస్తు చేసుకోవాలని ఆయన కోరారు.

# సిపిఐ జిల్లా మూడో మహాసభలను జయప్రదం చేయండి

**- రావులపల్లి రవికుమార్**

భద్రాచలం టౌన్,(ప్రభాతవార్త): ఈనెల 26 27 తేదీల్లో అశ్వరావుపేట నియోజకవర్గ కేంద్రంలో జరిగే సిపిఐ జిల్లా మూడో మహాసభలను జయప్రదం చేయాలని ఆ పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు రావులపల్లి రవికుమార్ తెలిపారు. ఈ సందర్భంగా గురువారం స్థానిక పార్టీ కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ శ్రీ శ్రీ కళ్యాణ వేదిక అమరజీవి మియా జానీ నగర్లో ఉత్సాహభరిత వాతావరణంలో ఈ మహాసభలు జరుగుతున్నాయని అన్నారు. ఈ మహాసభలకు సిపిఐ సీనియర్ నాయకులు మాజీ ఎమ్మెల్సీ పువ్వాడ నాగేశ్వరరావు, సిపిఐ జాతీయ కార్యదర్శి కె నారాయణ, రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు, సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు భాగం హేమంత రావు, ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం తో పాటు తదితర ప్రముఖులు హాజరవుతున్నారని అన్నారు. ఈ కార్యక్రమానికి ప్రతినిధులు పెద్ద ఎత్తున హాజరై జయప్రదం చేయాలని కోరారు. ఈ మహాసభల వేదికగా పార్టీ విస్తరణ, కార్యచరణ పార్టీ ఉద్యమాలు బలోపేతం తదితరా అంశాలపై నిర్ణయాలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ సీనియర్ నాయకులు వాతాడి దుర్గారావు, పట్టణ నాయకులు మారెడ్డి శివాజీ, ఎస్వీఎస్ నాయుడు, ఏపూరి వెంకటేశ్వర రావు, మహేష్, త్రిమూర్తులు, కంబంమెట్టు శ్రీను,శోభన్, రామారావు, కుమారి, ఉమా, జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

# నయనానందకరం పర్ణశాల రామయ్య కళ్యాణం



దుమ్ముగూడెం (ప్రభాతవార్త): భద్రాచలం శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానానికి అనుబంధ ఆలయమైన దుమ్ముగూడెం మండలంలోని పర్ణశాల క్షేత్రంలో పునర్వసు నక్షత్రం సందర్భంగా సీతారాముల కళ్యాణం నయనానందకరంగా సాగింది. ఉదయమే అర్చక స్వాములు పవిత్ర గోదావరి నదీ జలాలను తీర్థ బిందెలో తీసుకొని వచ్చి పర్ణశాల సీతా లక్ష్మణ సమేత రామచంద్ర మహాప్రభువు ల వారికి పంచామృతములతో విశేష అభిషేకము,తిరుమంజనం నిర్వహించి అనంతరం స్వామివారికి పునర్వసు నక్షత్ర కళ్యాణ మహోత్సవమును నిర్వహించారు. కళ్యాణ తంతులో భాగంగా విశ్వక్సేన పూజ,పుణ్యాహవాచనము,మాంగల్య ధారణ, అనంతరం కళ్యాణ తలంబ్రాలు ఘట్టములను వైభవంగా నిర్వహించారు. భక్తులు ఇట్టి కార్యక్రమము వీక్షించి స్వామివారి కళ్యాణ అక్షతలు శిరసన ధరించ చేసుకొని అనంతరం దేవస్థానం వారు ఏర్పాటుచేసిన ప్రత్యేక ప్రసాదాన్ని స్వీకరించి స్వామివారికి అమ్మవారికి కట్నం కానుకలు సమర్పించి తరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఇన్చార్జి అనిల్ కుమార్, ఆలయ ముఖ్య అర్చకులు మదన మోహనాచార్యులు, వెంకటాచార్యులు, నరసింహాచార్యులు, మల్లూరి రవికుమార్ శర్మ, వేదపండితులు,ఉపప్రధాన అర్చకులు అమరవాది మురళీకృష్ణమాచార్యులు, కోటి విష్ణువర్ధనాచార్యులు ఉన్నారు. కళ్యాణ మహోత్సవములో నలుగురు ఉభయదాతలు కళ్యాణ రుసుము చెల్లించి కళ్యాణంలో పాల్గొన్నారు.




# ఏజెన్సీలో పార్టీ విస్తరణకు ఎనలేని కృషి చేసిన నాయకుడు రావులపల్లి



భద్రాచలం టౌన్ (ప్రభాతవార్త): ఏజెన్సీ కమ్యూనిస్టు ఉద్యమంలో కీలక పాత్ర పోషించిన సిపిఐ సీనియర్ నాయకులు రావులపల్లి నాగభూషణం 11 వర్ధంతి సభ ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా గురువారం సీనియర్ నాయకులు వాతాడి దుర్గారావు స్థానిక సిపిఐ కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కనీస సౌకర్యాలు లేని రోజుల్లో మారుమూల భద్రాచలం ఏజెన్సీ ప్రాంతంలో కమ్యూనిస్టు పార్టీ స్థాపన కోసం కృషి చేశారని చెప్పారు. సీలేరు ఫోర్ బై క్యాంపు నుండి మొదలుపెట్టి వాజేడు లొట్టిపిట్ట గండి వరకు సిపిఐ జాతీయ సీనియర్ నాయకులు పువ్వాడ నాగేశ్వరరావు సహచరంలో సైకిల్ పై తిరుగుతూ గ్రామ గ్రామాన పార్టీ విస్తరణకు పాటుపడ్డారని తెలిపారు. ఓ పక్క వ్యవసాయం చేసుకుంటూ మరోపక్క పార్టీని ముందుకు తీసుకెళ్లడంలో అహర్నిశలు కృషి చేశారని తెలిపారు. ప్రస్తుతం ఆయన మన మధ్య లేకున్నప్పటికీ ఆయన విడిచి వెళ్లిన మార్గం మనతోనే ఉందని అ మార్గాన్ని అనుసరిస్తూ ఆయన ఆశయాల సాధనకు కృషి చేయాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు రావులపల్లి రవికుమార్, పట్టణ నాయకులు మారెడ్డి శివాజీ, ఎస్వీఎస్ నాయుడు, ఏపూరి వెంకటేశ్వర రావు, మహేష్, త్రిమూర్తులు, కంబంమెట్టు శ్రీను,శోభన్, రామారావు,కుమారి, ఉమా, జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

# హక్కుల పరిరక్షణకు పోరాటంలోకి రావాలి



భద్రాచలం టౌన్ (ప్రభాతవార్త): ప్రతి ఆరు నెలలకు ఒక మారు డిఏ మంజూరు, ప్రతి ఐదు సంవత్సరాలకు ఒకసారి నూతన వేతన స్కేల్స్ అమలు, ఉద్యోగ విరమణ అయిన ఉద్యోగికి పాత పెన్షన్ అమలు, వెంట వెంటనే ఆర్థిక లాభముల చెల్లింపులు లాంటి హక్కులను ప్రభుత్వాలు కాలరాస్తున్నాయని, ఇట్టి హక్కులను పరిరక్షించుకోవడానికి మిగతా ఉపాధ్యాయ, ఉద్యోగ సంఘాలు యూఎస్పిసి నిర్వహించే పోరాటాలలో కలిసి రావాలని టీఎస్ యుటీఎఫ్ జిల్లా కార్యదర్శి ఎస్.విజయ్ కుమార్, టిపిటిఎఫ్ రాష్ట్ర మాజీ కార్యదర్శి ఎం రామాచారి లు కోరారు. యూఎస్పిసి రాష్ట్రవ్యాప్తంగా నిర్వహించే మూడు దశల పోరాట కార్యక్రమాలలో భాగంగా తాహసిల్దార్ భద్రాచలం గారికి సమస్యలతో కూడిన వినతి పత్రం సమర్పించిన అనంతరం హాజరైన ఉపాధ్యాయులను ఉద్దేశించి వారు మాట్లాడుతూ... పోరాటాలు లేకుండా ఏ సమస్య పరిష్కారం కాదని, రాయితీలు సౌకర్యాలు ఏ ప్రభుత్వం ఆయాచితంగా ఇవ్వలేదనే వాస్తవాన్ని గుర్తించాలని అన్నారు. గత ప్రభుత్వం దశాబ్ద కాలం పాటు విద్యారంగాన్ని నిర్లక్ష్యం చేసిందని, ప్రస్తుత ప్రజా ప్రభుత్వంగా చెప్పుకుంటున్న పాలకులు కూడా విద్యారంగ, ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారంలో చొరవ చూపడం లేదని, ప్రభుత్వ పాఠశాలలను ఆకర్షించే విధంగా ప్రభుత్వం పాఠశాలలను అభివృద్ధి పరచడం లేదని, ప్రైవేటీకరణ, కార్పొరేటీకరణలకు ఊతం ఇస్తున్నారని అన్నారు. ప్రభుత్వ, గిరిజన సంక్షేమ, గురుకుల, మోడల్, సమగ్ర శిక్ష, ఎయిడెడ్ మేనేజ్మెంట్లలోని విద్యారంగ సమస్యలను అందులో పని చేస్తున్న ఉపాధ్యాయుల, సిఆర్టి (డిశిగి)ల, సిఆర్పి (డిశిశి)ల సమస్యలన్నింటిని పరిష్కరించాలని డిమాండ్ చేశారు. అన్ని రకాల పెండింగ్ బిల్లులను ప్రత్యేకించి రిటైర్డ్ అయిన చనిపోయిన ఉపాధ్యాయుల పెన్షనరీ బెనిఫిట్స్ అన్ని విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో టిపిటిఎఫ్ మండల ప్రధాన కార్యదర్శి బి.ప్రకాష్ రావు టీఎస్ యుటిఎఫ్ మండల అధ్యక్షులు కే.శ్రీనివాసరావు మండల కార్యదర్శులు కేఎం కరుణకుమార్, కె.సైదులు బి.శ్యాంసుందర్ లు పాల్గొన్నారు.

## అనాథ శరణాలయంలో అన్నదానం ..

**- రోగులకు పండ్లు పంపిణీ**

కొత్తగూడెం టౌన్, జూలై 24 – ప్రభాతవార్త:

బీ ఆర్ ఎస్ పార్టీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ జన్మదిన వేడుకలను పట్టణంలో ఘనంగా నిర్వహించారు. బుడిదగడ్డలోని స్నేహలత సంధ్యలత అనాథ శరణాలయం లో మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ వేల్పుల దామోదర్ కేక్ కట్ చేశారు. అనంతరం శరణాలయం లో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర సర్వతోముఖాభివృద్ధికి మాజీ మంత్రి కేటీఆర్ ఎనలేని కృషి చేశారని అన్నారు. ఐ టీ రంగంలో యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాలను కల్పించి న నాయకుడు కేటీఆర్ అని తెలిపారు. ఈ



కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ లు అంబుల వేణు, వేముల ప్రసాద్ బాబు, పిల్లి కుమార్, హైమద్, బొందుగుల శ్రీధర్, లక్ష్మీదేవి పల్లి పార్టీ మండల అధ్యక్షుడు కొట్టి వెంకటేశ్వర్లు, నయీం, ఉమర్, జావిద్, ఘని, ఎన్స్.భిక్షపతి, నాగరాజు, నరేష్, తదితరులు పాల్గొన్నారు.

## మాతాశిశు ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించిన 108 మేనేజర్

కొత్తగూడెం టౌన్, జూలై 24 – ప్రభాతవార్త:

108,102 సేవల ఖమ్మం జిల్లా ప్రోగ్రాం మేనేజర్ శివకుమార్ గురువారం మాతా శిశు సంరక్షణ వైద్యశాలను సందర్శించారు. 108, నియోనేటల్ అంబులెన్స్ సేవలు అందులో ఉన్న పరికరాలు , మానిటర్, వెంటిలేటర్, సిరింజ్ పంపు, ఇంకుబేటర్ గురించి హాస్పటల్ సిబ్బందికి వివరించడం జరిగినది. ప్రసవానంతరం నవజాత శిశువుల్లో వచ్చే వివిధ అనారోగ్య సమస్యలను నివారించుటకు నవజాత శిశు సంరక్షణ కేంద్రం అంబులెన్స్ ని (108)ని సెల్ నంబర్ 9154918091 ఉపయోగించుకోవాలని ఈ సందర్భంగా అన్ని ప్రాథమిక కేంద్రాలలో,




సిహెచ్ సీ ల్లో అవగాహన సదస్సులను ఏర్పాటు చేయటం జరిగిందన్నారు. ఈ ప్రోగ్రాంలో జిల్లా మేనేజర్ ఆలేటి ప్రణయ్ కుమార్, నియోనాటల్ సిబ్బంది అశోక్ కుమార్, రవికుమార్, హరి శంకర్, సౌజన్య, శిరీష పాల్గొన్నారు. ఆర్ఎంవో డా.ఉదయ్‌కుమార్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఏరియాలో డబ్ల్యూపీఎస్ అండ్ జీఏ వార్షికోత్సవం

రుద్రంపూర్, జూలై 24 – ప్రభాతవార్త:



సింగరేణి కొత్తగూడెం ఏరియాలోని ఆర్‌సిఓఏ క్లబ్ నందు గురువారం వర్క్‌పీపుల్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్ అసోసియేషన్ (డబ్ల్యూపీఎస్ అండ్ జీఏ) వార్షికోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ ఎం.షాలేం రాజు ముఖ్యఅతిథిగా విచ్చేసారు.ముందుగా జ్యోతి ప్రజ్వలన కార్యక్రమమును నిర్వహించారు, అనంతరం ఈ ఆర్థిక సంవత్సరం 2024-25 లో నిర్వహించిన వివిధ ఆటల పోటీల ఆన్యువల్ రిపోర్ట్ (వార్షిక) ను తెలియజేయడం జరిగింది.ఈ సందర్భంగా జిఎం మాట్లాడుతూ.. కార్మికులు తమ ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి, మానసిక ఉల్లసానికి క్రీడలు ఎంతో దోహదపడతాయని అన్నారు. కార్మికులలో టీమ్ స్పిరిట్ పెంపొందించడానికి క్రీడలు ఎంతో ఉపయోగపడతాయని తెలిపారు. ఈ టీమ్ స్పిరిట్ తో బొగ్గు ఉత్పత్తి మరియు రక్షణలో కూడా మెరుగుదల ఉందని అన్నారు. సింగరేణిలో అధిక సంఖ్యలో యువ రక్తం ఉందని, క్రీడలపై ఆసక్తి చూపించే విధంగా కార్మికులు క్రీడలు ఆడేలా వెటరన్ క్రీడాకారులు మరియు కొఆర్డినేటర్ లు ప్రోత్సహించాలని సూచించారు. క్రీడాకారులందరూ క్రీడా స్ఫూర్తితో ఆటలు ఆడాలని, కొత్తగూడెం ఏరియాకి కంపెనీ లెవెల్ లో అధిక సంఖ్యలో బహుమతులు



గెలచి, కోల్ ఇండియాలో కొత్తగూడెం ఏరియా ప్రతిభ కనబరిచినందుకు అభినందించారు. డెపార్ట్మెంటల్ క్రీడలు మరియు ఆటలు పరదర్శకంగా, విజయవంతంగా నిర్వహించినందుకు సంబంధించిన అధికారులకు మరియు డబల్యూపిఎస్ జిఏ టీమ్ సభ్యులను అభినందించారు.అనంతరం కోల్ ఇండియా లో బాడీ బిల్డింగ్ విభాగంలో పాల్గొని గోల్డ్ మెడల్స్ సాధించి మిస్టర్. కోల్ ఇండియాగా ఎంపికైన ఎం. రామకృష్ణ, అసిస్టెంట్ చైన్మెన్, జేవిఆర్ ఓసి2 అలాగే ఈ.సుష్మా రాణి, జూనియర్ అసిస్టెంట్, ఎస్టేట్ డిపార్ట్మెంట్ 100 మీటర్స్, లాంగ్ జంప్, ట్రిపుల్ జంప్ పోటీలలో సిల్వర్ మెడల్స్ అలాగే 4100 రిలే పోటీలలో కాంస్య మెడల్ కలిపి మొత్తం 4 మెడల్స్ సాధించినందుకు అలాగే పబ్లిక్ సెక్టార్ నందు అథ్లెటిక్ విభాగంలో పాల్గొనందుకు పి.పవన్ కుమార్ లను శాలువాతో సత్కరించి చెక్కులను అంధించారు. అనంతరం సాంస్క ృతిక కార్యక్రమాలు అలరించాయి. అదేవిధంగా డెపార్ట్మెంటల్ క్రీడలలో గెలుపొందిన క్రీడాకారులకు బహుమతుల ప్రధాన కార్యక్రమం జరిగింది. అనంతరం సేవా సభ్యులకు, సాంస్క ృతిక కార్యక్రమాలలో పిల్లలకు, అధికారులకు బహుమతులను బహుకరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిఎం తోపాటు కొత్తగూడెం ఏరియా ఏఐటియూసి యూనియన్ అసిస్టెంట్ బ్రాంచ్ సెక్రెటరీ జక్కుల గట్టయ్య, ఐఎన్‌టియూసి యూనియన్ వైస్ ప్రెసిడెంట్ ఎండి. రజాక్, డిజిఎం (పర్సనల్) జి.వి. మోహన్ రావు, అధికారులు కరీముల్లా, అభిలాష్, ఖలీల్ అహ్మద్, షేక్. షకీల్, స్పోర్ట్స్ కోఆర్డినేటర్ జె. రాంబాబు, జనరల్ కెప్టెన్ కె. నాగమోహన్, స్పోర్ట్స్ మెంబర్స్ సిహెచ్. సాగర్, కె. శ్రీనివాస రెడ్డి, ఎన్.వెంకటేశ్వర్లు, ఏ.మహేష్ ఇతర క్రీడాకారులు పాల్గొన్నారు.

## ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో దుర్గారాశి వెంకన్న జన్మదిన వేడుకలు...

చుంచుపల్లి, జూలై 24 – ప్రభాతవార్త:

మాజీ ఎంపీటీసీ సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు దుర్గరాశి వెంకన్న జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. నిత్యం ప్రజా సమస్యలపై పోరాడే వ్యక్తి ఆపదలో నేనున్నానంటూ ఆదరించే మంచి మనిషి, ఎల్లప్పుడూ కార్యకర్తలకు అందుబాటులో ఉండే నాయకుడు మాజీ ఎంపీటీసీ దుర్గారాశి వెంకన్న జన్మదిన వేడుకలు ఏఐవైఎఫ్ మండల ప్రెసిడెంట్ లక్క మోళి డింపు ఉపాధ్యక్షుడు పుచ్చకాయల గంగాధర్ ఆధ్వర్యంలో గురువారం ఘనంగా నిర్వహించారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చుంచుపల్లి మండలం గ్రామపంచాయతీలో లక్కా నాగేష్ ప్రాంగణంలో భారీ ఏర్పాట్లు చేసి జన్మదిన వేడుకలు పండుగలా నిర్వహించారు. నియోజకవర్గ వ్యాప్తంగా వివిధ పార్టీలకు చెందిన నాయకులు, కార్యకర్తలు పెద్దలు వెంకన్న పుట్టినరోజు సందర్భంగా పూలమాలలు వేసి సాలువాలతో సత్కరించారు. దుర్గ రాసి వెంకన్న చిత్రపటంతో ఏర్పాటు చేసిన భారీ కేకును అభిమానులు



కార్యకర్తల సమక్షంలో కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం ఏర్పాటుచేసిన సాపంతి భోజన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ దుర్గారాశి లక్ష్మి ,సిపిఐ చుంచుపల్లి మండల కార్యదర్శి వాసిరెడ్డి మురళి, సహాయ కార్యదర్శి మాజీ ఉపసర్పంచ్ పోలమూరి శ్రీనివాస్, మున్సిపల్ మాజీ కౌన్సిలర్ ఏనుగుల శ్రీనివాస్, నాయకులు ఎలుక చందర్ జొన్నలగడ్డ ప్రసాద్, జాస్ బుజ్జి, మల్లికార్జున ,నటరాజ్, మహిళ నాయకురాలు సంధ్యారాణి ,రజిని ,సౌజన్య, దేవి, ఏఐవైఎఫ్ యూత్ సభ్యులు తాళ్లూరి మణిదీప్, రాహుల్, నిశాంత్, విలియం, జిశాన్ తదితరులు పాల్గొన్నారు.




**చుంచుపల్లి, జూలూరుపాడు, సుజాతనగర్**

## మోసపూరిత హామీలతో రైతులను మోసం చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం

**- బీజేపీ జిల్లా కిసాన్ మోర్చా పర్యవేక్షణలో కలెక్టరేట్‌లో వినతి**

కొత్తగూడెం, జూలై 24 – ప్రభాతవార్త:



బీజేపీ రాష్ట్ర పార్టీ పిలుపు మేరకు జిల్లా అధ్యక్షుడు బైరెడ్డి ప్రభాకర్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ రైతులకు చేసిన మోసపూరిత హామీలపై జిల్లా కిసాన్ మోర్చా పర్యవేక్షణలో జిల్లా కలెక్టర్ ఆఫీస్ నందు జిల్లా సాధారణ పరిపాలన అధికారి రామకృష్ణకు వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు బైరెడ్డి ప్రభాకర్ రెడ్డి... ఉమ్మడి జిల్లాలో ముగ్గురు మంత్రులు ఉన్నా ముఖ్యంగా వ్యవసాయ శాఖ మంత్రి ఈ ప్రాంతనికి చెందిన వ్యక్తి అయిన రైతులకు ఒరిగింది ఏమీ లేదని సీతారామ కాలువ ఇరు ప్రక్కన ఉన్న రైతులు నీళ్లు లేక అహర్నిశలు కష్టాలు పడుతున్న నీళ్ళు తరలించకపోయే కార్యక్రమాలు చేస్తున్న రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి ఏ విధంగా స్పందించడం లేదని తీవ్ర విమర్శలు చేశారు, రైతులకు ఇస్తానన్న 15000 ఇవ్వకుండా 6000 మాత్రమే రైతులకు భరోసా కింద ఇవ్వడం ఎంతవరకు సబమని గత సంవత్సరంలో రెండు పర్యాయాలు రైతులకు ఎటువంటి పరిహారం ఇవ్వలేదని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని వ్యవసాయ శాఖ మంత్రిని సూటిగా ప్రశ్నించారు, మీ పార్టీ ఇచ్చిన మోసపూరిత హామీలు రాష్ట్ర ప్రజలు గమనిస్తున్నారని స్థానిక సంస్థల ఎలక్షన్లు వచ్చినప్పుడే రైతులకు పూర్తిగా రుణమాఫీ చేయకుండా కొంతమందికి రుణమాఫీ చేసి రైతులందరికీ రుణమాఫీ చేశామని అబద్ధపు మాటలు చెబుతున్నారని అన్ని విషయాలు రాష్ట్ర ప్రజల గమనిస్తున్నారని ఈ సందర్భంగా అన్నారు, కేంద్ర ప్రభుత్వం రైతుల గురించి ఏ కార్యక్రమం చేసినా క్షేత్రస్థాయిలో రైతులకు చేరకుండా చూస్తున్న ప్రభుత్వం రేవంత్ ప్రభుత్వమని విమర్శించారు రాబోయే కాలంలో భారతీయ జనతా పార్టీ అధికారం తప్పక వస్తుందని రైతులను రాజు చేసే ప్రభుత్వం భారతీయ జనతా పార్టీ ప్రభుత్వమని ఈ సందర్భంగా అన్నారు.రాష్ట్ర కిసాన్ మోర్చా నాయకులు చిలుకూరి రమేష్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి తగినన్ని ఎరువులు ఉన్నాయని రైతులకు ప్రెస్ మీట్ ల ద్వారా చెబుతున్నారు కానీ క్షేత్రస్థాయిలో రైతులకు ఎరువుల అందకుండా చేస్తున్న దళారులు ఎవరని వారిపై ఈ రాష్ట్ర ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలు శూన్యమని ఈ ప్రభుత్వం రైతు వ్యతిరేక ప్రభుత్వమని తీవ్రంగా విమర్శించారు.రాష్ట్ర కిసాన్ మోర్చా నాయకులు ఏనుగు వెంకటరెడ్డి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వానికి సంబంధించిన ఏ పథకాలను ఈ రాష్ట్ర ప్రభుత్వం రైతుల వద్దకు చేర్చడంలో పూర్తిగా విఫలమైనారని రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో రైతులు ఈ ప్రభుత్వానికి వ్యతిరేకంగా తీర్పునిస్తారని భారతీయ జనతా పార్టీని ఆదరిస్తారని అన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ జిల్లా అధ్యక్షుడు కేవీ రంగా కిరణ్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జంపన సీతారామరాజు,రాష్ట్ర కిసాన్ మోర్చా నాయకులు నాయకులు చిలుకూరి రమేష్, ఏనుగు వెంకట్ రెడ్డి, రాష్ట్ర ఎస్సీ మోర్చా నాయకులు రంజిత్ పాల్వంచ మండల అధ్యక్షుడు రాపాక రమేష్, లక్ష్మీదేవి పల్లి మండలాధ్యక్షుడు గాంధీ నాయక మరియు రాష్ట్ర జిల్లా మండల నాయకులు భారతీయ జనతా పార్టీ క్రియాశీలక సభ్యులు పాల్గొన్నారు.



# ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

## - పొంగిపొర్లుతున్న వాగులు, వంతెనలు దాటవద్దు

## - కిన్నెరసాని పరివాహ ప్రాంతాల్లో సీఐ, ఎస్సైల పర్యటన



పాల్వంచ క్రైం, జూలై 24 - ప్రభాతవార్త:

ప్రస్తుతం ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలతో కిన్నెరసాని నది పరివాహక ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా, జాగ్రత్తగా ఉండాలని పాల్వంచ సీఐ సతీష్, ఎస్సై సురేష్‌లు అన్నారు. గురువారం కిన్నెరసాని నది పరివాహక ప్రాంత గ్రామాలను పాల్వంచ సీఐ. సతీష్, ఎస్ ఐ సురేష్ సందర్శించడం జరిగింది. అలాగే ప్రజలకు కొద్ది రోజులుగా కురుస్తున్న వర్షాలకు వరద నీరు కిన్నెరసాని డ్యాంకు చేరుతున్నందున కిన్నెరసాని డ్యాం గేట్లు ఎత్తే అవకాశం ఉన్నది కాబట్టి కిన్నెరసాని నది పరివాహక ప్రాంత గ్రామాల ప్రజలు అందరూ అప్రమత్తంగా ఉండాలని అదేవిధంగా ఎవరు కూడా చేపల వేటకు వెళ్లకూడదని అదేవిధంగా కిన్నెరసాని గేట్లు ఎత్తితే వచ్చే వరద నీరుకు కొట్టుకుపోయే అవకాశం ఉన్నందున ఎవరూ కూడా కిన్నెరసాని నది దాటి అవతల వైపు వెళ్లకూడదని సంఘం, దంతెలబోరు, మరియు గంగదేవి గొప్ప గ్రామ ప్రజలకు సూచించనైనది. ఎవరైనా సరే పొంగిపొర్లుతున్న వాగులు దాటే ప్రయత్నాలు చేయవద్దని అన్నారు. అత్యవసరమైతే తప్ప ఎవరు కూడా బయటికి రావొద్దని చెప్పారు.

# ఘనంగా కేటీఆర్ జన్మదిన వేడుకలు



ములకలపల్లి, జూలై 24 ప్రభాతవార్త :

ములకలపల్లి మండలంలో బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో జిల్లా అధ్యక్షుడు రేగా కాంతారావు, మాజీ ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావుల పిలుపుమేరకు బీఆర్ఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ ఐటీ మంత్రి కేటీఆర్ జన్మదిన వేడుకలను నాయకులు గురువారం ఘనంగా నిర్వహించారు. తొలుత మండల కేంద్రంలో జన్మదిన కేక్ కట్చేసి అందరికీ పంచిపెట్టారు. అనంతరం ప్రభుత్వ ఆసుపత్రిలో గర్భిణులు, రోగులకు రొట్టెలు పంపిణీ చేసి ఆవరణలో మొక్కలు నాటారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ నాయకులు మాట్లాడుతూ తెలంగాణ ఐటీ పరిశ్రమలు, మౌలిక వసతుల రంగాల్లో అద్భుతమైన పురోగతిని కేటీఆర్ సాధించారని, రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో నాయకుల సమిష్టి కృషితో మెజార్టీ స్థానాలు బీఆర్ఎస్ గెలిపించుకోవాలన్నారు. అనతికాలంలో రాష్ట్రాన్ని అభివృద్ధి వైపు తిప్పి తండ్రి కేసీఆర్కు తగ్గ తనయుడిగా కేటీఆర్ ఎదిగారన్నారని, ఇలాంటి పుట్టినరోజులు ఎన్నో జరుపుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల బీఆర్ఎస్ అధ్యక్షుడు మోరంపూడి అప్పారావు, నాయకులు శెనగపాటి సీతారాములు, తాండ్ర రాంబాబు, పుష్పాల చంద్రావు, కొండవీటి రాజారావు, కొండ్రు సుందర్రావు, పుష్పాల సాయి, పూరేటి నర్సింహారావు, బైటి రాము, సూరం పుల్లారావు, గడ్డం బాబూరావు, తానం కృష్ణ, పొక్కిలి రాజు, పుష్పాల హనుమంతు, ఊరబెద్ది వెంకన్న, సున్నం రాజు, పలగాని చెన్నకేశవులు, పద్దం వెంకటేష్, భూక్యా ధర్మ, తాటి రవి, బొర్రా సుధాకర్, బాలకృష్ణ, అశోక్, రమేష్, దుర్గారావు, ప్రమోద్, బాషా, రవి, కృష్ణ, భిక్షం, వెంకటేశ్వర్లు, సోందు, వెంకటేశ్వర్లు, తెల్లం నర్సింహారావు, కొండ్రు రమేష్, కీసరి బాబూరావు, ఐతంరాజు నాగేశ్వరరావు, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

# మా ఉపాధ్యాయుల సమస్యలు ఇంతేనా

## - ప్రభుత్వం మా సమస్యలు పట్టించుకోరా

## - యూఎస్ పిసి నాయకులు

అశ్వాపల్లి జూలై 24 ప్రభాతవార్త:

తెలంగాణ రాష్ట్రంలోని పనిచేస్తున్న అన్ని వర్గాల ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం ఈ ప్రభుత్వం పట్టించుకుంటుందని ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ సభ్యులు యూఎస్ పిసి నాయకులు జోగా రాంబాబు ఇస్లావత్ అధిరామ్ డిమాండ్ చేస్తున్నామని అన్నారు. గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో పనిచేస్తున్నటువంటి ఉపాధ్యాయుల యొక్క అనేక సమస్యలు రకరకాల సమస్యలు పరిష్కరించకుండా ప్రభుత్వం కాలయాపన చేస్తుందని ఎన్నోసార్లు ప్రభుత్వానికి వినతి పత్రాలు ఇచ్చిన కనీసం స్పందన కూడా కరువైందని అందుకే ఉపాధ్యాయ సంఘాలు ఖండిస్తూ మూడు దశలవారీగా పోరాట కార్యక్రమాన్ని చేపట్టడం జరుగుతుందని ఈ 23 24 వ తేదీలలో స్థానిక తహసీల్దార్ వినతి పత్రాలు అందజేశామని ఉపాధ్యాయుల బదిలీలు ప్రమోషన్లు ఆర్థికపరమైనటువంటి అంశాలనే ఇకనైనా ప్రభుత్వం పట్టించుకోవాలని వెంటనే సమస్యలను పరిష్కరించే విధంగా చూడాలని ఉపాధ్యాయులు సంఘాలు ఏకమైతే పోరాటానికైనా సిద్ధంగా ఉన్నామని ప్రభుత్వం మా సమస్యలను పక్కన పెట్టకుండా ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించే విధంగా చూడాలని ఆవేదన వ్యక్తం చేస్తున్నామని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నామని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో యూఎస్ పీసీ నాయకులు అగ్గి రామకృష్ణ బొజ్జ సురేష్ నాగేశ్వరరావు రామయ్య బావసింగ్ తులసిరామ్ తదితరులు పాల్గొన్నారు.

# స్మశాన వాటికకు ఫ్రీజర్ బాక్స్ వితరణ



పాల్వంచ టౌన్, జూలై 24 - ప్రభాతవార్త:

భద్రాద్రి కొత్త గూడెం జిల్లా పాల్వంచలోని కేటీపీఎస్ స్వర్గధామం స్మశాన వాటికకు స్థానిక బాపూజీ నగర్ కు చెందిన చంద్ర చతుర్వేది , దుర్గాభవాని గురువారం ఫ్రీజర్ బాక్స్ ను వితరణగా అందజేశారు. కేటీపీఎస్ లో ఏడీఈగా పని చేస్తూ గత ఏడాది మృతి చెందిన వారి తండ్రి చంద్ర ప్రేమ సాగర్ రావు జ్ఞాపకార్థం సుమారు 60వేలు విలువచేసే ఫ్రీజర్ బాక్స్ ను అధ్యక్ష,కార్యదర్శులు ఎస్ కోటేశ్వరరావు,బి వెంకటేశ్వరరా వు లకు అందజేశారు వీరు గతం లో స్మశాన వాటిక ప్రాంగణంలో 90 వేల వ్యయంతో షెడ్ నిర్మా ణం చేపట్టినట్లు కమిటీ సభ్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో కమిటీ కోశాధికారి ఆరే శ్రీనివాస్ రావు, కార్యాలయ ఇన్చార్జ్ ఎస్ శివప్రసాద్, ఎస్ జనార్దన్ రెడ్డి పాల్గొన్నారు.




# పోస్టులు పెంచాలి, 100 శాతం గ్రాస్ శాలరీ ఇవ్వాలి...

## - ఏఐటీయూసీ రాష్ట్ర ఉప ప్రధాన కార్యదర్శి నరసింహ


పాల్వంచ టౌన్, జూలై 24 - ప్రభాతవార్త:




ప్రభుత్వం ఇటీవల నిర్వహించిన మల్టీపర్పస్ హెల్త్ వర్కర్ (ఫిమేల్) పరీక్ష నోటిఫికేషన్ కు సంబంధించి కచ్చితంగా పోస్టులు పెంచాలని ఏఐటీయూసీ రాష్ట్ర ఉప ప్రధాన కార్యదర్శి ఎం. నరసింహ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పాల్వంచ లోని సిఆర్ భవన్ లో సారిక అధ్యక్షతన జరిగిన భద్రాద్రి కొత్తగూడెం జిల్లాస్థాయి సెకండ్ ఏఎన్ఎంల సమావేశంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ... పోస్టులను పెంచడంతోపాటు పరీక్షకు అర్హతలేని వారికి 10 లక్షల రిటైర్మెంట్ బెనిఫిట్ తోపాటు , 100 శాతం గ్రాస్ శాలరీ ఇవ్వాలన్నారు. రెండవ ఏఎన్ఎంలు ఏఐటీయూసీ ఆధ్వర్యంలో సమ్మె చేసిన సమయములో ఇచ్చిన హామీలను నెరవేర్చాలన్నారు. 18 సంవత్సరాలుగా వీరితో పని చేయించుకున్న ప్రభుత్వాలు చివరకు రిటైర్మెంట్ సమయంలో వట్టి చేతులతో ఇంటికి పంపించడం ఏమాత్రం సమంజసం కాదని ఆయన ఉద్ఘాటించారు. నూతన ఆర్థిక విధానాలతో కాంట్రాక్ట్, ఔట్సోర్సింగ్ వంటి పేర్లతో ఉద్యోగాలను సృష్టి అరకొరా జీతాలు ఇస్తున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఒకవైపు ఉద్యోగాన్ని వదులుకోలేక మరొకవైపు చాలీచాలని జీతాలతో కుటుంబాన్ని పోషించుకోలేక కాంట్రాక్ట్ ,ఔట్సోర్సింగ్ ఉద్యోగులు ప్రత్యక్ష నరకాన్ని అనుభవిస్తున్నారని ఆయన ఆరోపించారు. 2021వ సంవత్సరంలో పిఆర్సి అమలులోకి వస్తే ఇప్పటివరకు పిఆర్సి బకాయిలు చెల్లించకపోవడం అధికారుల లోపమేనన్నారు. గత ప్రభుత్వ కాలంలో రెండవ ఏఎన్ఎంలు తమను బేషరత్ గా రెగ్యులర్ చేయాలని ఏఐటియుసి ఆధ్వర్యంలో వారు పోరాటం చేశారని, అది సాధ్యం కాదని అప్పటి ప్రభుత్వం తేల్చి చెప్పిన కారణంగా కనీసం 100శాతం గ్రాస్ శాలరీ నైన ఇవ్వాలని కూడా ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసినట్లు ఆయన ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఏఐటియూసీ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి నరాటి ప్రసాద్, ఖమ్మం జిల్లా ప్రధాన కార్యదర్శి రెండో ఏఎన్ఎంల సంఘం రాష్ట్ర గౌరవ అధ్యక్షులు తోట రామాంజనేయులు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఏఐటియుసి జిల్లా ఉపాధ్యక్షులు బండి నాగేశ్వరరావు, వేల్పుల మల్లికార్జున్, ఇట్టి వెంకట్రావు, అన్నారపు వెంకటేశ్వరరావు, రెండవ ఏఎన్ఎం ల సంగం నాయకురాలు బానోతు ప్రియాంక, ఎట్టి సుమలత, కొమరం బాలనాగమ్మ, భూక్య జ్యోతి, వంకా పుష్ప ,పూనం సారిక. తుర్రం సమ్మక్క,స్వరాజ్య లక్ష్మి. కుంజా వీరభద్రమ్మ. బానోత్ వీరమ్మ. తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా కేటీఆర్ జన్మదిన వేడుకలు...

పాల్వంచ, జూలై 24 - ప్రభాతవార్త:




బిఆర్ఎస్ పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షులు, సిరిసిల్ల శాసనసభ్యులు, మాజీ మంత్రివర్యులు కల్వకుంట్ల తారక రామారావు జన్మదిన వేడుకలను పాల్వంచ కోఆపరేటివ్ సొసైటీ ఉపాధ్యక్షులు కాంపెల్లి కనకేష్ పటేల్, పట్టణ బిఆర్ఎస్ అధ్యక్షులు మంతపురి రాజుగౌడ్ల ఆధ్వర్యంలో పాల్వంచలోని పూర్ణ హోటల్ ప్రాంగణంలో, పాల్వంచ ప్రభుత్వ ఆసుపత్రి నందు ఘనంగా నిర్వహించి కేకులు కట్ చేసి కేటీఆర్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపినారు. అనంతరం ప్రభుత్వ ఆసుపత్రిలోని రోగులకు బ్రెడ్లు, పండ్లు పంపిణీ చేసినారు. ఈ సందర్భంగా కాంపెల్లి కనకేష్ పటేల్, మంతపురి రాజు గౌడ్ లు మాట్లాడుతూ కేటీఆర్ రాజకీయాల్లోకి వచ్చినప్పుడు నుండి బిఆర్ఎస్ పార్టీలో కీలకంగా వ్యవహరిస్తూ కేసిఆర్ తెలంగాణ రాష్ట్రాన్ని సాధించడంలో ఆయనకు వెన్నంటి ఉండి నిత్యం అలుపెరుగని ఉద్యమాలు చేస్తూ తెలంగాణ రాష్ట్ర సాధనలో కీలకంగా వ్యవహరించారని, తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత తొమ్మిదిన్నర సంవత్సరాలు మున్సిపల్ శాఖ మరియు ఐటీ శాఖల మంత్రిగా పనిచేసి దేశంలోనే తెలంగాణను ఐటీ రంగంలో అగ్ర భాగాన నిలబెట్టారని, కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడానికి ఎన్నికలలో వాగ్దానం చేసినటువంటి 6 గ్యారంటీలు, 420 హామీలను 20 నెలలు గడిచిన అమలు చేయకపోవడంతో నిత్యం ప్రజాక్షేత్రంలో నిలదీస్తూ కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను నెరవేర్చాలని ప్రతిక్షణం పోరాటం చేస్తూ కాంగ్రెస్ పార్టీ ముఖ్యమంత్రి, మంత్రులకు నిద్ర లేకుండా చేస్తున్నారని ఒకవక్క కాంగ్రెస్ పార్టీ ఎన్నికలలో ఇచ్చిన హామీలను నెరవేర్చాలని పోరాటం చేస్తూ మరోపక్క బిఆర్ఎస్ పార్టీని బలోపేతం చేస్తూ బిఆర్ఎస్ నాయకులకు కార్యకర్తలకు దిశా, నిర్దేశం చేస్తూ పార్టీని ముందుకు తీసుకెళుతున్నారని, రాబోయే సార్వత్రిక ఎన్నికలలో బిఆర్ఎస్ పార్టీ విజయం కోసం తీవ్రంగా కృషి చేస్తున్నారని, కెటిఆర్ గారి పట్టుదల, కార్య దక్షత చూసి బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు, నాయకులు ఆయనను అనుసరించాలని, 2028 లో బిఆర్ఎస్ పార్టీ అధికారంలోకి వస్తుందని, పార్టీని అధికారంలోకి తెచ్చే వరకు ఆయన విశ్రమించరని, ఆయనతోపాటు మనమందరము కలిసి నడవాలని, రాబోయే రోజుల్లో కేటీఆర్ ఇంకా ఉన్నతమైన స్థానంలో ఉండి ఇంకా అత్యున్నతమైన పదవులు పొందాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు మల్లెల రవిచంద్ర, కాలేరు సింధు తపస్వి, జూపల్లి దుర్గాప్రసాద్, సంగ్లోత్ రంజిత్, మారుమూళ్ళ కిరణ్, ఉప్పెర్ల పుల్లారావు, కాంపాటి ప్రసాద్, కొట్టె రాఘవేంద్ర (రవి), పూజాల ప్రసాద్, ఆలకుంట శోభన్, కుమ్మరి కుంట్ల వినోద్, పోసారపు అరుణ్, కాలేరు అఖిల్ మహర్షి, దరిమెళ్ళ మురళీకృష్ణ, నయీమ్, అబ్దుల్, మధు, యశ్వంత్, గిరి, భార్గవ్, సాయిరాం, ఉమామహేష్, నాగ, వంశీ, హుస్సేన్, జంపన్న, తదితరులు పాల్గొన్నారు.

## సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ చేసిన జవ్వాజి



మధిర జూలై 24 ప్రభాతవార్త :

రాజ్యసభ సభ్యురాలు రేణుకా చౌదరి చొరవతో మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ద్వారా మంజూరైన నరూ.1,57,500 ల సీఎంఆర్ఎఫ్ చెక్కులను సీనియర్ కాంగ్రెస్ నాయకులు జవ్వాజి ఆనందరావు గురువారం మధిరలోని రేణుకా చౌదరి క్యాంపు కార్యాలయంలో పంపిణీ చేశారు. ఇల్లూరు గ్రామానికి చెందిన కొండలు పెద్ద వెంకటేశ్వర్లురూ 37,500 జిలుగుమాడు కు చెందిన కోట ప్రియాంకరూ 60,000 వంగవీడుకు చెందిన శ్రీహరికి రూ 60,000ల చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అనారోగ్యంతో బాధపడుతూ ఆసుపత్రిలో తెగించ పొందిన నిరుపేదలైన వారికి ఎంపీ రేణుక చౌదరి సూచనలతో రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సిఫారసు చెక్కులను మంజూరు చేయడం జరిగిందని తెలిపారు. ప్రజా ఆరోగ్యాన్ని అత్యంత ప్రాధాన్యంగా తీసుకుంటున్న రాష్ట్ర ప్రభుత్వం, ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా పేదలకు ఆసరాగా నిలుస్తోందని జవ్వాజి ఆనందరావు అన్నారు. ఈ కార్యక్రమంలో అప్పారావు, దోర్నాల రవి, బ్రహ్మం తదితరులు పాల్గొన్నారు.




## రాష్ట్రవ్యాప్తంగా కంప్యూటర్ ఆపరేటర్ల పెండింగ్ వేతనాలు చెల్లించాలని వినతి



బోనకల్, ప్రభాతవార్త:

తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఈ పంచాయతీ కంప్యూటర్ ఆపరేటర్ల పెండింగ్ వెంటనే వేతనాలు వెంటనే మంజూరు చేయాలని స్థానిక ఎంపీడీఓ రమాదేవికి బోనకల్ ఆఫ్ కంప్యూటర్ ఆపరేటర్లు గురువారం పెండింగ్ వేతనాలను చెల్లించాలని వినతిపత్రం అందజేశారు రాష్ట్రంలో ని 32 జిల్లాల్లో ని 1579 ఈ పంచాయతీ కంప్యూటర్ ఆపరేటర్లు మండల స్థాయిలో విధులు నిర్వహిస్తున్నారు కాగా వీరికి గత నాలుగు నెలలుగా వేతనాలు అందడం లేదు వీరికి జనవరి 2025 నుంచి వేతనాలు కమిషనర్ కార్యాలయం హైదరాబాదు ద్వారా పొందుతున్నారు గతంలో పొందిన వేతనం అనగా 22,750 కి బదులుగా 19500 ఖాతాలో జమ చేశారు ఇలా వేతనాలు తగ్గించడం వల్లన ఆర్థికంగా నష్టపోతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు ఈ పంచాయతీ కంప్యూటర్ ఆపరేటర్ గా 2015 నుంచి విధులు నిర్వహిస్తున్నప్పటికీ ప్రభుత్వం మాకు ఇంతవరకు ఉద్యోగ భద్రత మరియు ఎటువంటి సౌకర్యాలు కల్పించలేదు ఇప్పటికైనా మా చిరు ఉద్యోగుల ఆర్థిక పరిస్థితిని పరిగణలోకి తీసుకొని గత 10 సంవత్స రాల నుండి మాకు హెచ్ ఆర్పి పాలసీని వెంటనే అమలయ్యే విధంగా ప్రభుత్వానికి నివేదిక పంపాలని వెంటనే పెండింగ్ లో ఉన్న నాలుగు నెలల వేతనాలు వెంటనే చెల్లించాలని మా సమస్యలు ఉన్నత అధికారులు దృష్టికి తీసుకెళ్లాలని శాంతియుతంగా నిరసన వ్యక్తం చేయడానికి ఆపరేటర్ల సంఘం తరపున విధులు బహిష్కరిస్తున్నట్లు ఆలీ. అశోక్. లక్ష్మి తెలిపారు.

## టీయూడబ్ల్యూజే జిల్లా కమిటీ సభ్యునిగా రమేష్ ,రాంబాబు

- పలువురు ప్రశంసలు...



చింతకాని జూలై 24 ప్రభాతవార్త :

తెలంగాణ జర్నలిస్టు సంఘం టియుడబ్ల్యూజే (ఐజేయూ) జిల్లా కమిటీ సభ్యునిగా చింతకాని మండలం వార్త సీనియర్ పాత్రికేయులు గార్లపాటి రమేష్ ,లింగం రాంబాబు లను ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. వైరా శబరి గార్డెన్ లో గురువారం జరిగిన ఖమ్మం జిల్లా యూనియన్ నాలుగో మహాసభలో ఈ మేరకు నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.... సుదీర్ఘకాలంగా జర్నలిస్టులుగా పనిచేస్తూ వృత్తితో పాటు యూనియన్ కార్యకలాపాల్లో కీలక భూమిక పోషిస్తున్న రమేష్ ,రాంబాబు కు జిల్లా కమిటీలో స్థానం కల్పించడం పట్ల పలువురు జర్నలిస్టులు ,వివిధ రాజకీయ పార్టీల నాయకులు ,ప్రజా ప్రతినిధులు అభినందనలు తెలియజేశారు ఈ సందర్భంగా రమేష్ ,రాంబాబు మాట్లాడుతూ రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు విరాహత్ ఆలీ ,రాం నారాయణ జిల్లా అధ్యక్ష ,కార్యదర్శులు ఏనుగు వెంకటేశ్వరరావు ,మైన పాపారావుకు కృతజ్ఞతలు తెలియజేశారు నాపై ఎంతో నమ్మకంతో జిల్లా కమిటీ సభ్యులుగాగా ఎన్నుకున్నందుకు మావంతుగా శక్తి వంచన లేకుండా జర్నలిస్టు సమస్యలపై పోరాటం చేస్తానని తెలిపారు.

## బాణాపురం గ్రామంలో ఘనంగా కేటీఆర్ జన్మదిన వేడుకలు

- కేక్ కట్ చేసి చేసి మిఠాయి తినిపించుకున్న కార్యకర్తలు



ముదిగొండ ప్రభాతవార్త:

మండల పరిధిలోని బాణాపురం గ్రామంలో కేటీఆర్ పుట్టినరోజు (2025 జూలై 24) సందర్భంగా బీఆర్ఎస్ (తీలితీ) పార్టీ కార్యకర్తలు మరియు అభిమానులు ఎంతో ఉత్సాహంగా పలు కార్యక్రమాలు నిర్వహించారు. బాణాపురం బి ఆర్ ఎస్ గ్రామ శాఖ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి కేటీఆర్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. పార్టీ పెద్దలకు కేకును తినిపించి సంబరాలు జరుపుకున్నారు. అనంతరం కేటీఆర్ పుట్టినరోజు సందర్భంగా సేవా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షులు పోట్ల బాబు, బిఆర్ఎస్ జిల్లా నాయకులు పచ్చ సీతారామయ్య, నెల్లూరి హనుమంతరావు, దేవరపల్లి సత్తిబాబు, మరికంటి రాంబాబు, కర్నే వెంకటేశ్వర్లు, తునికిపాటి శ్రీను, బండ్ల నారాయణ, మరికంటి పిచ్చయ్య, గణేష్, యువజన నాయకులు ఎస్.కె ఇస్మాయిల్, మరికంటి సుధాకర్, నాయకులు కార్యకర్తలు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయుల సమస్యలను వెంటనే పరిష్కరించాలి

తాసిల్దార్‌కి వినతి పత్రం అందజేస్తున్న ఉపాధ్యాయ నాయకులు

ప్రభాతవార్త ముదిగొండ:

ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ ఆధ్వర్యంలో ఉపాధ్యాయ విద్యారంగ సమస్యల తక్షణ పరిష్కారం కోసం దశలవారీగా ఆందోళన కార్యక్రమాలలో భాగంగా గురువారం తహశీల్దార్ సునీత ఎలిజిబెత్ కు వినతపత్రం అందజేశారు. ఈసందర్భంగా టీఎస్ యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి పి సురేష్ మాట్లాడుతూ విద్య, ఉపాధ్యాయ రంగంలో ఏళ్ల తరబడి పెండింగ్ లో ఉన్న సమస్యలను ప్రభుత్వం సత్వరమే పరిష్కరించాలన్నారు. ఉపాధ్యాయుల బదిలీలు, పదోన్నతుల షెడ్యూల్ను తక్షణమే విడుదల చేయాలని, జీవో నెంబర్ 25ను, సవరించి ప్రతి పాఠశాలలో కనీసం ఇద్దరు ఉపాధ్యాయ లుండేలా, చర్యలు తీసుకోవాలని, 40 మంది విద్యార్థులున్న, ప్రతి ప్రాథమిక పాఠశాలలో తరగతికొక, ఉపాధ్యాయుడిని నియమించాలని కోరారు. అన్ని రకాల పెండింగ్ బిల్లులను వెంటనే విడుదల చేయాలని, రిటైర్డ్ ఉద్యోగుల పెన్షనరీ బెనిఫిట్స్ విడుదల చేయాలని, పిఆర్సి నివేదికను వెంటనే తెప్పించుకొని, జూలై 1,2023 నుండి అమలు చేయాలని, సిపిఎస్ రద్దు చేసి ఓపిఎస్ ను పునరుద్ధరించాలని, కెజిబివి సమగ్ర శిక్ష ఉద్యోగులకు బేసిక్ పే, అమలు చేయాలని, అశాస్త్రీయంగా ఉన్న గురుకుల పాఠశాలల టైం టేబుల్ ను సవరించాలని తదితర 30 డిమాండ్లను పరిష్కరించాలని పి సురేష్ ప్రభుత్వం డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో మండలం యుఎస్పిసి నాయకులు యుటిఎఫ్ మండల అధ్యక్షప్రధాన కార్యదర్శులు వి రాంబాబు, ఎస్కె జహీర్, టిపిటిఎఫ్ మండల అధ్యక్షప్రధాన కార్యదర్శులు టీ ముస్వీర్, యుటిఎఫ్ మండల ఉపాధ్యక్షులు కిషన్ తదితరులు పాల్గొన్నారు.



## ప్రజానాట్యమండలి అధ్యక్షుడిగా శనిగరపు శ్రీనివాస్



పాల్వంచ టౌన్, జూలై 24 – ప్రభాతవార్త:

తెలంగాణ ప్రజానాట్యమండలి జిల్లా మూడో మహాసభల్లో 22 మంది జిల్లా నలుమూలల నుండి పాల్గొన్న కళాకారులతో నూతన కార్యవర్గం ఏర్పాటయింది. 9 మందితో ఆఫీస్ ఎన్నికయ్యారు. గౌరవ అధ్యక్షులుగా సీనియర్ కళాకారుడు రామదాసు అధ్యక్షులుగా శనిగారపు శ్రీనివాస్ పాల్వంచ ప్రధాన కార్యదర్శిగా కాటూరి రాము పినపాక ఉపాధ్యక్షులుగా పండగ రాంబాబు బూర్గంపాడు మేదిని లక్ష్మి కార్యదర్శులుగా నిమ్మల రాంబాబు కోటగుర్తి శ్రీనివాస్ కనకం కొమరయ్య కోశాధికారిగా దార్ల లక్ష్మీ ఎన్నికయ్యారు. కార్యవర్గ సభ్యులుగా రాయల బిక్షం మణుగూరు జోడ శ్రీను లక్ష్మీదేవి పల్లి కృష్ణ పాల్వంచ రామాచారి బిక్కులాల్ అల్లి వెంకటేశ్వర్లు వలవంచ కాకటి స్వరూప జశ్వాపురం సత్య శ్రీను పాల్వంచ మద్యల్లో విజయలక్ష్మి కొత్తగూడెం ప్రజా రాజేశ్వరి పాల్వంచ వెంకన్న కొత్తపల్లి రామారావు సంజీవరావు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

## పెనుబల్లి మండలంలో ఘనంగా కేటీఆర్ జన్మదిన వేడుకలు

- కేక్ కటింగ్, రోగులకు ఫ్రూట్స్, బ్రెడ్ పంపిణీ చేసిన

పెనుబల్లి మండల నాయకులు



పెనుబల్లి, జూలై 24, ప్రభాతవార్త:

బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ పుట్టిన రోజు వేడుకలు గురువారం పెనుబల్లి మండల బిఆర్ ఎస్ పార్టీ ఆధ్వర్యంలో పెనుబల్లి మండలంలో ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా కేక్ కటింగ్ అనంతరం వియం బంజర్ గవర్నమెంట్ హాస్పిటల్ నందు పేషెంట్స్ కి ఫ్రూట్స్, బ్రెడ్ పంపిణి చేశారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ మండలపార్టీ అధ్యక్షులు కనగాల వెంకట్రావు మాట్లాడుతూ తెలంగాణకి ఫ్యూచర్ కేటీర్ అని, ప్రతి ఒక్క రైతుకు, బడుగు, బలహీన వర్గాలను ముందుకు నడపటం లో కేటీఆర్ తన వంతు తెలంగాణ ప్రజలకు అన్నివేళల అందుబాటులో ఉండటం మన అదృష్టమని అన్నారు. రాబోవు కాలం లో మళ్లీ కెసిఆర్ ని పక్క ముఖ్యమంత్రి గా చూసే దాకా శ్రమిస్తామని మండల నాయకులు ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమం లో మాజీ జడ్పీటీసీ చెక్కిలాల మోహనరావు, మాజీ సర్పంచ్ ల సంఘం అధ్యక్షులు మందడపు అశోక్ కుమార్, కొప్పుల గోవిందరావు, కనగాల సురేష్, చెక్కిలాల లక్ష్మణ రావు, పసుమర్తి వెంకటేశ్వర రావు, కోట ప్రభాకర్, వంగ గిరిజాపతి, తావు నాయక్, షేక్ గౌస్, కొప్పుల రంగారావు, కొత్తగుండ్ల అప్పారావు, టీవీ రామారావు, చెలికాని నీలాద్రి బాబు, గాయం రఘుపతి, దొడ్డపనేని రవి, కోమటి ప్రసాద్, కాకా సీతారాములు, తిరుమలశెట్టి నాగదాసు, ఆళ్ళ అప్పారావు, తాళ్లూరి శేఖర రావు, తన్నీరు కృష్ణ, చింతనిప్పు శ్రీనివాసరావు, నరుకుళ్ళ సత్యనారాయణ, మరకాల చంటి, మరకాల వెంకీ, మరకాల మధు, మరీదు చంద్రశేఖర్, వంగ చిన్నపందు, శ్రీను, గొల్లమందల వినోద్, అల్లాడి నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

### ఆన్లైన్ తరగతులు ఉపయోగించుకుని

# విద్యార్థులు మంచి ఫలితాలు సాధించాలి

**- జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్...**

*పాల్వంచ టౌన్, జూలై 24 - ప్రభాతవార్త:* రాష్ట్ర ప్రభుత్వం, ఖాన్ అకాడమీ సంయుక్త నిర్వహణలో కేజీబీవీ విద్యార్థులకు 6 నుండి 12వ తరగతి వరకు భౌతిక రసాయన శాస్త్రాలు, గణితం పై ఆన్లైన్ క్లాసులు నిర్వహిస్తున్నదని, దీనిని విద్యార్థులు సమర్థవంతంగా వినియోగించుకొని మంచి విద్యాసామర్థ్యాలు సాధించడంతోపాటు పోటీ పరీక్షలలో మంచి ఫలితాలు సాధించాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ విద్యార్థినులకు సూచించారు. పాల్వంచలోని కేజీబీవీ విద్యాలయాన్ని ఆకస్మికంగా సందర్శించిన ఆయన అక్కడ పిల్లలు ఖాన్ అకాడమీ ద్వారా ఏర్పాటైన ఆన్లైన్ తరగతులను, వాటిని పిల్లలు వినియోగిస్తున్న విధానాన్ని పరిశీలించారు. అనంతరం విద్యాలయంలోని గ్రంథాలయాన్ని కంప్యూటర్ ల్యాబ్ ను పరిశీలించి పిల్లలకు



అవసరమైన పుస్తకాలను ఎక్కువగా తప్పించుకోవాలని ఏమేమి పుస్తకాల అవసరం పిల్లలకు ఉండదు ఆ పుస్తకాల జాబితాను తనకు అందజేయాలని, అదేవిధంగా ప్రస్తుతం ఉన్న ఏడు కంప్యూటర్లకు తోడు ఇంకా ఎన్ని కంప్యూటర్లు అవసరము తెలియజేస్తే వీటన్నింటినీ అందజేస్తానని కలెక్టర్ హామీ ఇచ్చారు. పాఠశాలకు కావలసిన మౌలిక వసతుల విషయంలో ఎటువంటి రాజీ పడకుండా అవసరమైన అన్ని వస్తువులు కల్పించాలని ఇంజనీరింగ్ అధికారులకు సూచించారు. అదేవిధంగా పాఠశాలకు కావలసిన ఇంటర్నెట్ సౌకర్యాన్ని కూడా కల్పించాలని జిల్లా విద్యాశాఖ అధికారిని ఆదేశించారు. పాల్వంచ కేజీబీవీని ఒక మోడల్ కేజీబీవీ గా అభివృద్ధి పరిచి రాష్ట్రంలోని ఉన్నత స్థాయిలో నిలబెట్టడానికి అందరూ కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి ఎం. వెంకటేశ్వరచారి, జిల్లా అకాడమిక్ మోనిటరింగ్ అధికారి ఏ. నాగరాజు శేఖర్, కమ్యూనిటీ మొబిలైజేషన్ అధికారి ఎస్ కే సైదులు, బాలిక విద్య కోఆర్డినేటర్ జె. అన్నామని, విద్యాసాక్ ఇంజనీరింగ్ అధికారులు, పాల్వంచ తాసిల్దార్ పాల్గొన్నారు.

# దేశ ప్రజల మనుగడకు కమ్యూనిస్టులే దిక్సూచి

**- ప్రజా ఉద్యమానికి నా జీవితం అంకితం**

**- కొత్తగూడెం గొంతుకనవుతా**

**- స్థానిక సంస్థల ఎన్నికల్లో సత్తా చాటుదాం**

**- ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు - పట్టణంలో భారీ ర్యాలీ ఎరుపెక్కిన గూడెం వీధులు**





*కొత్తగూడెం, జూలై 24 - ప్రభాతవార్త:* దేశప్రజల మనుగడుకు కమ్యూనిస్టులే దిక్సూచి అని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, ఎంఎల్ఏ కూనంనేని సాంబశివరావు అన్నారు. గురువారం స్థానిక పద్మశాలి భవన్లో కొత్తగూడెం పట్టణ 27 మహాసభ ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సూపర్ బజార్ సెంటర్ నుండి భజనమందిర్ వరకు ఐదువేల మందితో భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో మహిళలు నృత్యాలతో అలరించారు. పట్టణంలోని అన్ని కార్మిక వర్గాల ప్రజలు భారీ సంఖ్యలో తరలివచ్చారు. దీంతో కొత్తగూడెం వీధులన్నీ ఎర్రజెండాలతో రెపరెపలాడాయి. సభా ప్రాంగణం వద్ద అరుణ పతాకాన్ని కూనంనేని ఆవిష్కరించిన అనంతరం అమరులకు నివాళ్లర్పించారు. మునిగడప వెంకటేశ్వర్లు, కంచర్ల జమలయ్య అధ్యక్షతన జరిగిన సభలో కూనంనేని మాట్లాడుతూ... ఈ ప్రాంతంతో 45 ఏళ్ల అనుబంధం ఉందని, ఈ సుదీర్ఘ రాజకీయప్రస్థానంలో అనేక ఆటుపోట్లు చవిచూసి ప్రాణాలకు తెగించి పోరాటాలు నిర్వహించినట్లు తెలిపారు. కమ్యూనిస్టు ఐఖ్యబలంతో అనేక కాలనీలను నిర్మించామని, ఇప్పుడు ఆ కాలనీల్లో ప్రజలు సుఖ సంతోషాలతో జీవనం సాగిస్తున్నారని చెప్పారు. ఈ ప్రాంత ప్రజలకు నా పై ఉన్న ప్రేమానురాగాలకు కట్టుబడి ఉంటాని, తనపై నమ్మకంతో ఎంఎల్ఎస్ఐగా రెండు పర్యాయాలు గెలిపించిన ప్రజల రుణం తీర్చుకుంటానన్నారు. కేంద్రంలోని నరేంద్రమోడి సర్కార్ కార్మిక వ్యతిరేక విధానాలు అనుసరిస్తోందని, వాటిని తప్పికొట్టాలన్నారు. మోడిపాలకు వ్యతిరేకంగా ఈనెల 9న ఇచ్చి నసమ్మె పిలుపు దేశ చరిత్రలోనే సువర్ణాక్షరాలతో లిఖించబడే అంశమని, వేలాది మంది కార్మికులు రోడ్లపైకి వచ్చి నిరస నతెలిపారని చెప్పారు. ఓట్ల రాజకీయాలు చేస్తూ బెదిరింపులకు పాల్పడుతున్నారని, ప్రశ్నించేవారిని జైళ్లలో పెడుతూ ఇడి, సిబిసిఐడి పేరిట దెబ్బతీసేందుకు కుట్రలు జరుగుతున్నాయని మండిపడ్డారు. గత ఎన్నికల్లో అతితక్కువ శాతం ఓట్లు వచ్చిన వారే పాలిస్తున్నారని, ఎన్నికల్లో దామాషా పద్ధతిలో ఓట్లను లెక్కించి దాని ప్రకారమే పదవులు ఇవ్వాలన్నారు. కొత్తగూడెం పూర్తిగా పారిశ్రామిక ప్రాంతమని, ఇక్కడి అనేక మంది కార్మికులు జీవనం సాగిస్తుంటారని, కార్మికుల శ్రేయస్సుకు కమ్యూనిస్టు పార్టీ కట్టుబడి ఉందని స్పష్టం చేశారు. నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తున్నామని, ఇప్పటికే దేశంలో ఎక్కడా లేని విధంగా కొత్తగూడెం కేంద్రంగా ఎర్త్ సైన్స్ యూనివర్సిటీ ఏర్పాటుకు మార్గం సుగుమమైందన్నారు. కాలనీలు, తండాలు, బస్తీల్లో మౌళిక సదుపాయల కల్పనకు కృషి చేస్తున్నామని, అందుకు పనులు కూడా సాగుతున్నాయన్నారు. పలు రకాల నిధులను తెప్పించి మారుమూల ప్రాంతాలను సైతం అభివృద్ధి చేస్తున్నామన్నారు. త్వరలో జరగబోయే కార్పోరేషన్ ఎన్నికల్లో సిపిఐ పార్టీని అగ్రభాగాన నిలిపి కొత్తగూడెంలో ఎర్రజెండాను మరోసారి ఎగురవేయాలని పిలుపునిచ్చారు. ఈ ప్రాంతాభివృద్ధికి ఎంతో మంది కమ్యూనిస్టు నాయకులు త్యాగాలు చేశారని, వారి త్యాగాలను స్మరించుకుంటూ ముందుకు సాగుదామన్నారు. సిపిఐ పోరాటాల ఫలితంగా 1 లక్ష 50 వేల ఎకరాలకు పోడు భూములకు పట్టాలొచ్చాయని, ఎంతో కాలంగా ఇళ్ల స్థలాల కోసం ఎదురు చూస్తున్న జర్నలిస్టుల కలను త్వరలో నెరవేరుస్తామని, ఇప్పటికే స్థల సమీకరణ జరిగినందున దానిని వీలైన పద్ధతిలో ఇచ్చేందుకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు. అనంతరం సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్కే సాబీర్ పాషా మాట్లాడుతూ... కమ్యూనిజానికి అంతంలేదని, ఎర్రజెండా నిత్యం ప్రజల మధ్యలోనే ఉంటుందన్నారు. వందేళ్ల కమ్యూనిస్టు ఉద్యమం చిరస్మరణీయంగా ఉందని, రాబోయే వందేళ్లపాటు పేదల పక్షానే పోరాటాలు చేస్తుందని చెప్పారు. స్థానిక ఎన్నికలసమరానికి ప్రతీ కమ్యూనిస్టు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమలో నాయకులు చంద్రగిరి శ్రీనివాసరావు, చలిగంటి శ్రీనివాసరావు, రమణమూర్తి, వంగా వెంకట్, లక్ష్మీ పతి, వీరస్వామి, కందుల భాస్కర్, గెద్దాడ నగేష్, కరీష రత్నకుమారి, గడ్డం రాజయ్య, లక్ష్మీ, భాగం మాధవరావు, దారా శ్రీనివాస్, మాజీ వార్డు కౌన్సిలర్లు ఈసఫ్, మాచర్ల శ్రీనివాస్, చారీ, విజయ్, మునిగడప పద్మ, ధర్మరాజు, నెరేళ్ల రమేష్, బత్తుల సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా కేటీఆర్ జన్మదిన వేడుకలు

*పాల్వంచ టౌన్, జూలై 24 - ప్రభాతవార్త:*




బి ఆర్ ఎస్ పట్టణ అధ్యక్షులు మంతపూరి రాజుగౌడ్ ఆధ్వర్యంలో కేటీఆర్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. పాల్వంచలోని గవర్నమెంట్ హాస్పిటల్ యందు కేక్ కట్ చేసి రోగులకు బేడ్స్, ఫ్రూట్స్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మంతపురి రాజు గౌడ్ మాట్లాడుతూ.... యువ నాయకులు, మాజీ మంత్రి కేటి రామారావు గారు యావత్ దేశం తెలంగాణ వైపు చూసే విధంగా ఐటీ రంగాన్ని మరియు తెలంగాణ అభివృద్ధికి ఎంతగానో కృషి చేసిన కేటీ రామారావు గారి జన్మదిన వేడుకలు జరుపుకుంటున్నందుకు చాలా సంతోషంగా ఉందన్నారు ఇలాంటి జన్మదిన వేడుకలు మారెన్న జరుపుకుంటు నవతరానికి మార్గదర్శిగా బంగారు తెలంగాణ దిక్సచి నిలవాలి మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాము అన్నారు... ఈ కార్యక్రమంలో కోఆపరేటివ్ సొసైటీ ఉప అధ్యక్షులు కాంపల్లి కనకేష్, మల్లెల రవిచంద్ర, సింధు తపస్వి, జూపల్లి దుర్గాప్రసాద్, దరిమెళ్ళ మురళీకృష్ణ, అఖిల్, రంజిత్, సురేష్ , రామారావు తదితరులు పాల్గొన్నారు.

## శనివారం దిశా సర్వసభ్య సమావేశం: జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్.

*కొత్తగూడెం, జూలై 24 - ప్రభాతవార్త:*



ఈ నెల 26వ తేదీ శనివారం మధ్యాహ్నం మూడు గంటలకు ఐ డి ఓ సి కార్యాలయం లో దిశా కమిటీ సమావేశం నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ ఒక ప్రకటనలో తెలిపారు. ఖమ్మం పార్లమెంటు సభ్యులు రామ సహాయం రఘురామరెడ్డి అధ్యక్షతన జరగనున్న ఈ సమావేశానికి కో చైర్మన్ మెహబూబాబాద్ పార్లమెంటు సభ్యులు పోరిక బలరాం నాయక్ , జడ్పీ చైర్మన్, శాసనమండలి, శాసనసభ్యులు, దిశా కమిటీ సభ్యులు, అన్ని శాఖల అధికారులు తదితరులు పాల్గొననున్నారని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ యొక్క సమావేశంలో అన్ని శాఖల అధికారులు తమ శాఖలలో చేపడుతున్న పనులపై నివేదికలతో సమావేశానికి హాజరు కావాలని అధికారులను ఆదేశించారు.

## సింగరేణి కాంట్రాక్ట్ కార్మికుల వేతనాలను పెంచాలి

**- కనీస వేతనం 26000 చెల్లించాలి**

**- కార్మిక శాఖ మంత్రికి వినతి పత్రం సమర్పించిన ఏఐటీయూసీ నాయకులు**

*కొత్తగూడెం, జూలై 24 - ప్రభాతవార్త:* తెలంగాణ రాష్ట్ర కార్మిక శాఖ మంత్రివర్యులు గడ్డం వివేక్ వెంకటస్వామికి వినతి పత్రం ఇచ్చి, కాంట్రాక్ట్ కార్మికుల సమస్యలపై సింగరేణి ఏఐటీయూసీ నాయకులు చర్చించారు. గురువారం నాడు హైదరాబాద్ సచివాలయంలో కార్మిక శాఖ మంత్రిని కలసి సింగరేణి కాంట్రాక్ట్ కార్మికుల వేతనాలు, ఈఎస్ఐ, ఉద్యోగ భద్రత తదితర సమస్యలపై చర్చించి వినతి పత్రం ఇచ్చిన ఏఐటియుసి నాయకులు. ఈ సందర్భంగా సింగరేణి అన్నీ విభాగాల కాంట్రాక్ట్ కార్మికులకు కనీస వేతనం 26000 లకు తగ్గకుండా నిర్ణయించి అమలు చేయాలి. కాంట్రాక్ట్ కార్మికులందరికీ ఈఎస్ఐ అమలు చేయాలి. కాంట్రాక్ట్ కార్మికులకు ఉద్యోగ భద్రత కల్పించాలి. స్థానిక నిరుద్యోగులకు, నిర్వాసితులకు సింగరేణి ప్రైవేట్ కంపెనీలలో ఉపాధి అవకాశాలు కల్పించాలి. హై పవర్ కమిటీ వేతనాలు అమలు చేయాలని తదితర సమస్యలపై వినతి పత్రం సమర్పించినారు. సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఎఐటియుసి అధ్యక్షులు కామ్రేడ్ వాసిరెడ్డి సీతారామయ్య, ప్రధాన కార్యదర్శి కే రాజకుమార్ ఆధ్వర్యంలో సింగరేణి కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్ ఐఎన్టీయూసీ ప్రతినిధులు ప్రధాన కార్యదర్శి ఎండి అక్బర్ ఆలీ, మడ్డి ఎల్లా గౌడ్, రాష్ట్ర నాయకులు యర్రగాని కృష్ణయ్య అఫ్రోజ్ ఖాన్, కె డబ్ల్యూ కృష్ణ ఫర్, కే ప్రభాకర్, జెట్టి మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

# అర్హులందరికీ ఇందిరమ్మ ఇండ్లు

**రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి**

**ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు మంజూరు పత్రాలను పంపిణీ**



ఖమ్మం బ్యూరో జూలై 24, ప్రభాత వార్త: అర్హులందరికీ ఇందిరమ్మ ఇండ్లు అందించనున్నట్లు రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖామాత్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. మంత్రివర్యులు గురువారం ఖమ్మం నగరపాలక సంస్థ పరిధిలోని 60 వ డివిజన్ రామన్నపేటలో రూ. 96 లక్షలతో, 59వ డివిజన్ దానవాయిగూడెం లో రూ. 100 లక్షలతో నిర్మించనున్న సిసి రోడ్, డ్రైయిన్ ల నిర్మాణ పనులకు శంఖుస్థాపన చేసి, కార్తికేయ ఫంక్షన్ లో 1, 59, 60 డివిజన్ల లబ్దిదారులకు ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ.. ప్రజల దీవెనలతో ఇందిరమ్మ ప్రభుత్వం వచ్చి ఒక్కటిన్నర సంవత్సరాలు అయిందని అన్నారు. ఇందిరమ్మ ప్రభుత్వం పేదల కోసం అనేక కార్యక్రమాలు చేపడుతోందని అన్నారు. 200 యూనిట్ల ఉచిత కరంట్, 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్, క్రొత్త రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇళ్లు, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, హాస్టల్ పిల్లలకు 40 శాతం మెస్, 200 శాతం కాస్మొటిక్ ఛార్జీల పెంపు, ఉగాది నుండి పేదోళ్ళు తినే సన్న బియ్యం రేషన్ కార్డు పేదలందరికి ఇవ్వడం, రేషన్ కార్డుల్లో కొత్త పేర్లు చేర్చడం, అర్హులైన వారికి పెన్షన్లు మంజూరు వంటివి అనేకం ఉన్నాయన్నారు. నగరపాలక సంస్థ పరిధిలోని ఈ మూడు డివిజన్లలో అత్యధికంగా నిరుపేదలు ఉన్నారన్నారు. అర్హులైన ప్రతి పేదవారికి నిస్వార్ధంగా, కమీషన్ ఒక్క రూపాయి లేకుండా పథకాలు అందజేస్తున్నామన్నారు. మూడు డివిజన్లలో ఇప్పటివరకు 19 కోట్ల తో రోడ్లు నిర్మాణం చేసుకున్నట్లు, ప్రస్తుతం మరో 2 కోట్లతో పనులు చేపట్టినట్లు, మరో 3 కోట్ల పనులు టెండర్ దశలో ఉన్నట్లు, మొత్తంగా 3 డివిజన్లలో 24 కోట్ల రూపాయలతో రోడ్ల నిర్మాణానికి ఖర్చు చేసినట్లు తెలిపారు. రాబోయే రోజుల్లో వంద శాతం రోడ్లు, డ్రైయిన్ల నిర్మాణం పూర్తి చేస్తామన్నారు. పేద ప్రజల చిరకాల కోరిక ఇందిరమ్మ ఇల్లు అందించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. మొదటి విడతలో నియోజకవర్గానికి 3500 ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేసుకున్నామని, త్వరలో రెండో విడత మంజూరు ఉంటుందని తెలిపారు. 1, 59, 60 డివిజన్ల పరిధిలో 150 మందికి ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాలను అందిస్తున్నట్లు, ఇండ్లు ఈ విడతలో రాని వారు నిరుత్సాహ పడవద్దని, అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వం ఇండ్లు ఇస్తుందని అన్నారు. ఇండ్ల మంజూరు అయిన వారు, వెంటనే నిర్మాణం చేపట్టాలని, పునాది పూర్తి చేస్తే ఒక లక్ష, స్లాబ్ వరకు ఒక లక్ష, స్లాబ్ వేస్తే 2 లక్షలు, గృహ ప్రవేశంవరకు ఒక లక్ష వెంట వెంటనే అందజేస్తామన్నారు. పావలా కూడా ఎవరికీ ఇవ్వకుండానే రాబోయే మూడు విడతల్లో మిగిలిన వారందరికీ కూడా ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయడం జరుగుతుందన్నారు. ఇచ్చిన ప్రతి హామీని ఇందిరమ్మ ప్రభుత్వం నెరవేరుస్తుందని మంత్రి అన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర నీటిపారుదల అభివృద్ధి సంస్థ చైర్మన్ మువ్వా విజయ్ బాబు మాట్లాడుతూ.. ఈ ప్రాంత ప్రజల పన్నులు, డబ్బు, ఈ ప్రాంత అభివృద్ధి కే ఇస్తున్నామన్నారు. అవసరమున్న ప్రతి చోట సిసి రోడ్ల నిర్మాణం పూర్తి చేస్తామన్నారు. ఇందిరమ్మ ఇండ్లు రాని వారు బాధపడవద్దని, అర్హులైన అందరికి అందజేస్తామని, పేద వారందరికీ న్యాయం చేస్తామని తెలిపారు. కార్యక్రమంలో ఖమ్మం నగరపాలక సంస్థ కమీషనర్ అభిషేక్ అగస్త్య మాట్లాడుతూ.. మంత్రివర్యుల మార్గదర్శకాల మేరకు పాలేరు నియోజకవర్గంలోని 3 డివిజన్లలో రూల్స్ ప్రకారం, న్యాయంగా ఇందిరమ్మ ఇండ్ల కేటాయింపు చేశామన్నారు. మంజూరు పత్రాలు పొందిన వారు వెంటనే పనులు ప్రారంభించాలన్నారు. ఇందిరమ్మ ఇండ్లు నిరంతర ప్రక్రియ అని, మొదటి విడతలో రాని వారికి, తదుపరి విడతల్లో వస్తాయని, ఎవ్వరు ఆందోళన చెందకుండా సహకరించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం ఆర్డీవో నర్సింహారావు, పాలేరు నియోజకవర్గ ప్రత్యేక అధికారి రమేష్, హౌజింగ్ పిడి భూక్యా శ్రీనివాస్, మునిసిపల్ ఇ ఇ కృష్ణ లాల్, పబ్లిక్ హెల్త్ ఇఇ రంజిత్, ఆర్ అండ్ బి ఇఇ పవార్, స్థానిక కార్పొరేటర్లు, ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

## నిర్దిష్ట గడువు లోగా డైట్ కళాశాల

# భవన నిర్మాణ పనులు పూర్తి చేయాలి

**విద్యా శాఖ కార్యదర్శి డాక్టర్ యోగితా రాణాడైట్ కళాశాల భవన నిర్మాణ పనులను అదనపు కలెక్టర్ రెగ్యులర్ గా మానిటర్ చేయాలి**

**విద్యా శాఖ కార్యదర్శి యోగితా రాణా**



ఖమ్మం విద్యా విభాగం జూలై 24, ప్రభాత వార్త : నిర్దిష్ట గడువులోగా డైట్ కళాశాల భవన నిర్మాణ, ఆధునికీకరణ అదనపు సదుపాయాల పనులు పూర్తి చేయాలని విద్యా శాఖ కార్యదర్శి డాక్టర్ యోగితా రాణా సంబంధిత అధికారులను ఆదేశించారు. విద్యా శాఖ కార్యదర్శి డాక్టర్ యోగితా రాణా విద్యా శాఖ సంచాలకులు డాక్టర్ ఈ. నవీన్ నికోలస్, అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ లతో కలిసి గురువారం ఖమ్మం డైట్ కళాశాల అడ్మినిస్ట్రేటివ్ భవన నిర్మాణ, ఆధునీకరణ అదనపు సదుపాయాల పనులను పరిశీలించారు. విద్యా శాఖ కార్యదర్శి డాక్టర్ యోగితా రాణా మాట్లాడుతూ.. డైట్ కళాశాల అడ్మినిస్ట్రేటివ్ భవన నిర్మాణ పనులు, ఆధునీకరణ పనులు సకాలంలో పూర్తి చేయాలని, ప్రస్తుతం చేసే పనులు చాలా కాలం వరకు ఉపయోగపడేలా ఉండాలని అన్నారు. డైట్ కళాశాల అడ్మినిస్ట్రేటివ్ భవన నిర్మాణం, ఆధునీకరణ పనుల పెండింగ్ బిల్లులు త్వరగా చెల్లింపులు పూర్తి చేయాలని అన్నారు. పనులలో నాణ్యతను పరిశీలించిన తర్వాతే పూర్తి స్థాయి బిల్లు పేమెంట్ జరుగుతుందని స్పష్టం చేశారు. అవసరమైన ఫర్నీచర్ ఏర్పాటుకు ప్రతిపాదనలు తయారు చేయాలని అన్నారు. నిర్మాణ పనులను రెండు నెలల్లో పూర్తి చేసి ప్రారంభించేలా సిద్ధం చేయాలని అన్నారు. డైట్ కళాశాల పనులను అదనపు కలెక్టర్ రెగ్యులర్ గా మానిటర్ చేయాలని విద్యా శాఖ కార్యదర్శి సూచించారు. ప్లాస్టరింగ్ పనులు ప్రాధాన్యతతో పూర్తి చేయాలని అన్నారు. డైట్ కళాశాల పనులను పర్యవేక్షి ంచే ఇంజనీరింగ్ అధికారులకు ఫీల్డ్ లెవల్ లో బయోమెట్రిక్ పెట్టాలని, ఇంజనీరింగ్ అధికారులు అదనపు కలెక్టర్ కు రిపోర్ట్ చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ డైరెక్టర్ రాజీవ్, ఆర్.జె.డి. సత్యనారాయణ రెడ్డి, జెడిఎస్ మదన్ మోహన్, సమగ్ర శిక్ష జెడి వెంకట నర్సమ్మ, కెజిబివి రాష్ట్ర కో ఆర్డినేటర్ డాక్టర్ హెచ్. హరీష్, మోడల్ స్కూల్స్ రాష్ట్ర ఏ.ఎం.ఓ. బిడిఆర్ఎస్ మంజరి, సి.ఎస్.ఎఫ్. అసోసియేట్ డైరెక్టర్ జి.సురేష్, పి జామ్ కో ఫౌండర్ ప్రాంజలి పాఠక్, స్టేట్ జిసిడిఓ. శిరీష, ఈడబ్ల్యుఐడిసి షఫీమియా, జిల్లా విద్యా శాఖ అధికారి సత్యనారాయణ, ప్లానింగ్ కో ఆర్డినేటర్ రామకృష్ణ, సీఎంఓ రాజశేఖర్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.






## ప్రజల ఆదరభిమానాలు మరువలేనివి

**బిజెపి ఖమ్మం పార్లమెంటు అభ్యర్థితాండ్ర వినోద రావు**

ఖమ్మం జూలై 24, ప్రభాత వార్త:



ఖమ్మం జిల్లా ప్రజల ఆదరభిమానాలు మరువ లేనివని, ఎన్నికల సమయంలో తనపై చూపిన ప్రేమ అభిమానాలు ఎప్పటికి గుర్తుండి పోతాయని తన బర్త్ డే సందర్భంగా బిజెపి ఖమ్మం పార్లమెంటు అభ్యర్థితాండ్ర వినోద రావు అన్నారు. ఖమ్మంలో గురువారం తాండ్ర వినోదరావు జన్మదిన వేడుకలను అభిమానులు కార్యకర్తల మధ్య కేక్ కటింగ్ చేసి అట్టహాసంగా వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ వినోద్ రావు ప్రజాసేవలో ఉంటూ ఆయురారోగ్యాలతో ఇంకా మరెన్నో జన్మదిన వేడుకలు జరుపుకొని, జిల్లా ప్రజలతో మరింత సత్సంబంధాలు కొనసాగించాలని కోరారు. ఈ సందర్భంగా తాండ్ర వినోద్ రావు మాట్లాడుతూ.. ఇలా అభిమానులు కార్యకర్తల మధ్య తన జన్మదిన వేడుకలు జరుపుకోవడం చాలా ఆనందంగా ఉందన్నారు. ప్రజా సమస్యల విషయంలో పార్టీ అండతో జిల్లా సమస్యలపై ఎప్పటికీ మీతోనే ఉద్యమిస్తానన్నారు. ఈ కార్యక్రమంలో కిసాన్ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు కొండపల్లి శ్రీధర్ రెడ్డి, మాజీ జిల్లా అధ్యక్షుడు భూపాలపల్లి జిల్లా బిజెపి ఇన్చార్జి గల్లా సత్యనారాయణ ,సీనియర్ నాయకులు గెంటెల విద్యాసాగర్, విజయ రెడ్డి, టూ టౌన్ అధ్యక్షులు వెంకట నారాయణ యాదవ్, చావా కిరణ్,శ్యామ్ రాథోడ్, దుద్దుకూరి వెంకటేశ్వర్లు, మండదపు ప్రభాకర్, ఏలూరు నాగేశ్వర రావు, మేక సంతోష్ , వేణుగోపాల్ రెడ్డి, నూతక్కి నరసింహారావు, కొప్పూరి నాగేశ్వర రావు, గుండా శ్రీనివాస్, మల్లారెడ్డి, అచటి కోటేశ్వర రావు స్వర్ణకార్, వాళ్ళలా రమేష్, మరియు అన్ని మండల అధ్యక్షులు, జిల్లా నాయకులు తదితరులు పాల్గొన్నారు. అంతకు ముందు నగరంలో రోటరీ నగర్ నుండి గట్టయ్య సెంటర్లోని ఫంక్షన్ హాల్ వరకు భారీ ర్యాలీ నిర్వహించే రహదారుల వెంట టపాసులు పేలుస్తూ సంబరాలతో గడిపారు.

## మున్నేటి వరద ప్రవాహాన్ని పరిశీలించిన మున్సిపల్ కమిషనర్

ఖమ్మం కార్పొరేషన్ జూలై 24 ప్రభాత వార్త: ఖమ్మం నగర పాలక సంస్థ పరిధిలోని మున్నేటి వరద ప్రవాహాన్ని మున్సిపల్ కమిషనర్ అభిషేక్ అగస్త్య బుధవారం పరిశీలించారు. ఖమ్మం జిల్లాతో పాటు మున్నేరు ఎగువ ప్రాంతాల్లో భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో మున్నేరు ఉధృతంగా ప్రవహిస్తోంది మరో రెండు రోజులపాటు భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరించిన నేపథ్యంలో మున్సిపల్ అధికారులు అందరూ అప్రమత్తంగా ఉండాలని మున్సిపల్ అధికారులను కమిషనర్ ఆదేశించారు.



# ప్రజాప్రభుత్వంలో మహిళలకు పెద్దపీట

**- అద్భుతమైన పథకం మహాలక్ష్మీ**

**- మణుగూరు ఆర్టీసీడిపో సంబరాల్లో ఎమ్మెల్యే పాయం**

**మణుగూరు, ప్రభాతవార్త, జూలై 24 :**

ప్రజాప్రభుత్వం మహిళలకు పెద్దపీట వేసిందని పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు అన్నారు. ఆయన గురువారం మణుగూరు ఆర్టీసీ డిపో నందు నిర్వహించిన సంబరాల్లో పాల్గొని మాట్లాడారు. రాష్ట్రప్రభుత్వం మహాలక్ష్మి పథకంలో రూ.200కోట్లు మహిళలు ఉచితప్రయాణాలు చేసిన సందర్భంగా ఇందిరమ్మ ప్రభుత్వం చేపట్టిన అద్భుతమైన పథకం మహాలక్ష్మి పథకం అన్నారు. మహాలక్ష్మి పథకానికి ముందు 45లక్షల మంది ప్రయాణం చేస్తే ఇప్పుడు 65లక్షల మంది ప్రయాణం చేస్తున్నారన్నారు. రాష్ట్రప్రభుత్వం ఉచిత ప్రయాణాల ద్వారా చెల్లించిన ఆదాయంతో ఆర్టీసీ 2400కొత్తబస్సులు కొనుగోలుచేసిందన్నారు. మహాలక్ష్మి పథకంతో మహిళా సాధికారత లభించిందన్నారు. మహాలక్ష్మి పథకంతో ఆర్టీసి రూ.6680కోట్లు ఆర్జించిందన్నారు. ఇప్పుడు ఆర్టీసీ నష్టాల నుంచి లాభాలకు వచ్చిందన్నారు. ప్రత్యేకంగా ఆర్టీసీ డ్రైవర్లు, కండక్టర్లకు అభినందనలు తెలిపారు. ఆర్టీసీ బస్సులో ప్రయాణం చేసిన మహిళలకు సన్మానం చేసి బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆర్టీసీ డీఎం శ్యాంసుందర్, డీడబ్ల్యూవో లెనినా, తహశీల్దార్ అద్దంకి నరేష్, ఎంపీడీవో టి.శ్రీనివాసరావు, మున్సిపల్ కమిషనర్ ప్రసాద్, సీడీపీవో జయలక్ష్మి, మండల కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షులు పీర్నాకి నవీన్, శివసైదులు, తరుణ్‌రెడ్డి, సౌజన్య, సతీష్, కూచిపూడి బాబు తదితరులు పాల్గొన్నారు.





# స్ట్రక్చర్ సమావేశం

**మణుగూరు, ప్రభాతవార్త, జూలై 24 :**

సింగరేణి సంస్థ మణుగూరు ఏరియా సమస్యలపై ఏరియా గుర్తింపు సంఘం ఏఐటీయూసీతో గురువారం స్థానిక జీఎం కార్యాలయంలోని కాన్ఫిరెన్స్‌హాలు నందు స్ట్రక్చర్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఏరియా జీఎం దుర్గం రామచందర్ సమస్యలపై గుర్తింపు సంఘం ప్రతినిధులతో సమీక్షించి అనేక అంశాలపై ప్రత్యేకంగా చర్చించారు. ఈ సమావేశంలో ఏరియా ఎస్వోటూ జీఎం బి.శ్రీనివాసాచారి, పీవోలు లక్ష్మీపతిగౌడ్, కె.చంద్రశేఖర్, ఏజీఎం సీతారాంబాబు, డీజీఎంలు ఎస్.రమేష్, మదన్‌నాయక్, శివప్రసాద్, డీవైసీఎంవో జ్యోతిర్మయి, గుర్తింపు సంఘం నేతలు వై.రాంగోపాల్, మేకల ఈశ్వర్‌రావు, పుల్లారావు, ఏరియా అధికారులు మధుసూదన్, మధుబాబు, కె.శ్రీనివాస్, ప్రవీణ్, రామేశ్వరరావు, శ్రీకర్‌తేజ తదితరులు పాల్గొన్నారు.



# పిఆర్సి నివేదిక ప్రకారం వేతనం చెల్లించాలి

**- టియుసిఐ జిల్లా అధ్యక్షులు మధుసూదన్ రెడ్డి**

**పినపాక, ప్రభాతవార్త, జూలై 24:**

కేజీబీవీ లో పనిచేసే నాన్ టీచింగ్ వర్కర్లకు పిఆర్సి నివేదిక ప్రకారం బేసిక్ వేతనం చెల్లించాలని టియుసిఐ జిల్లా అధ్యక్షులు ఆర్. మధుసూదన్ రెడ్డి రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.జులై 31 న జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు జరుగనున్న ధర్నాను జయప్రదం చేయాలని కార్మికులను ఆయన కోరారు.మండల పరిధిలోని కేజీబీవీ నాన్ టీచింగ్ వర్కర్ల సమావేశంలో గురువారం ఆయన పాల్గొని మాట్లాడుతూ రోజు రోజుకు నిత్యవసర సరుకుల ధరలు పెరుగుతున్నప్పటికీ, పెరుగుతున్న ధరలకు అనుగుణంగా కేజీబీవీ నాన్ టీచింగ్ వర్కర్ల వేతనాలు పెంచడం లేదన్నారు. వేతనాలు పెంచకపోవడం వలన చాలీ,చాలని వేతనాలతో కుటుంబ పోషణ భారమై వారు ఆర్థికంగా ఇబ్బంది పడుతున్నారన్నారు. వెంటనే జీవోలు సవరించి కార్మికుల వేతనాలు పెంచవలసిన ప్రభుత్వాలు వారి వేతనాల పెంపుదల పట్ల నిర్లక్ష్యం వహిస్తూ,కార్మికులపై పనిభారం పెంచే చర్యలు మాత్రం వేగంగా తీసుకుంటుందన్నారు.ప్రభుత్వం కార్మికులపై పని భారం పెంచే 282 జీవోను తీసుకువచ్చింది అన్నారు.పి ఆర్ సి నివేదిక ప్రకారం కేజీబీవీ నాన్ టీచింగ్ వర్కర్లకు బేసిక్ వేతనాన్ని వెంటనే చెల్లించాలని, కార్మికులపై పని భారం పెంచే 282 జీవోను రద్దు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అన్ని రంగాల కార్మికుల వేతనాలు పెంచాలని,కార్మిక వ్యతిరేక చర్యలు మానుకోవాలని, కార్మికుల సమస్యలు పరిష్కరించాలని జులై 31న కలెక్టర్ కార్యాలయం ముందు జరిగే ధర్నాను జయప్రదం చేయాలని కార్మికులను కోరారు. సమావేశంలో విజయలక్ష్మి, నాగమణి,సుజాత, సారమ్మ,పద్మ,జి. పద్మ,చిట్టెమ్మ, నవిత,సునీత తదితరులు పాల్గొన్నారు.



# అమరవీరుల స్మారకజ్యోతి యాత్ర

**మణుగూరు, ప్రభాతవార్త, జూలై 24 :**

ఈనెల 26, 27 తేదీల్లో అశ్వారావుపేటలో జరగనున్న సీపీఐ జిల్లా మహాసభల్లో భాగంగా మణుగూరు నుంచి అమరవీరుల స్మారకజ్యోతి యాత్రను స్థానిక సీపీఐ కార్యాలయం నుంచి ఏఐవైఎఫ్, ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో గురువారం ప్రారంభించారు. మణుగూరు నుంచి ర్యాలీగా అమరవీరులకు జోహార్లు అంటూ జోహార్లు అర్పిస్తూ జిల్లా మహాసభలను జయప్రదం చేయాలని నినాదాలు చేస్తూ అశ్వారావుపేటకు ర్యాలీగా బయల్దేరి వెళ్లారు. ఈ కార్యక్రమంలో పినపాక నియోజకవర్గ కార్యదర్శి సరెడ్డి పుల్లారెడ్డి, ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షులు హరీష్, పవన్‌సాయి, నాగేందర్, మున్నా లక్ష్మికుమారి, జంగం మోహన్‌రావు, జక్కుల రాజబాబు, దుర్గ్యాల సుధాకర్, జీవీ, రాయల భిక్షం, సర్వర్, సొండె కుటుంబరావు, నిర్మల, యదారి రమేష్, సీతారాములు, రాములు, రమేష్, రవి, సతీష్, సంపత్, లక్ష్మయ్య, సత్యనారాయణ, వెంకటేశ్వర్లు, సుజాత, సమ్మక్క తదితరులు పాల్గొన్నారు.



# ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో గెస్ట్‌లెక్చరర్లకు ధరఖాస్తుల ఆహ్వానం

**- ప్రిన్సిపాల్ కెప్టెన్ దొడ్డి భద్రయ్య**

**మణుగూరు, ప్రభాతవార్త, జూలై 24 :**

మణుగూరు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో గెస్ట్ ఫ్యాకల్టీగా విధులు నిర్వహించేందుకు అర్హులు, అనుభవజ్ఞులైన అభ్యర్థుల నుంచి ధరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపాల్ కెప్టెన్ దొడ్డి భద్రయ్య గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆసక్తిగల అభ్యర్థులు తమ పూర్తి వివరాలతో కూడిన ధరఖాస్తులను ఈ నెల 26 సాయంత్రం 4గంటలలోపు కళాశాల ఆఫీసు నందు సమర్పించాలని, ఇంగ్లీషు-2, తెలుగు-1, కంప్యూటర్ సైన్స్ అండ్ అప్లికేషన్స్-2, అర్థశాస్త్రం-1, రాజనీతిశాస్త్రం-1 లో ఖాళీలు ఉన్నాయని ఆయన తెలిపారు. సంబంధిత సబ్జెక్టుల్లో కనీసం 55శాతం మార్కులతో పోస్టుగ్రాడ్యుయేషన్ పూర్తిచేసి ఉండాలని, ఎస్సీ, ఎస్టీ అభ్యర్థులకు కనీస అర్హత 50శాతం మార్కులు ఉండాలని, పీహెచ్‌డీ, నెట్, సెట్ ఉత్తీర్ణులైన అభ్యర్థులకు ప్రాధాన్యత ఇవ్వబడుతుందని, ఈ నెల 28న అభ్యర్థులు తమ ఒరిజినల్ సర్టిఫికెట్లతో శ్రీరామచంద్ర ప్రభుత్వ డిగ్రీ కళాశాల కొత్తగూడెం నందు జరుగు ఇంటర్వ్యూలకు హాజరుకావాలని, బోధనా అనుభవం ఉన్న అభ్యర్థులు తప్పనిసరిగా సర్వీసు సర్టిఫికెట్లు సమర్పించాలని, పూర్తి వివరాల కోసం కళాశాల ఆఫీసులో సంప్రదించాలని ఆయన ప్రకటనలో తెలిపారు.




# ఘనంగా కేటీఆర్ జన్మదిన వేడుకలు

**మణుగూరు, ప్రభాతవార్త, జూలై 24 :**



మణుగూరు బీఆర్ఎస్‌పార్టీ కార్యాలయంలో మాజీ మంత్రి, బీఆర్ఎస్‌పార్టీ రాష్ట్ర వర్కింగ్‌ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు జన్మదిన వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు. మండల పార్టీ అధ్యక్షులు కుర్రి నాగేశ్వరరావు బర్త్‌డే కేక్ కట్‌చేసి కార్యకర్తలకు అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ పోశం నర్సింహారావు, ముత్యం బాబు, అడపా అప్పారావు, యాదగిరిగౌడ్, ఆవుల నర్సింహారావు, ముద్దంగుల కృష్ణ, ఎడవెల్లి వెంకటయ్య, కత్తి రాము, అక్కి నర్సింహారావు, వేర్పుల సురేష్, బోశెట్టి రవి, పాకాల రమాదేవి, గుర్రం సృజన్, ప్రభుదాస్, మేకల రవి తదితరులు పాల్గొన్నారు.

**- టీబీజీకేఎస్ ఆధ్వర్యంలో**

సింగరేణి సంస్థ మణుగూరు ఏరియా పీవీకాలనీ టీబీజీకేఎస్ కార్యాలయంలో మాజీమంత్రి, బీఆర్ఎస్‌పార్టీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీ.రామారావు జన్మదిన వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు. ఏరియా టీబీజీకేఎస్ వైస్‌ప్రెసిడెంట్ నాగెల్లి వెంకటేశ్వర్లు కేక్ కట్‌చేసి కార్యకర్తలకు అందజేశారు. అనంతరం ఏరియా ఆస్పత్రిలో రోగులకు పండ్లు, బ్రెడ్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఇజ్రాయిల్, పవన్‌కుమార్, మునిగెల నాగేశ్వరరావు, వినయ్‌కుమార్, మస్తాన్, రమేష్, రవిబాబు, ఎల్లయ్య, శంకరయ్య, నరేష్, సురేష్, గూగులోత్ రమేష్, రేవన్, సంపత్‌కుమార్, పూర్ణచందర్‌రావు, రాజేందర్, మహేందర్, మధుకర్, తిరుపతి, శ్రీనివాస్, సమర్పన్, ఆయూబ్, పాష పాల్గొన్నారు.

# అమరవీరుల స్మారకయాత్ర

**- సిపిఐ జిల్లా మహాసభలను విజయవంతం చేయండి**

**అశ్వాపురం(ప్రభాతవార్త) :**

అశ్వారావుపేటలో ఈనెల 26 27వ తేదీలలో జరిగే భారత కమ్యూనిస్టు పార్టీ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మూడవ మహాసభలను జయప్రదం చేయాలని మణుగూరు నుండి అశ్వారావుపేటకు ప్రారంభమైన అమరవీరుల స్మారక యాత్ర అశ్వాపురం చేరుకొని ప్రధాన వీధులలో ప్రదర్శన చేసుకుంటూ అశ్వాపురం మొండికుంట మీదుగా అమరవీరుల స్మారక జ్యోతి యాత్ర కొనసాగించుకుంటూ హెవీ వాటర్ ప్లాంట్ గౌతమ్ నగర్ కాలనీ దగ్గర, ఏఐటియూసీ నాయకులు బర్ల ప్రసాద్ స్మారక స్థూపానికి, మొండికుంటలో కల్లూరు సత్యం పెండ్యాల రాములు,రాయల సర్వయ్య, స్మారక స్థూపాలకు సిపిఐ మండలం సహాయ కార్యదర్శి మేలపుర సురేందర్ రెడ్డి, పూలమాలవేసి ఘన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షులు ఉమ్మగాని హరీష్ ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి ఈనపల్లి పవన్ సాయి,ఉపాధ్యక్షులు అక్కినపల్లి నాగేంద్రబాబు ఏఐటీయూసీ మండల అధ్యక్షులు రాయపూడి రాజేష్, సిపిఐ మండలం సహాయ కార్యదర్శులు, చలికాని శ్రీనివాస్,ఏవైఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శులు సయ్యద్ జాకీర్,రెడ్డిబోయిన వెంకన్న,రాజ్ కమల్, తదితరులు పాల్గొన్నారు.



# హమాలీ కార్మికుల సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వం కృషి చేయాలి

ఇల్లందు, అర్బన్,జులై 24, ప్రభాతవార్త : హమాలీ కార్మికులు ఎదుర్కొంటున్నటువంటి సమస్యలను పరిష్కరించాలని ట్రేడ్ యూనియన్ సెంటర్ ఆఫ్ ఇండియా,టియుసిఐ రాష్ట్ర నాయకత్వం ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది. 11 రోజులుగా జరుగుతున్నటువంటి మహాసభల పిలుపులో భాగంగా కార్మికులకు కనీస వేతనం 26 వేలు ఇవ్వాలని, 282 జీవోని రద్దు చేయాలని, కనీస పెన్షన్ తొమ్మిది వేల రూపాయలు ఇవ్వాలని తదితర డిమాండ్లతో ఈ నెల 31న భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ గారి కార్యాలయం ముందు జరిగే ధర్నాను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. సందర్భంగా యూనియన్, టి యు సి ఈ సమావేశంలో హమాలీ యూనియన్ సెక్రటరీ బోళ్ల సీతారాములు పాల్గొని మాట్లాడుతూ, హమాలీలకు సమగ్రమైన వేతన చట్టం చేయాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం హమాలి కార్మికుల సేవలను గుర్తించాలని కోరారు. ఏండ్ల తరబడి గిరిజన కార్పొరేషన్ లో (జిసిసి) పనిచేస్తున్న హమాలీలకు కనీస వేతనంగానీ సామాజిక భద్రత పిఎఫ్ ఈఎస్ఐ సౌకర్యం లేదు, ప్రభుత్వ రంగ సంస్థలో పనిచేస్తున్న కార్మికులకి కనీస వేతనం చట్టబద్ధ హక్కులు కల్పించాలని డిమాండ్ చేశారు.ఈ



డిమాండ్ల సాధన కొరకు ఈనెల 26న జిసిసి కార్యాలయం ముందు జరిగే ధర్నాను జయప్రదం చేయాలని హమాలీ కార్మికులకు పిలుపునిచ్చారు. అదేవిధంగా ఈ నెల 31న భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ గారి కార్యాలయం ముందు జరిగే ధర్నాను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో మోటం సంపత్ సందీప్ ఈసాల వెంకన్న చందర్ కంబాల బిక్షపతి, నాగేష్ పాల్గొన్నారు.

# కేటీఆర్ కు శుభాకాంక్షలు తెలిపిన హరిప్రియ.

.ఇల్లందు టౌన్, జులై 24, ప్రభాత వార్త:



హైదరాబాదులోని తెలంగాణ రాష్ట్ర భవన్ లో బిఆర్ఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్, ఎమ్మెల్యే, మాజీ మంత్రి కేటీఆర్ కు ఇల్లందు మాజీ ఎమ్మెల్యే బానోత్ హరిప్రియ గురువారం పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. భవిష్యత్తులో ప్రజా సమస్యల పరిష్కారం కోసం మరింత ఉత్సాహంగా కృషి చేసేందుకు, ఆయురారోగ్యాలు ఇవ్వాలని, ఎల్లవేళలా ఆ భగవంతుని ఆశీస్సులు ఉండాలని ఆకాంక్షి ంచారు. ఆమెతోపాటు పలువురు నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

# ఘనంగా కేటీఆర్ జన్మదిన వేడుకలు

ఇల్లందు అర్బన్,జులై 24 ప్రభాత వార్త :



కల్వకుంట్ల తారకరామారావు (కేటీఆర్) జన్మదిన వేడుకలను బిఆర్ఎ ఆధ్వర్యంలో గురువారం ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా ప్రభుత్వ వైద్యశాలలోని రోగులకు పాలు పండ్లు పంపిణీ చేశారు. అనంతరం పట్టణంలోని ఐతా కాంప్లెక్స్ నందు దిండిగాల రాజేందర్ ఆధ్వర్యంలో భారత రాష్ట్ర సమితి ఇల్లందు పట్టణ, మండల ముఖ్య నాయకులు కీలక నేతలతో కలిసి ఘనంగా పుట్టినరోజు వేడుకలను నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ,భారత రాష్ట్ర సమితి పార్టీ ఇల్లందు పట్టణ, మండల ముఖ్య నాయకులు ప్రజా ప్రతినిధులు మహిళా విభాగం యూత్ విభాగం కార్యకర్తలు అభిమానుల నడుమ కోలాహలంగా ఆటపాటలతో కేక్ కట్ చేసి కేటీఆర్ కి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసి హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకొని దిండిగాల రాజేందర్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని భవిష్యత్తులో భారత రాష్ట్ర సమితికి మరిన్ని సేవలు అందించి మరిన్ని పదవులు అధిరోహించాలని ఆకాంక్షి ంచారు.!!

# ఘనంగా కేటీఆర్ జన్మదిన వేడుకలు

## ప్రభుత్వ ఆసుపత్రిలో పండ్లు బ్రెడ్ పంపిణీ

గుండాల, జులై 24 ప్రభాతవార్త :



బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కలవకుంట్ల తారక రామారావు జన్మదినాన్ని మండల కేంద్రంలో గురువారం బిఆర్ఎస్ పార్టీ నాయకులు నిర్వహించారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు ఆదేశాల మేరకు గుండాల మండల బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో కేటీఆర్ పుట్టినరోజు సందర్భంగా ప్రభుత్వ హాస్పిటల్ లో పండ్లు, బ్రెడ్ ప్యాకెట్స్ పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో రైతు సమన్వయ సమితి మండల అధ్యక్షులు మోకాళ్ళ వీరస్వామి, మండల యువజన అధ్యక్షులు సయ్యద్ అజ్జు, ఎస్టీ సెల్ నాయకులు పొంబోయిన సుధాకర్, మండల అధికార ప్రతినిధి డాక్టర్ రాము, గడ్డం వీరన్న, గంగాధరి ప్రమోద్, ననప రవి, బొమ్మెర్ల పద్మారావు, బొమ్మెర్ల సతీష్, మోకాళ్ళ అనిల్, కుంజ సుధాకర్, వాగబోయిన బాటయ్య, బొమ్మెర్ల శ్రీకాంత్, రామటెంకి అనిల్, గుండాల మండలం సోషల్ మీడియా అధ్యక్షులు మోకాళ్ళ పవన్ కళ్యాణ్ దొర తదితరులు పాల్గొన్నారు

# పెండింగ్ లో వున్నా ఉపాధ్యాయ, విద్యా రంగ సమస్యలను పరిష్కరించాలి

ఇల్లందు,అర్బన్, జులై 24, ప్రభాతవార్త : గత కొన్ని వేలుగా పెండింగ్లో ఉన్న ఉపాధ్యాయ విద్యారంగ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ గురువారం ఉపాధ్యాయ సంఘం నాయకులు తాసిల్దార్ కి వినతి పత్రం అందజేశారు.పోరాట కార్యక్రమంలో భాగంగా ఈరోజు మొదటి దశ కార్యక్రమంలో యు ఎస్ పి సి ఇల్లందు మండల కమిటీ ఆధ్వర్యంలో తాసిల్దార్ కార్యాలయము నందు డిప్యూటీ తాసిల్దార్ నిరసన తెలిపి పెండింగ్ సమస్యలు అన్నిటిని వెంటనే పరిష్కరించాలని కోరుతూ డిప్యూటీతాసిల్దార్ గారికి మెమోరడం ఇవ్వడం జరిగింది ఈ నిరసన కార్యక్రమం లో ఈఎస్పిసి జిల్లా నాయకులు గుగులోత్ భాగ్య రావుగారు మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రభుత్వం మారి 2 సంవత్సరాలు కావస్తున్న ఉద్యోగ ఉపాధ్యాయుల పిఆర్సి ఇవ్వకుండా జాప్యం చేస్తున్నారని పిఆర్సి నివేదికను వెలువరించి వెంటనే జులై 2023 నుండి పిఆర్సి ప్రకటించాలి ఉపాధ్యాయుల పదోన్నతులు బదిలీలు షెడ్యూలు ప్రకటించాలి. అన్ని రకాల పెండింగ్ బిల్లులను వెంటనే విడుదల చేయాలి.5571 పిఎస్ హెచ్ఎం పోస్ట్ ప్రకటించాలి గిరిజన సంక్షేమ శాఖలో ఆశ్రమ ఉన్నత పాఠశాలలో పండిట్, పీఈటి పోస్టులను అప్గ్రేడ్ చేసి పదోన్నతి కల్పించాలని కన్వర్టెడ్ ఆశ్రమ పాఠశాలకు రెగ్యులర్ పోస్టులు మంజూరు చేయాలని డీఎస్సీ 2023 ఉపాధ్యాయుల పాత పెన్షన్ వర్తింప చేయాలి. జీవో నెంబర్ 25 ను సవరించాలని ప్రతి ప్రైమరీ స్కూల్లో ఇద్దరు టీచర్లు 40 మంది పిల్లలు దాటితే ఐదుగురు టీచర్లు ఉండేలాగా పాఠశాలను



బలవబోధయం చేయాలి. పెండింగ్లో ఉన్న డి ఎ లను ప్రకటించాలని కేజీబీవీ ఉపాధ్యాయులకు సమ్మె కాలపు వేతనం ఇవ్వాలి బేసిక్ పే ప్రకటించాలి.మోడల్ స్కూల్ టీచర్స్ కు 010 హెడ్ కింద జీతాలు ఇవ్వాలి కులగణన సర్వేలో పాల్గొన్న ఉపాధ్యాయులకు రెమినేషన్ ఇవ్వాలి ఆగస్టు 1వ తేదీన భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టరేట్ ముందు ఆగస్టు 23న హైదరాబాదులో జరిగే నిరసన కార్యక్రమంలో ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు ఈ కార్యక్రమంలో టిపిటిఎఫ్ మండల అధ్యక్షులు బి వెంకట్రావ్ ,ప్రధాన కార్యదర్శి పి సర్వేశ్వరరావు , ఉపాధ్యక్షురాలు డిబికె పూర్ణిమ,, జయరాజు యుటిఎఫ్, టి పి టి ఎఫ్ బి శివ జిల్లా కౌన్సిలర్, డి ఈశ్వర్, జిల్లా కౌన్సిలర్, టిపిటిఎఫ్ ఉపాధ్యక్షులు బి రాజారత్నం టి పి టి ఎఫ్ , ఎల్ కిషన్ టి పి టి ఎఫ్ ఉపాధ్యక్షులు ఏ రాంబాబు, టీఎస్ యుటిఎఫ్ మండల అధ్యక్షులు, కే వెంకటేశ్వర్లు యుటిఎఫ్ పాల్గొన్నారు.

# నేడు గడప గడపకు ఎమ్మెల్యే.

.ఇల్లందు టౌన్, జులై 24, ప్రభాతవార్త:

పట్టణ పరిధిలో గడప గడపకు ఎమ్మెల్యే కార్యక్రమంలో భాగంగా ఒకటి నుండి 16 వార్డుల్లో ఎమ్మెల్యే కోరం కనకయ్య నేడు పర్యటించనున్నారని కాంగ్రెస్ పార్టీ నాయకులు మడుగు సాంబమూర్తి గురువారం ప్రకటనలో తెలిపారు. వార్డుల్లోని లబ్ధిదారులకు కొత్త రేషన్ కార్డులు, కళ్యాణ లక్ష్మి చెక్కులను ఎమ్మెల్యే అందించనున్నారన్నారు. ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, ఇందిరమ్మ కమిటీల సభ్యులు పెద్ద ఎత్తున తరలివచ్చి విజయవంతం చేయాలని కోరారు.

# ఉపాధ్యాయుల సమస్యలను వెంటనే పరిష్కరించాలి

యూఎస్పిసి గుండాల జులై 24 ప్రభాతవార్త : ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ ఆధ్వర్యంలో ఉపాధ్యాయ, విద్యారంగ సమస్యల తక్షణమే పరిష్కారం కోసం దశలవారి పోరాటాల్లో ఇచ్చిన పిలుపులో భాగంగా గురువారం మండల కేంద్రంలో ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ (యూఎస్పిసి) ఆధ్వర్యంలో తాసిల్దార్ సురేష్ కు పలు డిమాండ్స్ తో కూడిన మెమోరడం అందజేశారు. ఈ సందర్భంగా బాలస్వామి మాట్లాడుతూ విద్యా,ఉపాధ్యాయ రంగంలో ఏళ్ల తరబడి ఉన్న సమస్యలను ప్రభుత్వం సత్వరమే పరిష్కరించాలని జీవో నెంబర్ 25 ను సవరించాలని 60 మంది విద్యార్థులు దాటితేనే ముగ్గురు ఉపాధ్యాయులు అన్న నిబంధనను తక్షణమే ఉపసంహరించుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఉపాధ్యాయుల బదిలీలు ప్రమోషన్లు వెంటనే నిర్వహించాలని, సిపిఎస్ విధానాన్ని రద్దుచేసి ఓపిఎస్ విధానాన్ని పునరుద్ధరించాలని అన్నారు. రిటైర్ అయిన ఉపాధ్యాయుల బెనిఫిట్స్ వెంటనే చెల్లించాలని, పెండింగ్ లో ఉన్న డి ఏ లను సత్వరమే విడుదల చేయాలని పిఆర్సి రిపోర్టు తెప్పించుకొని అమలు చేయాలని అన్నారు. జీవో నెంబర్ 317 కారణంగా స్థానికత కోల్పోయిన ఉపాధ్యాయులకు స్థానికత ఇవ్వాలని, అన్ని రకాల పెండింగ్ బిల్లులను వెంటనే విడుదల చేయాలని అన్నారు. 30 డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో యుఎస్పిసి సంఘాల నాయకులు రూప్సింగ్ ,బి.మురహరి తదితరులు పాల్గొన్నారు.



# మండలంలో ఎమ్మెల్యే జారె సుడిగాలి పర్యటన

<u>అశ్వారావుపేట రూరల్, ప్రభాతవార్త:</u>
స్థానిక శాసనసభ్యులు జారే ఆదినారాయణ గురువారం అశ్వారావుపేట మండలంలోసుడిగాలి పర్యటన చేసి పలు అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారు. మండలంలోని పాతరెడ్డిగూడెం, తోగ్గూడెం, తిరుమలకుంట, ఉసిర్లగూడెం, కుడుములపాడు, నదిపాడు, నారాయణపురం, గాండ్లగూడెం, కన్నాయిగూడెం, కేశప్పగూడెం, ఊట్లపల్లి, దొంతికుంట, పేటమాలపల్లి, పేరాయిగూడెం, నారంవారిగూడెం గ్రామాలలో పర్యటించిన ఎమ్మెల్యే జారె సిసి రోడ్లకు,



పాఠశాలప్రహరీ గోడలకు శంకుస్థాపనలు చేశారు. అదే విధంగా నూతనంగా నిర్మించినపాఠశాలల భవనాలు, గ్రామ పంచాయతీ భవనాలను ప్రారంభించారు. గ్రామాల్లోఎమ్మెల్యే జారెకు ఘన



స్వాగతం లభించింది. ఈ కార్యక్రమంలో మండల అధికారులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## వర్షాకాలంలో సీజనల్ వ్యాధుల పట్ల జాగ్రత్తగా ఉండాలి



<u>తల్లాడ, జులై 24, ప్రభాతవార్త</u>
వర్షాకాలంలో సీజనల్ వ్యాధుల పట్ల జాగ్రత్తగా ఉండాలని తల్లాడ పిహెచ్‌సి వైద్యాధికారి డాక్టర్ ఐ. రత్నమనోహర్ అన్నారు. గురువారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ వాతావరణ మార్పులు, నీరు నిల్వ ఉండటం, మలేరియా, కలరా, సీజనల్ వ్యాధులు వర్షాకాలం దృష్ట్యా ప్రబలే అవకాశం ఉందని, ప్రజలు అవగాహన పెంచుకోవాలన్నారు. నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలని, దోమలు పుట్టకుండా, కుట్టకుండా చూసుకోవాలని, ప్లాస్టిక్ బకెట్లు, సీసాలు, గ్లాసులు, పాత టైర్లు, వాటని తొట్టెలు మొదలుగా వాటిలో నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలని, శుక్రవారం డ్రై డే పాటించాలని సూచించారు. అన్ని రకాల మందులు, పరీక్షలు ప్రభుత్వాసుపత్రిలో అందుబాటులో ఉన్నాయని ఆయన తెలిపారు.

## యోగ ఇన్స్‌పెక్టర్ శ్రీదేవి మృతి



<u>తల్లాడ, జులై 24, ప్రభాతవార్త</u>
తల్లాడలోని హోమియో ఆసుపత్రికి అనుబంధంగా యోగ ఇన్స్‌పెక్టర్‌గా విధులు నిర్వహిస్తున్న కె. శ్రీదేవి (32) మృతిచెందారు. ఐదు రోజుల క్రితం జ్వరం రాగా స్థానిక ఆసుపత్రిలో చికిత్స అనంతరం ఖమ్మంలోని ఓ ప్రైవేట్ ఆసుపత్రికి వెళ్ళగా అక్కడ వైద్యులు హైద్రాబాద్ వెళ్ళమని సూచించడంతో మరో ఆసుపత్రిలో చేరి మూడు రోజుల నుండి చికిత్స పొందుతూ గురువారం మృతిచెందారు. ఎంతో సౌమ్యురాలిగా పేరున్న శ్రీదేవి ఇటీవల ప్రభుత్వాసుపత్రికి వచ్చే గర్భిణీలకు యోగా ఆసనాలు నేర్పి సులువుగా డెలివరీ అయ్యేలా శిక్షణ ఇవ్వడంలో శ్రీదేవి సఫలీకృతురాలైంది. ఆమెకు ఓ కుమార్తె ఉండగా శ్రీదేవి మరణంతో తల్లాడలో విషాదం నెలకొంది. ఆమె మరణ వార్త తెలియగానే ఆసుపత్రి సిబ్బంది శ్రీదేవి మృతదేహాన్ని సందర్శించి, నివాళులర్పించారు.

## తల్లాడకు మార్కెట్ కమిటీను ఏర్పాటు చేయండి



<u>తల్లాడ, జులై 24, ప్రభాతవార్త</u>
తల్లాడలో మార్కెట్ కమిటి ఏర్పాటు చేయాలని గురువారం కాంగ్రెస్ నాయకులు వ్యవసాయ శాఖా మంత్రి తుమ్మల నాగేశ్వరరావును కలిసి వినతిపత్రం అందజేశారు. తల్లాడ మార్కెట్‌కు ఏటా కోటి యాభై లక్షల వరకు ఆదాయం వస్తుండగా వైరా మార్కెట్ పరిధిలో తల్లాడ, కొణిజర్ల, వైరా మండలాలు ఉండగా తల్లాడ మండలం సత్తుపల్లి నియోజకవర్గ పరిధిలో ఉండటంతో సమస్యలు ఉత్పన్నమవుతున్నాయన్నారు. తల్లాడ మండలంలో కోల్డ్ స్టోరేజ్‌లు, రైస్ మిల్లులు, ఆశించిన స్థాయిలో ఉండగా తల్లాడ మండలానికి మార్కెట్ కమిటీను ఏర్పాటు చేయాలని మంత్రికి విజ్ఞప్తి చేయగా వైరా పరిధిలో ఉన్న మార్కెట్ కమిటీను విడదీయటానికి అవకాశం లేదని అవసరమైతే మినీ మార్కెట్‌గా ఏర్పాటుకు అవకాశం ఉంటే చూస్తానని మంత్రి తుమ్మల హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కాపా సుధాకర్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు దగ్గుల రఘుపతిరెడ్డి, దివంగత జక్కంపూడి కృష్ణమూర్తి తనయుడు జక్కంపూడి కిషోర్, గోవిందు శ్రీను, గొడుగునూరి లక్ష్మిరెడ్డి, కోడూరి రాము, వెంకట నారాయణరెడ్డి, భుక్యా అంజయ్య పాల్గొన్నారు.

## ఐజేయూ సమావేశానికి తరలివెళ్ళిన తల్లాడ జర్నలిస్టులు




<u>తల్లాడ, జులై 24, ప్రభాతవార్త</u>
టియూడబ్ల్యూజే (ఐజేయూ) జిల్లా మహాసభ గురువారం వైరాలో నిర్వహించగా తల్లాడ నుండి జర్నలీస్టులు తరలివెళ్ళారు. ఈ సందర్భంగా జర్నలిస్టులు రింగ్ రోడ్ చుట్టూ ర్యాలీ నిర్వహించి, ద్విచక్ర వాహనాలపై ర్యాలీగా తరలివెళ్ళారు. ఈ సందర్భంగా జర్నలిస్టుల సమస్యలు ప్రభుత్వం పరిష్కరించాలని నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ అధ్యక్షులు ఎండి. బహదూర్, సీనియర్ జర్నలిస్టు టికె. ప్రసన్నన్, ఇటుకల చలపతిగౌడ్, దేవబత్తిని సీతారాములు, గొడ్ల బాబూరావు, వేము విజయ్, కొత్తపల్లి విజయ్, కుటుంబరావు, పగిడిపల్లి వెంకట్, నారపోగు ప్రసాద్, కాంపాటి రవి, ఇస్నేపల్లి శ్రీనివాస్, గోనా , కుప్పాల నిర్మల్ రాజు, గొల్లమందల ప్రేమ్‌కుమార్ తదితరులున్నారు. కార్యక్రమానంతరం జిల్లా కార్యవర్గంకు శుభాకాంక్షలు తెలిపారు.

## ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించాలి

<u>దమ్మపేట రూరల్ జూలై 24 ప్రభాతవార్త :</u>



ఉపాధ్యాయుల సమస్యలు వెంటనే పరిష్కరించాలని దమ్మపేట మండలం ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ (యుఎస్పిసి) ఆధ్వర్యంలో తాహసిల్దార్ భగవాన్ రెడ్డికి గురువారం వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా సంఘ నాయకులు మాట్లాడుతూ విద్య, ఉపాధ్యాయ రంగంలో ఏళ్ల తరబడి ఉన్న సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని, గో, నో, 25ను సవరించాలన్నారు. 60 మంది విద్యార్థులు దాటితేనే ముగ్గురు ఉపాధ్యాయులు అన్న నిబంధనను తక్షణమే ఉపసంహరించుకోవాలని, కుటుంబ సమగ్ర సర్వే నిర్వహించిన ఉపాధ్యాయులకు సత్వరమే పారితోషకం ఇప్పించాలని కోరారు. సిపిఎస్ విధానాన్ని రద్దు చేసి ఓపిఎస్ విధానాన్ని పునరుద్ధరించాలన్నారు. రిటైర్ అయిన ఉపాధ్యాయులకు బెనిఫిట్స్ వెంటనే చెల్లించాలని డిఎను వెంటనే విడుదల చేసి పిఆర్సి రిపోర్ట్ తెప్పించుకొని అమలు చేయాలని జీవో నెంబర్ 317 కారణంగా స్థానికత కోల్పోయిన ఉపాధ్యాయులకు స్థానికత ఇవ్వాలని పెండింగ్ బిల్లు వెంటనే విడుదల చేయాలని 30 డిమాండ్ల తో కూడిన వినతి పత్రాన్ని తాసిల్దార్ భగవాన్ రెడ్డికి సమర్పించారు. కార్యక్రమంలో యూఎస్పిసి సంఘ నాయకులు ఆర్ రమేష్ కుమార్, హనుమంతరావు, ఆర్. ప్రసాద్, జె. సురేష్, కొండలరావు, అత్తిలి శ్రీను, బి వినోద్ కుమార్, వీరస్వామి ఎం. భాస్కర చారి పాల్గొన్నారు.

## ఎంఈఓ కు సన్మానం

<u>దమ్మపేట రూరల్ జూలై 24 ప్రభాతవార్త</u>
:మండలంలో పదో తరగతిలో 100 శాతం ఉత్తీర్ణత సాధించినందుకు గాను దమ్మపేట ఎంఈఓ కె .లక్ష్మి మ్మని ఖమ్మం కలెక్టర్ కార్యాలయంలో విద్యాశాఖ కార్యదర్శిని శ్రీమతి యోగిత రానా చేతుల మీదుగా సన్మానించడం జరిగింది. ఈ సందర్భంగా డిఇఓ వెంకటాచారి, సదరు ఎంఈఓ లు ,ప్రధానోపాధ్యాయులు ఎంఈఓ కె.లక్ష్మీ మ్మని అభినందించారు.




## పేటలో కెటిఆర్ జన్మదిన వేడుకలు



<u>అశ్వారావుపేట రూరల్, జూలె 24 ప్రభాతవార్త:</u>
మండల కేంద్రం అశ్వారావుపేటలో బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి, కల్వకుంట్ల తారక రామారావు జన్మదిన వేడుకలను అశ్వారావుపేటనియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్, మాజీ ఎమ్మెల్యే మెచ్చానాగేశ్వరరావు ఆధ్వర్యంలో గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ



సందర్భంగా సత్యసాయి ఫంక్షన్ హాల్ లో నాయకులందరితో కలిసి మెచ్చా కేక్ కట్ చేశారు. అనంతరం ఏరియా ఆసుపత్రిలో పేషంట్ లకు బ్రెడ్, ఫ్రూట్స్ పంపిణీ చేశారు. ఈకార్యక్రమంలో జిల్లా అధికార ప్రతినిధి యుఎస్ ప్రకాష్‌రావు, జూపల్లి రమణ, మాజీ ఎంపిపి జల్లిపల్లి శ్రీరామ్‌మూర్తి, మాజీ వైస్ ఎంపిపి ఫణీంద్ర, మోహన్ రెడ్డి, కాసాని చంద్ర మోహన్, సంక ప్రసాద్, తాడేపల్లి రవి, వగ్గేల పూజ, సున్నం నాగమణి, నారం శేఖర్, జ్యోత్స్న, భూక్యా ప్రసాద్, శ్రీరామ్‌మూర్తి, సత్యవరపు సంపూర్ణ, బిర్రం వెంకటేశ్వరరావు, తుంపాటిరమేష్, చిప్పనపల్లె బజారయ్య, శ్రీను, మోటూరి మోహన్, సోమాని రాజా రమేష్‌తదితరులు పాల్గొన్నారు.

**గుర్రాలచెరువులో:**
మండల పరిధిలోని గుర్రాలచెరువులో బిఆర్ఎస్‌పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. మాజీ సర్పంచ్ కలపాలదుర్గయ్య, యూత్ నాయకులు సురేష్, రాజుల ఆధ్వర్యంలో గ్రామంలో కేక్‌కట్‌చేసి మిఠాయిలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో రాజ మోహన్‌రెడ్డి, గోడపర్తి వెంకటేశ్వరావు తదితరులు పాల్గొన్నారు.

## తల్లాడలో కేటీఆర్ జన్మదిన వేడుకలు



<u>తల్లాడ, జులై 24, ప్రభాతవార్త</u>
బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ జన్మదిన వేడుకలు తల్లాడలో గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ ఎంపిపి దొడ్డా శ్రీనివాసరావు, మండల పార్టీ అధ్యక్షుడు రెడ్డెం వీరమోహన్‌రెడ్డి కేక్ కట్ చేసి కార్యకర్తలకు తినిపించారు. ఈ కార్యక్రమంలో డి. వెంకటలాల్, పెరిక నాగేశ్వరరావు, దగ్గుల శ్రీనివాసరెడ్డి, కేతినేని చలపతి, జీవీఆర్, గుండ్ల వెంకటేశ్వర్లు, కటికి నరసింహారావు, నరసింహారెడ్డి పాల్గొన్నారు

# మోడల్ స్కూల్ జూనియర్ కళాశాలలో ఆకస్మిక తనిఖీ

కారేపల్లి జూలై 24: ప్రభాతవార్త

విద్యార్థులు గ్రంథాలయాల్లో పుస్తక పఠనం అలవాటు చేయాలని ప్రతి విద్యార్థి తప్పనిసరిగా 95 శాతం హాజరు ఉండేలా చూడాల్సిన బాధ్యత అధ్యాపకుల దేనని మోడల్ స్కూల్స్ లో చదివే పిల్లల సమగ్ర అభివృద్ధికి కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని విద్యా శాఖ కార్యదర్శి డాక్టర్ యోగితా రాణా అన్నారు. సింగరేణి మండలం కారేపల్లి మోడల్ స్కూల్ హాస్టల్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలనురాష్ట్ర విద్యా శాఖ కార్యదర్శి డాక్టర్ యోగితా రాణా విద్యా శాఖ సంచాలకులు డాక్టర్ ఈ. నవీన్ నికోలస్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ లతో కలిసి గురువారం సింగరేణి మండలం, కారేపల్లి మోడల్ స్కూల్, హాస్టల్ ను ఆకస్మికంగా తనిఖీ చేసారు. ఈ సందర్భంగావిద్యా శాఖ కార్యదర్శి డాక్టర్ యోగితా రాణా మాట్లాడుతూ.. మోడల్ స్కూల్స్ నిర్వహణలో పూర్తి పారదర్శకత ఉండాలని అన్నారు. పిల్లలను ఇంటరాక్ట్ చేస్తూ వారి సమగ్ర అభివృద్ధికి చర్యలు తీసుకోవాలని అన్నారు. పిల్లలకు చేతులు కడగటం వంటి వ్యక్తిగత పరిశుభ్రతపై అవగాహన కల్పించాలని అన్నారు. మోడల్ స్కూల్ పరిసరాల్లో పిచ్చి మొక్కల తొలగింపు రెగ్యులర్ గా జరగాలని అన్నారు. పీఎం మోడల్ స్కూల్స్ క్రింద రాష్ట్రంలో 116 పాఠశాలలు ఎంపిక చేయడం జరిగిందని అన్నారు. పీఎం శ్రీ పథకం క్రింద లైబ్రరీ గ్రాంట్స్ తో ప్రతి పాఠశాలలో గ్రంథాలయాల ఏర్పాటు, అభివృద్ధికి చర్యలు తీసుకోవాలని, పాఠ్యాంశాలకు సంబంధించిన



పుస్తకాలతో పాటు చిన్న పిల్లల నీతి కథల పుస్తకాలు, చందమామ, బాల మిత్ర వంటి మ్యాగజైన్ లు అందుబాటులో పెట్టాలని, పిల్లలకు రీడింగ్ హ్యాబిట్ పెంచాలని అన్నారు. గ్రంథాలయంలో స్టూడెంట్ రికార్డు పక్కాగా మెయింటైన్ చేయాలని, లైబ్రరీ నుంచి పుస్తకాలు తీసుకొని చదివి రిటర్న్ చేసే పద్ధతి పిల్లలకు అలవాటు చేయాలని అన్నారు. పాఠశాల సమయంతో పాటు, సాయంత్రం హాస్టల్ పిల్లలకు లైబ్రరీ ఓపెన్ చేసి ఉంచాలని, మోడల్ స్కూల్స్ లో స్పోర్ట్స్ ఇన్ ఫ్రా పెంచాలని, 15 రోజులలో పూర్తి స్థాయిలో మెష్ ఏర్పాటు చేయాలని అన్నారు. పాఠశాల రికార్డులను పకడ్బందిగా మెయింటేన్ చేయాలని అన్నారు. పాఠశాలలో విద్యార్థుల హాజరు శాతం 95 కంటే ఎక్కువ ఉండేలా చూడాలని, ప్రతి ల్యాబ్ బయట ఇంచార్జి, టైమింగ్ వివరాలతో బోర్డు ఏర్పాటు చేయాలని అన్నారు. మోడల్ స్కూల్స్ కంప్యూటర్ ల్యాబ్ లోనీ పిల్లలతో విద్యా శాఖ కార్యదర్శి ఇంటరాక్ట్ అయ్యారు. తరగతి గదిలో ఉపాధ్యాయులు చెప్పే పాఠాలను శ్రద్ధతో వినాలని, పాఠశాలలో స్నేహితులతో సరదాగా గడపాలని తెలిపారు. పిల్లలతో ఉపాధ్యాయులు మంచి బాండింగ్ ఏర్పాటు చేసుకోవాలని విద్యా



శాఖ కార్యదర్శి సూచించారు. స్క్రాప్ స్టోర్ రూమ్ లో ఉన్న ఫర్నిచర్ ను ఉపయోగంలోకి తీసుకొని రావాలని, హాస్టల్ ను పరిశీలిస్తూ, గదులకు మెస్ జాలీలు ఏర్పాటు చేయాలని, హాస్టల్ ఫ్లోరింగ్ సరి చేయాలని, పిల్లలకు సౌకర్యవంతంగా ఉండే విధంగా ఏర్పాట్లు ఉండాలని, హాస్టల్ ఆవరణలో చెత్త లేకుండా ఎప్పటికప్పుడు శుభ్రపరిచేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ ఆకస్మిక తనిఖీలో అడిషనల్ డైరెక్టర్ రాజీవ్, ఆర్.జె.డి. సత్యనారాయణ రెడ్డి, జెడిఎస్ మదన్ మోహన్, సమగ్ర శిక్ష జెడి వెంకట నర్సమ్మ, కెజిబివి రాష్ట్ర కో ఆర్డినేటర్ డాక్టర్ హెచ్. హరీష్, మోడల్ స్కూల్స్ రాష్ట్ర ఏ.ఎం.ఓ. బిడిఆర్ఎస్ మంజరి, సి.ఎస్.ఎఫ్. అసోసియేట్ డైరెక్టర్ జి.సురేష్, పి జామ్ కో ఫౌండర్ ప్రాంజలి పాఠక్, స్టేట్ జిసిడిఓ. శిరీష, ఈడబ్ల్యుఐడిసి షఫీమియా, జిల్లా విద్యా శాఖ అధికారి సత్యనారాయణ, ప్లానింగ్ కో ఆర్డినేటర్ రామకృష్ణ, ఎంఈఓ జయరాజ్, తహసీల్దార్ రమేష్, ఎంపీడీఓ. రవీందర్, ప్రిన్సిపాల్ ప్రేమ్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.




## కారేపల్లి, వైరా, కొణిజర్ల, ఏన్కూరు

# ఘనంగా కేటీఆర్ జన్మదిన వేడుకలు



కారేపల్లి,జూలై 24 ప్రభాతవార్త

మండల కేంద్రం కారేపల్లి లో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ జన్మదిన వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు.సింగరేణి మండల బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో కారేపల్లి బస్టాండ్ సెంటర్లోని తెలంగాణ తల్లి విగ్రహం వద్ద కేక్ కట్ చేసి స్వీట్లు పంచిపెట్టారు.వైరా మాజీ శాసనసభ్యులు భానోత్ మదన్ లాల్ మంజుల స్వగృహంలో కేటీఆర్ జన్మదినాన్ని పురస్కరించుకొని కేకులు కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు.ఈ సందర్భంగా బిఆర్ఎస్ నాయకులు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత ఐటీ రంగాన్ని అభివృద్ధి చేసిన ఘనత కేటీఆర్ కే దక్కుతుందని,ఎంతోమంది యువతకు ఉపాధి అవకాశాలు లభించాయన్నారు.భవిష్యత్తులో ఉన్నత శిఖరాలను అధిరోహించి, ఇలాంటి పుట్టినరోజు వేడుకలు మరెన్నో జరుపుకోవాలని అన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీలు వాంకుడోత్ జగన్,ఉన్నం వీరేందర్, మైనారిటీ నాయకులు ఎస్కే గౌస్ ఉద్దీన్,రైతుబంధు మాజీ కన్వీనర్ హన్మకొండ రమేష్,దొంకన రవీందర్, జడల వెంకటేశ్వర్లు,రాజు,ఉద్యమకారులు,మాజీ సర్పంచులు,ఎంపీటీసీలు,వార్డు సభ్యులు,బీఆర్ఎస్ నాయకులు,కార్యకర్తలు,కేటీఆర్ అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే జన్మదిన వేడుకలను జయప్రదం చేయండి

కారేపల్లి,జూలై 24 ప్రభాతవార్త

వైరా శాసనసభ్యులు మాలోత్ రాందాస్ నాయక్ జన్మదినాన్ని పురస్కరించుకొని మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జరిపే వేడుకలను విజయవంతం చేయాలని మండల అధ్యక్షులు మేదరి టోనీ తెలిపారు.కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో గురువారం టోనీ మాట్లాడుతూ..వైరా ఎమ్మెల్యే పుట్టినరోజు సందర్భంగా కేక్ కటింగ్ తో పాటు,ర్యాలీ, అనంతరం అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశామన్నారు.మండల లోని కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు,అనుబంధ సంఘాల అధ్యక్షులు,వివిధ హోదాలో ఉన్న ప్రజా ప్రతినిధులు,మాజీ సర్పంచ్లు, ఎంపీటీసీలు,కార్యకర్తలు,అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొని ఎమ్మెల్యే జన్మదిన వేడుకలను విజయవంతం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో వాణిజ్య ఉపాధ్యక్షులు సురేందర్ మనియార్, సొసైటీ డైరెక్టర్ బానోత్ హీరాలాల్,మైనారిటీ సెల్ అధ్యక్షుడు తాజుద్దీన్,ఎస్టీ సెల్ జిల్లా నాయకులు గుగులోత్ భీముడు నాయక్,మండల నాయకులు తోటకూరి రాంబాబు,వినోద్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# బుగ్గ వాగును పరిశీలించిన ఎంపీడీవో

కారేపల్లి: జూలై 24 ప్రభాతవార్త



పేరుపల్లి సమీపంలోని బుగ్గ వాగును ఇన్చార్జ్ ఎంపీడీవో రవీంద్ర ప్రసాద్ పరిశీలించారు. మండలంలో మూడు రోజులుగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలకు వాగులు ,వంకలు పొంగిపొర్లడంతో రాకపోకలకు అంతరాయం కలగకుండా చూడాలని జిల్లా అధికారుల సూచనల మేరకు ఎంపీడీవో పంచాయతీ కార్యదర్శి కలిసి బుగ్గ వాగును పరిశీలించి, వాగు ఉధృతి వస్తే రాకపోకలను నిలిపివేయాలని మండల అధికారులను ఆదేశించారు. అదేవిధంగా గ్రామాలలో కార్యదర్శులు, ప్రజలకు ఇబ్బందులు కలగకుండా చూసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా కేటీఆర్ జన్మదిన వేడుకలు



కామేపల్లి,జూలై 24 ప్రభాతవార్త:

కామేపల్లి లో బి ఆర్ ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు జన్మదిన వేడుకలను మండల,గ్రామ పా ర్టీ సంయుక్త ఆధ్వర్యంలో బుధవారం ఘ నంగా నిర్వహించారు.ఈ సందర్భంగా మండల పార్టీ మాజీ అధ్యక్షులు అంతోటిఅచ్చయ్య,మండల ఉపాధ్యక్షులు మల్లెం పాటి శ్రీనివాసరావు,సామా మోహన్ రెడ్డి కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. కేటీఆర్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలి పారు.ఈ కార్యక్రమంలో జిల్లా,మండల నాయకులు వడియాల కృష్ణారెడ్డి,బోడేపూ డి వీరప్రతాప్,ఇల్లందు నియోజకవర్గ నాయకులు మూడ్ కృష్ణ ప్రసాద్ నాయక్, మండల యువ నాయకులు అజ్మీరా రా జు నాయక్,మాజీ సర్పంచ్ జాటోత్ జాయ్ లూసి,బానోత్ మంగు నాయక్,కొనకంచి శంకర్ రావు,చిప్పలవ ల్లి శ్రీనివాసరావు,గుగులోత్ కిషన్,ఆదూరి ప్రసాద్,ఎం.రామకృష్ణ,ఉదయ్ కిరణ్, బత్తుల పుల్లయ్య,మంచాల వెంకన్న,బియ్య ని వినయ్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యారంగంలో రాణించి ఉన్నత శిఖరాలను అధిరోహించాలి

కామేపల్లి, జూలై 24 ప్రభాత వార్త:

కామేపల్లి మండలం కొత్త లింగాల గ్రామానికి చెందిన తోటకూరి సీతమ్మ జ్ఞాపకార్థం వారి కుమారులు తోటకూరి ఉపేందర్ రావు,తోటకూరి శ్రీనివాసరావు సహకారంతో పాతలింగాల గ్రామంలోని కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయం లో బాలికలకు స్టీల్ ప్లేట్లను వితరణగా గురువారం తెలంగాణ రాష్ట్ర అగ్రికల్చర్ కమిషన్ సభ్యులు రాంరెడ్డి గోపాల్ రెడ్డి చేతుల మీదుగా అందజేశారు.ఈ సందర్భంగా గోపాల్ రెడ్డి మాట్లాడుతూ దాతలు సహకరించి విద్యార్థులకు ప్లేట్లను పంపిణీ చేయడం అభినందనీయమని అన్నారు. బాలికలు చదువులో రాణించాలని కోరారు. పట్టుదలతో చదివి ప్రతి విద్యార్థిని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సీతమ్మ భర్త తోటకూరి వెంకటేశ్వర్లు, మండల కాంగ్రెస్ అధ్యక్షులు గింజల నరసింహారెడ్డి,మాజీ ఎంపీటీసీ రామ్ రెడ్డి జగన్నాథ్ రెడ్డి,కాంగ్రెస్ పార్టీ నాయకులుఅలోత్ శివ,గుగులోత్ చింటూ, కేజీబీవీ స్పెషల్ ఆఫీసర్ సిహెచ్ స్వాతి,ఉపాధ్యాయు లు,అధ్యాపకులు, సిబ్బంది పాల్గొన్నారు.

# పేదలకు పెద్దపీట: గోపాల్ రెడ్డి



కామేపల్లి,జూలై 24 ప్రభాత వార్త:

ఇందిరమ్మ ఇళ్ల పథకంతో రాష్ట్ర ప్రభుత్వం పేదల సొం తింటి కలను సాకారం చేసిం దని రాష్ట్ర అగ్రికల్చర్ కమిషన్ సభ్యులు రాంరెడ్డి గోపాల్ రెడ్డి అన్నారు.గురువారం పాతలింగాలలో కొత్త లింగాల గ్రామానికి చెంది న ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారు లకు ఇళ్ల మంజూరు పత్రాలను పంపిణీ చేశారు.అ గత ప్రభుత్వం పేదలను పట్టించు కోలేదని చెప్పారు.కానీ ప్రజా ప్రభుత్వం పేదలకు ప్రాధాన్యత ఇస్తుందని పేర్కొన్నారు.ఇండ్ల నిర్మాణం త్వరితగతిన చేపట్టి సకాలంలో బిల్లులు పొందాలని కోరారు. నిబంధనల ప్రకారం పనులు ప్రారంభించని వారి పేర్లను తొలగించడం జరుగు తుందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు గింజల నరసింహారెడ్డి,మండల వర్కింగ్ ప్రెసిడెంట్ దమ్మాలపా టి సత్యనారాయణ, రాంరెడ్డి జగన్నాథరె డ్డి,కొత్త లింగాల కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షులు ఇట్టా శ్రీనివాసరావు,నాయకులు, ఉండాడి రాములు, తోటకూరి శ్రీనివాసరావు,వినోద్,శివ,చింటూ లబ్ధిదారులు పాల్గొన్నారు.

# టీబీ రోగులకు న్యూట్రిషన్ కిట్స్ పంపిణీ

కామేపల్లి,జూలై 24 ప్రభాత వార్త :

పండితాపురం,సాతానిగూడెం ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ లో జిల్లా టీబి కంట్రోల్ ఆఫీసర్ డాక్టర్ సుబ్బారావు ఆదేశాల మేరకు పల్లె దవాఖాన డాక్టర్ పూజ,ఎం ఎల్ హెచ్ పి నాగ మణి ఆధ్వర్యంలో ప్రధాన మంత్రి టీబి ముక్తిభారత్ అభియాన్ ప్రోగ్రాం ను గురువారం నిర్వహించారు.ఈ సందర్భంగా 60 సంవత్సరాలు పైబడిన వారికి,షుగర్ వ్యాధి గ్రస్తులకు, టీబీ వ్యాధిగ్రస్తులకు, సంబంధిత కుటుంబ సభ్యుల కు, మద్యపానం సేవించే వ్యక్తు లకు,ధూమపానం సేవించే వ్య క్తులకు,ఆయాసం ఊపిరితిత్తు ల సంబంధిత వ్యాధిగ్రస్తులకు తెమడ పరీక్షలను నిర్వహిం చారు.పండితాపురం గ్రామం లో 62 మందికి,సాతానిగూడెం గ్రామంలో 79 మందికి తెమడ స్క్రీనింగ్ పరీక్షలు చేసి స్పూ టం శాంపిల్స్ ఖమ్మం టీబి హాస్పటల్ కు పంపించారు. అదే విధంగా టీబి వ్యాధి గ్రస్తులకు న్యూట్రిషన్ కిట్స్ పంపిణీ చేయడం జరిగినది.ఈ కార్యక్రమం లో ఆరోగ్య విస్తరణ అధికారి వెంకటేశ్వర్లు,టీబి నోడల్ ఆఫీసర్ రాధాకృష్ణ, నరేందర్, శ్రీనివాస్, లక్ష్మి ,విజయకుమారి, మల్లికార్జునరా వు,సుధాకర్, రామలక్ష్మి ,అంజమ్మ,నవత, సాతానిగూడెం సెక్రటరీ లావణ్య, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయుల సమస్యలను వెంటనే పరిష్కరించాలి

## - యూఎస్పిసి డిమాండ్..



కల్లూరు, జూలై 24, ప్రభాతవార్త:

ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ ఆధ్వర్యంలో ఉపాధ్యాయ, విద్యారంగ సమస్యల తక్షణ పరిష్కారం కోసం దశలవారి పోరాటాల్లో భాగంగా గురువారం కల్లూరు మండల ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ (యూఎస్పిసి) ఆధ్వర్యంలో తహసీల్దార్ పులి సాంబశివుడు కి మెమోరాండం సమర్పించడం జరిగింది. విద్యా, ఉపాధ్యాయ రంగంలో ఏళ్ల తరబడి ఉన్న సమస్యలను ప్రభుత్వం సత్వరమే పరిష్కరించాలని, జీవో నెంబర్ 25 ను సవరించాలని 60 మంది విద్యార్థులు దాటితేనే ముగ్గురు ఉపాధ్యాయులు అన్న నిబంధనను తక్షణమే ఉపసంహరించుకోవాలని, సమగ్రశిక్ష ఉద్యోగుల సమ్మె కాలపు జీతాన్ని వెంటనే చెల్లించాలని, గురుకుల పాఠశాల టైం టేబుల్ ను శాస్త్రీయంగా సవరించి విద్యార్థులు, ఉపాధ్యాయులకు అనుకూలంగా మార్చాలని, ఉపాధ్యాయుల అన్ని క్యాడర్ల బదిలీలు, ప్రమోషన్లు వెంటనే నిర్వహించాలని, సిపిఎస్ విధానాన్ని రద్దుచేసి ఓపిఎస్ విధానాన్ని పునరుద్ధరించాలని, రిటైర్ అయిన ఉపాధ్యాయుల బెనిఫిట్స్ వెంటనే చెల్లించాలని, పెండింగ్ లో ఉన్న డి ఏ లను సత్వరమే విడుదల చేయాలని పిఆర్సి రిపోర్టు తెప్పించుకొని అమలు చేయాలని జీవో నెంబర్ 317 కారణంగా స్థానికత కోల్పోయిన ఉపాధ్యాయులకు స్థానికత ఇవ్వాలని, అన్ని రకాల పెండింగ్ బిల్లులను వెంటనే విడుదల చేయాలని తదితర 30 డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని తాసిల్దార్ ద్వారా ముఖ్యమంత్రి కి అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎస్ పి సి యూఎస్ పి సి నాయకులు రాయల నాగేశ్వరరావు, కె.విజయకుమార్, ఎం.వెంకటేశ్వరరావు, పి.రాము, బి. సోమ్లా నాయక్, వి.శ్రీనివాస్, జి.సుధీర్, బి.కృష్ణ నాయక్, ఏ.చక్రవర్తి, ఏ రాజు, బి.బీమా, యస్.లక్ష్మీనారాయణ, పి.పరమేశ్వరరావు, జి వెంకటయ్య, పి శ్రీనివాస్ రెడ్డి, ఎం.వేలాద్రి, ఐ.రవీంద్ర, జి.సుజాత, టి.కృష్ణవేణి, బి.కృష్ణవేణి, ఎస్.నిర్మల, యస్.డి.జాస్మిన్ తదితరులు పాల్గొన్నారు.

# సత్తుపల్లిలో ఘనంగా కేటీఆర్ జన్మదిన వేడుకలు...



సత్తుపల్లి జూలై 24 ప్రభాతవార్త :

బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ మాజీ మంత్రి కేటీఆర్ జన్మదిన సందర్భంగా సత్తుపల్లిలోని స్థానిక రింగ్ సెంటర్లో గురువారం బిఆర్ఎస్ నాయకులు హాజరై కేక్ కట్ చేసి, బాణాసంచా కాల్చి ఘనంగా జన్మదిన వేడుకలు నిర్వహించారు. మాజీ మున్సిపల్ చైర్మన్ కూసంపూడి మహేష్ కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ జిల్లా గ్రంథాలయ చైర్మన్ కొత్తూరు ఉమామహేశ్వరరావు, శీలపురెడ్డి హరికృష్ణ రెడ్డి, అద్దంకి అనిల్, చాంద్ పాషా, పర్వతనేని వేణు, అమరవరపు కృష్ణారావు, మేకల నరసింహారావు, నడ్డి ఆనందరావు, మాధురి మధు, నరుకుల శ్రీను, మరికంటి శ్రీను, గాదె సురేష్, పురుషోత్తం, వేదుల నాగు, భవాని, చింతల సత్యనారాయణ, అయూబ్ పాషా, అజార్, పుచ్చ వెంకటేశ్వరరావు, క్లబ్ వెంకటేశ్వరరావు, చంటి, రఘు, మిద్దె శీను, రామిశెట్టి కృష్ణ, పంతంగి సాంబ, షేక్ బాబు, జొన్నలగడ్డ విజయ్, కృష్ణ, తదితరులున్నారు.

# టియూడబ్ల్యూజే(ఐ.జే.యూ) జిల్లా జాయింట్ సెక్రటరీ ఖాదర్ బాబా...



సత్తుపల్లి జూలై 24 ప్రభాతవార్త :

ఖమ్మం జిల్లా టియుడబ్ల్యుజె(ఐజెయు) జిల్లా నాలుగో మహాసభలో వైరాలో గురువారం అత్యంత ఘనంగా జరిగాయి. ఈ మహాసభలకు రాష్ట్ర వ్యవసాయ సహకార శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, రాష్ట్ర రెవెన్యూ గృహ నిర్మాణ సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, సత్తుపల్లి ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానందలహాజరై జర్నలిస్టుల యొక్క సమస్యలు పరిష్కారానికి కృషి చేస్తామని సమావేశంలో వారు హామీ ఇచ్చారు. ఈమహాసభల్లో టియుడబ్ల్యుజె(ఐజె యు) రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు, కె విరహతలి, కే రామనారాయణ, లు హాజరు కాగా అనంతరం జిల్లా నూతన కమిటీ ని ఎన్నుకోవడం జరిగింది. ఈ కమిటీ లో సత్తుపల్లి ప్రాంతానికి చెందిన సీనియర్ జర్నలిస్ట్ ఎస్ కే ఖాదర్ బాబాను ఖమ్మం జిల్లా జాయింట్ సెక్రెటరీగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. జిల్లా జాయింట్ సెక్రటరీగా ఎన్నికైనఖాదర్ బాబాకు సత్తుపల్లి టి యు డబ్ల్యు జె ప్రెస్ క్లబ్ అధ్యక్ష,కార్యదర్శులు, బి.వి.రామారావు చక్రపు త్రిమూర్తులు, ఎలక్ట్రానిక్ మీడియా డివిజన్ అధ్యక్షుడు, కల్వకొలను సతీష్, ప్రింట్ మీడియా డివిజన్ కమిటీ అధ్యక్షుడు నిమ్మగడ్డ శ్రీకాంత్, బత్రా శీను, కందుల గురవయ్య, ఆర్.రామకృష్ణ, జర్నలిస్టుల అభినందనలు తెలిపారు.

# ఆటో కార్మికులను ప్రభుత్వం ఆదుకోవాలి...

## - ఏఐటీయూసీ నాయకులు రామకృష్ణ



సత్తుపల్లి జూలై 24 ప్రభాతవార్త :

ఆటో కార్మికులను కాంగ్రెస్ ప్రభుత్వం ఆదుకొని వారికి ఇళ్ల స్థలాలు, ఇందిరమ్మ ఇల్లు, మంజూరు చేయాలని ఏఐటీయూసీ ఖమ్మం జిల్లా ఉపాధ్యక్షులు నిమ్మటూరి రామకృష్ణ కోరారు. సత్తుపల్లి పట్టణంలోని సిద్ధారం రోడ్ ఆటో ఓనర్ కమ్ డ్రైవర్ యూనియన్ సర్వసభ్య సమావేశం గురువారంనిర్వహించడం జరిగింది. ఈ సమావేశం సీనియర్ నాయకులు భయ్యా కోటేశ్వరరావు అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమంలో ఏఐటియుసి ఖమ్మం జిల్లా ఉపాధ్యక్షులు నిమ్మటూరి రామకృష్ణ పాల్గొని మాట్లాడుతూ ఆటో కార్మికులకు కాంగ్రెస్ ప్రభుత్వం హామీ ఇచ్చినటువంటి 12000 రూపాయలు తక్షణమే విడుదల చేయాలని ఆటో విడిభాగాలపై పన్నును తగ్గించాలని ఆటో కార్మికులకు అడ్డాలు ఏర్పాటుకు స్థలం కేటాయించాలని ఆటో కార్మికులకు పట్టణంలో ఉన్నటువంటి కార్మికులకు ఇళ్ల స్థలాలు ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలని కోరారు. సమావేశంలో ఆటో వర్కర్స్ కార్యదర్శి ప్రసాద్ సింగ్, ప్రెసిడెంట్ వైస్ ప్రెసిడెంట్ కిన్నెర కృష్ణ. రాము. సిహెచ్ కాశీ రావు. సక్కుర్తి వెంకటేశ్వరరావు. గరకంటి అర్జున్ రావు సాకి వెంకటేశ్వరరావు. తడికమల్ హరిబాబు. అన్నమయ్య. శనక్కాయల మురళి. తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వంలోనే జర్నలిస్టుల సంక్షేమం..

## - ప్రభుత్వం ఏర్పాట్‌లో జర్నలిస్టుల పాత్ర అమోఘం...

## - జర్నలిస్టు జిల్లా మహాసభలో ఎమ్మెల్యే...



సత్తుపల్లి జూలై 24 ప్రభాతవార్త:

కాంగ్రెస్ ప్రభుత్వంలోనే జర్నలిస్టుల సంక్షేమం సాధ్యపడుతుందని సత్తుపల్లి నియోజకవర్గం శాసన సభ్యులు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ అన్నారు. గురువారం వైరా శబరి గార్డెన్ లో నిర్వహించిన ఇండియన్ జర్నలిస్ట్ యూనియన్ జిల్లా మహాసభలో ఆమె పాల్గొని మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాట్ ల్లో జర్నలిస్టుల భాగస్వామ్యం అభినందనీయమన్నారు.. గత ప్రభుత్వం జర్నలిస్టుల సేవలను వినియోగించుకొని ఓడ దాటిన తర్వాత బోడ మల్లయ్య సామెతల వ్యవహరించిందన్నారు.. సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి కూడా మన జిల్లా వాస్తవ్యులే కాబట్టి జర్నలిస్టుల సమస్యలు పరిష్కరించడంలో శ్రద్ధ తీసుకుంటారన్నారు.. సత్తుపల్లి జర్నలిస్టుల సంక్షేమాన్ని కోరుతూ ఏడాదికి ఐదు లక్షల చొప్పున బ్యాంక్ డిపాజిట్ చేస్తున్నట్లుగా ఈ సందర్భంగా ఎమ్మెల్యే గుర్తు చేశారు.. తద్వారా వచ్చిన వడ్డీతో పిల్లల చదువులు ఇతరత్రా కార్యక్రమాలు చేసుకునే అవకాశం ఉందన్నారు.. ఇండ్లు, ఇండ్ల స్థలాల విషయాల్లో కూడా ఆలోచించి నిర్ణయం తీసుకుంటామని, అర్హులైన జర్నలిస్టులకు ఇందిరమ్మ ఇండ్లు ఇస్తామని హామీ ఇచ్చారు.. సుదీర్ఘకాలంగా జర్నలిస్టులకు హెల్త్ కార్డులు ఇస్తున్న చరిత్ర మాకే ఉందన్నారు.. సత్తుపల్లి జర్నలిస్టులు మట్టా కుటుంబ సభ్యులని ఆమె ఈ సందర్భంగా గుర్తు చేశారు. వాళ్ల సంక్షేమం విషయంలో ఎక్కడా వెనుకడుగు వేసేది లేదని స్పష్టం చేశారు..




# ఘనంగా కేటీఆర్ జన్మదిన వేడుకలు

## - మెయిన్ సెంటర్ లో బాణాసంచా కాల్చి, స్వీట్స్ పంపిణి చేసిన బిఆర్ఎస్ నాయకులు

## - కల్లూరు ప్రభుత్వ వైద్యశాలలో రోగులకు పాలు, పండ్లు పంపిణీ

కల్లూరు, జూలై 24, ప్రభాతవార్త:



బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు ( కేటీఆర్) జన్మదిన వేడుకలు గురువారం మాజీ శాసన సభ్యులు సండ్ర వెంకట వీరయ్య నాయకత్వం లో కల్లూరు మండల బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ముందుగా కల్లూరు లోని మెయిన్ సెంటర్లో ఏర్పాటు చేసిన వేదిక వద్ద, బి అర్ ఎస్ మండల సీనియర్ నాయకులు, మాజీ జెడ్పిటిసి సభ్యులు కట్టా అజయ్ కుమార్, డా. లక్కినేని రఘు కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా నాయకులు వారు మాట్లాడుతూ పిన్న వయసులోనే ప్రపంచ స్థాయి లో గుర్తింపు పొంది, అన్ని పాలన శాఖల పట్ల తండ్రి కి తగ్గ తనయుడిగా గుర్తింపు పొందిన నాయకుడు కేటీఆర్ అని అన్నారు. ముఖ్యంగా ఐటీ రంగంలో విప్లవాత్మక మార్పులు తీసుకొచ్చి అన్ని జిల్లా కేంద్రాలకు సైతం ఐటి రంగాన్ని విస్తరింపజేసి, వేలాది నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పించిన గొప్ప నాయకుడు కేటీఆర్ అని కొనియాడారు. అనంతరం స్థానిక ప్రభుత్వ వైద్యశాల నందు రోగులకు పాలు, పండ్లు పంపిణీ చేసి, మెయిన్ సెంటర్ లో, బాణ సంచా కాల్చి ఘనంగా సంబరాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు కాటంనేని వెంకటేశ్వరావు, పెడకంటి రామకృష్ణ, పెద్దబోయిన మల్లేశ్వరరావు, మేకల కృష్ణ, పోట్రు కిరణ్, కొరకొప్పు ప్రసాద్, ఉబ్బన వెంకటరత్నం, షేక్ కమ్లి, చిలంశెట్టి కిరణ్ కుమార్, అజ్మీర జమలయ్య, ఉప్పు సుబ్బారావు, కట్టా ఆర్లప్ప, రావి సూర్యనారాయణ, షరాబు వెంకటేశ్వరరావు, కావేటి నరసయ్య, సయ్యద్ రవూఫ్, వల్లభనేని రవి, బానోత్ కృష్ణ, ఏనుగుల అంజి, బండి వెంకటి, కుక్క అంజన్ రావు, తడికమళ్ల సామేలు, దార్ల నరసింహారావు, పూసులూరి శ్రీనివాసరావు, చారుగుండ్ల సందీప్, రాచమళ్ళ నాగేశ్వరరావు, గద్దె నరేష్, కొత్తపల్లి వెంకటేశ్వర్లు, ఖమ్మంపాటి రమేష్, ఖమ్మంపాటి పుల్లారావు, బానోతు లక్ష్మణ్, ఏనుముల శివ, దర్నాసి కరుణకర్, మేకల భద్రాచలం, కాశీమాళ్ళ పావనం, శంకర్రావు, శిరసాని రాజు, పైళ్ల విశ్వనాథం, ఇంతియాజ్, రామవరపు ప్రసాద్, కంచపోగు సురేష్, రవి, సురేష్, పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# టియుడబ్ల్యూజే ఖమ్మం జిల్లా కార్యవర్గ సభ్యులుగా ఎస్కే మునాఫ్

కల్లూరు, జూలై 24, ప్రభాతవార్త:

టియుడబ్ల్యూజే ఖమ్మం జిల్లా కార్యవర్గ సభ్యులుగా కల్లూరుకు చెందిన ప్రముఖ దిన పత్రిక విలేఖరి ఎస్కే మునాఫ్ నియమితులయ్యారు. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు దామాల దయాకర్ రావు,



కల్లూరు మండల విలేకరులు అబ్బాస్, వేము రాంబాబు, కాకిత రామారావు, శ్రీనివాస్ రాథోడ్ తదితరులు మునాఫ్ ను శాలువాతో సన్మా నించి అభినందించారు.

# ఉపాధ్యాయుల సమస్యలను వెంటనే పరిష్కరించాలి

**- యుఎస్‌పిసి నేతలు డిమాండ్**



**నేలకొండపల్లి, జూలై 24 ప్రభాతవార్త :**
ఉపాధ్యాయుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని టిపిటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి టి.వెంగళరావు, యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి కట్టా పద్మ ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు. ఉపాధ్యాయ, విద్యారంగ సమస్యల తక్షణ పరిష్కారం కోసం దశలవారీ పోరాటంలో భాగంగా గురువారం నేలకొండపల్లి మండల ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ (యుఎస్ పిసి) ఆధ్వర్యంలో స్థానిక తహశీల్దార్ ఒరుగంటి వెంకటేశ్వర్లుకు వినతి పత్రం అందజేసారు. అనంతరం టిపిటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి వెంగళరావు, యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి కట్ట పద్మ మాట్లాడుతూ విద్యారంగ, ఉపాధ్యాయ సమస్యలను ప్రభుత్వం సత్వరమే పరిష్కరించాలని, నలభై మంది విద్యార్థులు దాటితే తరగతికి ఒక ఉపాధ్యాయుడిని నియమించాలని, ఉపాధ్యాయుల బదిలీలు, పదోన్నతులు వెంటనే నిర్వహించాలని, సిపిఎస్ విధానాన్ని రద్దుచేసి ఓపిఎస్ విధానాన్ని పునరుద్ధరించాలని, రిటైర్ అయిన ఉపాధ్యాయుల బెనిఫిట్స్ వెంటనే చెల్లించాలని, పెండింగ్ లో ఉన్న డిఏ లను సత్వరమే విడుదల చేయాలని, పిఆర్సి రిపోర్టు తెప్పించుకొని అమలు చేయాలని, జీవో నెంబర్ 317 కారణంగా స్థానికత కోల్పోయిన ఉపాధ్యాయులను స్థానిక జిల్లాలకు పంపాలని, అన్ని రకాల పెండింగ్ బిల్లులను వెంటనే విడుదల చేయాలని, గురుకుల టైం టేబుల్ మార్చాలని, కేజీబీవీ ఉపాధ్యాయుల సమ్మె కాలపు వేతనం చెల్లించాలని, మినిమం టైం స్కేల్ అమలు చేయాలని, గురుకుల మోడల్ స్కూల్ ఉపాధ్యాయులకు 010 పద్దు ద్వారా వేతనాలు చెల్లించాలని వారు డిమాండ్ చేసారు. ఈ కార్యక్రమంలో యు.ఎస్.పి.సి సంఘాల నాయకులు తొర్తి గురవయ్య, జ్యోతి, రామారావు, గోవిందరావు, కరుణశ్రీ, కోటేశ్వరరావు, నాగుల్ మీరా రామ్ నరేష్, గోపాల్ రావు, నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# టియుడబ్ల్యూజె (ఐజెయు) జిల్లా ఉపాధ్యక్షులుగా పోలంపల్లి ఎన్నిక



**నేలకొండపల్లి, జూలై 24 ప్రభాతవార్త :**
తెలంగాణ వర్కింగ్ జర్నలిస్టు యూనియన్ టియుడబ్ల్యూజె (ఐజెయు) జిల్లా ఉపాధ్యక్షులుగా భైరవునిపల్లి గ్రామంకు చెందిన జర్నలిస్ట్ పోలంపల్లి నాగేశ్వరరావు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. గురువారం వైరా పట్టణం లోని శబరి గార్డెన్ లో జరిగిన సంఘం జిల్లా 4 వ మహాసభలో ఈ ఎన్నిక జరిగింది. ఈ సందర్భంగా పోలంపల్లి నాగేశ్వరరావు మాట్లాడుతూ తన పై ఎంతో నమ్మకంతో ఇంతటి పదవీ బాధ్యతలు అప్పగించిన టియుడబ్ల్యూజె రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కట్టెకోల రాంనారాయణ, జిల్లా అధ్యక్షులు ఏనుగు వెంకటేశ్వరావుకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. జర్నలిస్టులకు ప్రభుత్వం వెంటనే ఇళ్ల స్థలాలు, హెల్త్ కార్డులు, అక్రిడేషన్ కార్డులు వెంటనే ఇవ్వాలని ఆయన డిమాండ్ చేసారు. రాత్రింబవళ్లు వార్తా సేకరణలో నిమగ్నమై పత్రికా రంగంలో కీలక భూమిక పోషిస్తున్న గ్రామీణ విలేకర్లకు వేతనాలు చెల్లించేలా చూడాలని ఆయన చెప్పారు. పోలంపల్లి నాగేశ్వరరావు ఎన్నిక పట్ల పలువురు ప్రజాప్రతినిధులు, రాజకీయ నాయకులు, అధికారులు అభినందనలు తెలిపారు.

# సైబర్ నేరాలపై అవగాహన



**ములకలపల్లి, జూలై 25 ప్రభాతవార్త :**
యువత సైబర్ నేరాల పట్ల జాగ్రత్తగా ఉండాలని ములకలపల్లి ఎస్సై కిన్నెర రాజశేఖర్ అన్నారు. గురువారం మండల పరిధిలోని ముత్యాలంపాడు యువకులకు సైబర్ నేరాలపై అవగాహన కల్పించారు. యువత సెల్ఫోన్లలో తెలియని లింకులు, అప్లికేషన్లు ఓపెన్ చేయవద్దని, ఎవరైనా కాల్ చేసి బ్యాంకు, ఇతర వివరాలు చెప్పాలని కోరితే ఎవరూ చెప్పవద్దని, ఓటీపీలు చెప్పవద్దని సూచించారు. గ్రామాల్లో యువత గంజాయి, డ్రగ్స్ వంటి చెడువ్యసనాలకు దూరంగా ఉండాలని, దేశ భవిష్యత్ యువత చేతుల్లోనే ఉందన్నారు. సెల్ఫోన్లో సైబర్ నేరాలు, ఇతర తెలియని సమాచారం ఉంటే ఎవరూ లింకులు ఓపెన్ చేయకుండా జాగ్రత్తలు పాటించాలన్నారు. ఈ కార్యక్రమంలో పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# ఆలిండియా ఎరుకల సంఘం మండల కమిటీ ఎన్నిక



**ములకలపల్లి, జూలై 24 ప్రభాతవార్త :**
ములకలపల్లిలో జగన్నాధం నారాయణ అధ్యక్షతన గురువారం జరిగిన సమావేశంలో ఆలిండియా ఎరుకల సంఘం నూతన మండల కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సంఘం మండల అధ్యక్షునిగా జగన్నాధం నారాయణ, సహాధ్యక్షులుగా పొన్న నాగేశ్వరరావు, ప్రధాన కార్యదర్శిగా మొగిలి ప్రకాష్, కోశాధికారిగా పొన్నా వెంకటేశ్వర్లు, కార్యదర్శులుగా గరికె వెంకటేశ్వర్లు, ఎర్రబడి శ్రీను, మేడ వెంకటేశ్వర్లు(చంటి), బొజ్జగాని నరేష్, ఇట్టా నర్సింహారావు, గరికె కృష్ణ, గరికె తిరుపతిరావు, గరికె నాగేశ్వరావు, మూకర లాజర్, ముఖ్య సలహాదారులుగా గరికె రాంబాబు, గరికె లక్ష్మయ్యలు ఎన్నికయ్యారు. ఈ సమావేశానికి ఆ సంఘం కోకన్వీనర్ గరికె శ్రీనివాస్ ముఖ్యఅతిధిగా హాజరై ఆదివాసీ ఎరుకుల గిరిజన తెగ జనాభా దామాషా ప్రకారం విద్య, ఉద్యోగ, సంక్షేమ, ఆర్థిక, రాజకీయ, సామాజిక, సాంస్కృతిక రంగాల్లో వాటాను సాధించుకోవడం కోసం 1997 ఆగస్టు 3న ఎరుకుల హక్కుల పోరాట సమితి ఆవిర్భవించిందని, 28 ఏళ్ల పూర్తిచేసుకుని 29వ సంవత్సరంలో అడుగుపెడుతున్న సందర్భంగా ఆగస్టు 3న హైదరాబాద్లోని బాగలింగంపల్లి సుందరయ్య విజ్ఞానకేంద్రంలో నిర్వహించే ఆవిర్భావ దినోత్సవానికి ఎరుకులు వేలాదిగా తరలిరావాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో సంఘం నాయకులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.

# పుణ్యక్షేత్రాల సందర్శన కోసం ఆర్టీసీ ప్రత్యేక బస్సులు

**- కొత్తగూడెం ఆర్టీసీ డిపో మేనేజర్ దేవేందర్ గౌడ్**



**చండ్రుగొండ ప్రభాతవార్త :**
పుణ్యక్షేత్రాలు సందర్శన కోసం ఆర్టీసీ ప్రత్యేక బస్సులను ఏర్పాటు చేయడం జరిగిందని ఈ అవకాశాన్ని ప్రయాణికులు సద్వినియోగం చేసుకోవాలని కొత్తగూడెం ఆర్టీసీ డిపో మేనేజర్ దేవేందర్ గౌడ్ తెలిపారు. గురువారం చండ్రుగొండ మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.... ప్రయాణికుల అవసరాల కోసం పుణ్యక్షేత్రాలైన వేములవాడ, అమరావతి, పెనుగొండ, వాడపల్లి, ద్రాక్షారామం, యాదగిరిగుట్ట, స్వర్ణగిరి, పుణ్యక్షేత్రాలు, సందర్శన ప్రాంతాలకు, ఆర్టీసీ డిపో నుంచి ప్రత్యేక బస్సులను ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. ఎంతోమంది ప్రయాణికులు మేము 30 మంది ఉన్నామని మేము పుణ్యక్షేత్రాలు సందర్శించడానికి ప్రత్యేక బస్సును ఏర్పాటు చేయాలని ఎంతోమంది ప్రయాణికులు తమను కోరుతున్నారని. దీనిని దృష్టిలో పెట్టుకొని ఈ ప్యాకేజీని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. కావున ప్రయాణికులు ఏదైనా ప్రాంతం సందర్శన కోసం వెళ్లాలనుకుంటే కనీసం 30 మంది ప్రయాణికులు ఉంటే డీలక్స్, సూపర్ లగ్జరీ, బస్సులను వారి వద్దకే నేరుగా పంపించడం జరుగుతుందన్నారు. కావున ప్రయాణికులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఆర్టీసీలో ప్రయాణం సురక్షిత ప్రయాణం అన్నారు. బస్సులు కావాల్సినవారు ఫోన్ నెంబర్ 9010374644 , 7382858008 , కు సంప్రదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో విబిట ఇసనపల్లి శ్యామల్, ఆర్టీసీ సిబ్బంది, గ్రామస్తులు, పాల్గొన్నారు.






# ఘనంగా కేటీఆర్ పుట్టినరోజు వేడుకలు

**నేలకొండపల్లి, జూలై 24 ప్రభాతవార్త :**



బిఆర్ఎస్ పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షుడు, మాజీ మంత్రి కేటీఆర్ పుట్టినరోజు వేడుకలు గురువారం నేలకొండపల్లి లోని మండల బిఆర్ఎస్ పార్టీ కార్యాలయం నందు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బర్త్ డే కేక్ ను నేలకొండపల్లి మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు ఉన్నం బ్రహ్మయ్య కట్ చేసి శుభాకాంక్షలు చెప్పారు. ఆతర్వాత, నాయకులకు, కార్యకర్తలకు పులిహోర పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఉన్నం బ్రహ్మయ్యమాట్లాడుతూ కేటీఆర్ ఎల్లప్పుడూ ఆరోగ్యంగా ఉండాలని, తెలంగాణ రాష్ట్ర ప్రజల్ని కాపాడే క్రమంలో భగవంతుడు వారికి అన్ని విధాలుగా మనోధైర్యాన్ని, ఆశీస్సులు అందించి ముందుకు నడిపించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో జడ్పీ మాజీ వైస్ చైర్మన్ మరికంటి ధనలక్ష్మి, పైనంపల్లి,నేలకొండపల్లి, నాచేపల్లి పిఏసిఎస్ అధ్యక్షులు డాక్టర్ నాగుబండి శ్రీనివాసరావు, కోటి సైదారెడ్డి, తన్నీరు సత్యనారాయణ, సిడిసి మాజీ చైర్మన్ నెల్లూరి లీలాప్రసాద్ , మండల బిఆర్ఎస్ కార్యదర్శి వెన్నబోయిన శీను, మండల బిఆర్ఎస్ నాయకులు మరికంటి రేణుబాబు, ఎండి వాజిద్ , షేక్ .హుస్సేన్ , శీలం వెంకటలక్ష్మి ,కమదన ప్రవీణ్, కుండా శ్రీనివాసరావు,తెల్లగొర్ల లింగస్వామి, నంబూరి సత్యనారాయణ, కొండా కనకప్రసాద్ , పగిడికత్తుల రాంబాబు, దాసరి ఉదయ్, బాజా నాగేశ్వరరావు, జటంగి వెంకన్న, బొనగిరి కిరణ్, మారగాని పద్మారావు, కుక్కల సామేలు, లింగం యలమంద తదితరులు పాల్గొన్నారు.

# వరిలో వెదజల్లే విధానంతో అధిక లాభాలు

**- మండల వ్యవసాయ అధికారి ఎం.రాధ వెల్లడి**

**నేలకొండపల్లి జూలై 24 ప్రభాతవార్త:**



రైతులు వరి సాగులో వెదజల్లే విధానం ద్వారా అధిక దిగుబడులు సాధించవచ్చని నేలకొండపల్లి మండల వ్యవసాయ అధికారి ఎం.రాధ వెల్లడించారు గురువారం చెన్నారం గ్రామంలో ప్రకృతి వ్యవసాయంలో భాగంగా వేదజల్లె విధానంలో రైతులు సాగు చేసిన వరి పంటను పరిశీలించి రైతులకు తగు సూచనలు, సలహాలు ఆమె తెలిపారు. ప్రకృతి వ్యవసాయంలో సుడో మోనాస్, భాస్వరం కరిగించే శిలీంధ్రం, ట్రైకోడర్మ విరిడి యొక్క ఉపయోగం గురించి ఆమె రైతులకు వివరించారు. అనంతరం, నేలకొండపల్లి లోని ఎరువుల దుకాణాలను ఆమె తనిఖీ చేసారు. ఎరువుల దుకాణాలలో స్టాక్ బోర్డు పట్టికను, స్టాక్ రిజిస్టర్లను ఆమె పరిశీలించారు. ఎరువుల దుకాణాల డీలర్లు ప్రభుత్వ నిర్ణీత ధరలకు మాత్రమే ఎరువులను, పురుగు మందులను విక్రయించాలని లేని యెడల తగు చర్యలు తీసుకుంటామని ఆమె చెప్పారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారులు అరవింద్, దుర్గాభవాని, ఎరువుల దుకాణాల డీలర్ లు, రైతులు పాల్గొన్నారు.



# పిల్లల భవిష్యత్తు ఉజ్వలంగా మార్చే బాధ్యత ఉపాధ్యాయులది

**రాష్ట్ర విద్యా శాఖ కార్యదర్శి డాక్టర్ యోగితా రాణా**

**ప్రతి విద్యార్థికి కనీస విద్యా ప్రమాణాలు అందేలా చర్యలు**

**తరగతి గదిలో టీచర్ స్టూడెంట్ ఇంటరాక్షన్ అధికంగా ఉండేలా బోధన**

**జీరో ఎన్ రోల్ మెంట్ పాఠశాలలో విద్యార్థుల నమోదుపై ప్రత్యేక శ్రద్ధ**

**సెప్టెంబర్ నుంచి 10వ తరగతి విద్యార్థులకు ప్రత్యేక తరగతులు ప్రారంభించాలి**

**యూ.డి.ఐ.ఎస్.సి పోర్టల్ లో పాఠశాల సంబంధించి వివరాలు పక్కాగా నమోదు**

**సమీకృత జిల్లా కలెక్టరేట్ లో ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం, సూర్యాపేట, మహబూబాబాద్ జిల్లాల విద్యా శాఖ అధికారులతో సమీక్షించిన యోగితా రాణా**

**ఖమ్మం, జూలై 24, ప్రభాతవార్త :**

పిల్లల భవిష్యత్తు ఉజ్వలంగా మార్చే బాధ్యత ఉపాధ్యాయులపై అధికంగా ఉంటుందని రాష్ట్ర విద్యా శాఖ కార్యదర్శి డాక్టర్ యోగితా రాణా అన్నారు.గురువారం కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో రాష్ట్ర విద్యా శాఖ కార్యదర్శి, విద్యా శాఖ సంచాలకులు డాక్టర్ ఈ. నవీన్ నికోలస్, అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజలతో కలిసి విద్యా శాఖ అధికారులతో సమీక్షి ంచారు.విద్యా శాఖ కార్యదర్శి డాక్టర్ యోగితా రాణా మాట్లాడుతూ.. రెండు రోజులుగా మోడల్ స్కూల్స్, ప్రభుత్వ పాఠశాలలను తనిఖీ చేస్తున్నానని, సింగరేణి మండలం కారేపల్లి మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ పని తీరు కారణంగా పాఠశాల అద్భుతంగా ఉందని, అక్కడ మంచి వాతావరణం ఉందని, విద్యార్థులకు ఉజ్వల భవిష్యత్తు లభిస్తుందని నమ్మకం కలిగిందని అన్నారు.ఖమ్మం ఎన్.ఎస్.సి కాలనీలో ప్రాథమిక పాఠశాలలో ప్రస్తుత సంవత్సరం 140 మంది విద్యార్థులు అదనంగా జాయిన్ అయ్యారని, తెలుగు టీచర్ క్లాస్ వింటే తనకుకూడా అటువంటి ఉపాధ్యాయురాలు కావాలని ఆకాంక్ష వచ్చినట్లు తెలిపారు. మన పాఠశాలలకు వచ్చే పిల్లలకు పాఠశాలలో ఏం నేర్పిస్తామో అదే వారి జీవితంలో కీలకం అవుతుందని అన్నారు. పూర్వ కాలంలో యువరాజుగా ఉన్న అర్జునుడు తన గురువు ద్రోణాచార్యులకు అత్యంత మర్యాద ఇచ్చేవారని, తన దగ్గర ఉన్న సంపద, రాజ్యం ఒక క్షణంలో కోల్పోవచ్చు, కానీ గురువు అందించిన విద్య శాశ్వతంగా నిలిచిపోతుందని చెప్పాడని, మన సమాజంలో గురువు దైవంతో సమానం అవుతారని అన్నారు. మంచి పాఠశాలలను స్ఫూర్తిగా తీసుకుంటూ మిగిలిన విద్యాసంస్థలు కూడా సరైన మార్గంలో నడవాలని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ఐటి, వ్యవసాయ, పాల ఉత్పత్తి, చేప ఉత్పత్తి రంగాలలో అద్భుత ఫలితాలను సాధించామని, ప్రస్తుతం విద్యారంగంలో కూడా అటువంటి విప్లవాత్మకమైన మార్పులు ఉపాధ్యాయుల వల్లే సాధ్యం అవుతాయని అన్నారు.భవిష్యత్తు పరిస్థితులకు అనుగుణంగా మన పిల్లలను సిద్ధం చేయాలని అన్నారు. ఉపాధ్యాయుల బోధన పద్ధతులు, అనుసరించే టీ.ఎల్.ఎం కారణంగా విద్యార్థులు పరీక్షల్లో ఉన్నతమైన ఫలితాలు సాధిస్తారని అన్నారు. విద్యాశాఖ అధికారి, ఎం.ఈ.ఓ. పాఠశాలలను తనిఖీ చేసే సమయంలో తప్పనిసరిగా ఉపాధ్యాయుల బోధనా విధానాన్ని గమనించాలని, టీచర్స్ మరింత మెరుగ్గా విద్యార్థులకు బోధించేలా అవసరమైన సలహాలు అందించి వారిని బలోపేతం చేయాలని అన్నారు. టీచర్స్ కు లెసన్ ప్లాన్, టి.ఎల్.ఎం సిలబస్, డిజిటల్ కంటెంట్ పట్ల అవగాహన కల్పించాలని అన్నారు. టీచర్స్ పిల్లలతో ఇంటరాక్ట్ అవుతూ బోధించేలా చూడాలని అన్నారు. ప్రతి విద్యార్థికి కనీస విద్యా ప్రమాణాలు ఉండేలా కృషి చేయాలని, ప్రతి రోజు 20 నిమిషాల పాటు ఏఐఎఎక్స్ఎల్ ల్యాబ్ లో విద్యార్థి గడిపేలా చూడాలని, వర్క్ బుక్స్ అభ్యాసన తప్పనిసరిగా విద్యార్థులు పూర్తి చేయాలని అన్నారు. పాఠశాలలో స్పష్టమైన మార్పు కనిపించాలని, అవసరమైన ల్యాబ్, ఇతర సౌకర్యాలు పూర్తి స్థాయిలో కల్పించాలని అన్నారు. పాఠశాలలో ఉపాధ్యాయులు సకాలంలో విధులకు హాజరు కావాలని తప్పనిసరిగా ఎఫ్.ఆర్.ఎస్ ద్వారా హాజరు నమోదు చేయాలని విద్యాశాఖ కార్యదర్శి ఆదేశించారు. ప్రైవేట్ పాఠశాలల కంటే ప్రభుత్వ పాఠశాలలో అధికంగా ఉపాధ్యాయులు అందుబాటులో ఉన్నారని తెలిపారు. మన ఉపాధ్యాయులను సమర్థవంతంగా వినియోగించుకుంటూ నాణ్యమైన విద్యను సమర్థవంతంగా అందించాలని, జిల్లాలో అవసరమైన చోట ఉపాధ్యాయుల అడ్జస్ట్మెంట్ చేసుకోవాలని ఆమె సూచించారు. జీరో ఎన్ రోల్ మెంట్ పాఠశాలల ఏరియాలో క్షేత్రస్థాయి అంగన్వాడీ కేంద్రాన్ని పరిశీలించి అక్కడ విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలలో చేరే విధంగా రెగ్యులర్ గా అవగాహన కల్పించాలని అన్నారు. ప్రతి ఉన్నత పాఠశాలలో 10వ తరగతి ఫలితాలను సబ్జెక్టు వారిగా రివ్యూ చేయాలని, వచ్చే సంవత్సరం ఉన్నతమైన ఫలితాల సాధనకు కృషి చేయాలని అన్నారు. సెప్టెంబర్ నెల నుంచి 10వ తరగతి విద్యార్థులకు ప్రత్యేక తరగతులు ప్రారంభించాలని, పిల్లలకు స్నాక్స్ కోసం నిధులు అందిస్తామని , మంచి నాణ్యమైన స్నాక్స్ అందించే ప్రణాళిక తయారు చేయాలని అన్నారు. 10వ తరగతి ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులు తప్పనిసరిగా ప్రభుత్వ జూనియర్ కళాశాలలో జాయిన్ అయ్యేలా చూడాలని అన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో ప్రత్యేకంగా ఆధార్ కార్డు జారీ క్యాంపు ఏర్పాటు చేసి విద్యార్థులందరికీ తప్పనిసరిగా ఆధార్ ఉండేలా చూడాలని అన్నారు. యూ.డి.ఐ.ఎస్.సి. పోర్టల్ లో పాఠశాల సంబంధించి వివరాలు పక్కాగా నమోదు చేయాలని అన్నారు. ఎఫ్.ఆర్.ఎస్. హాజరు, విద్యార్థులకు అపార్ జనరేట్ చేయడంపై కలెక్టర్ లతో చర్చించి వంద శాతం జరిగేలా చూడాలని అన్నారు. ఉపాధ్యాయులు ఏఐ టూల్స్ పై పూర్తి స్థాయిలో అవగాహన పెంచుకోవాలని అన్నారు. 30 మంది విద్యార్థులు ఉన్న ప్రాథమిక పాఠశాలలో ఏఐ ల్యాబ్ ఏర్పాటు చేయడం జరుగుతుందని అన్నారు. ఆర్.బీ.ఎస్.కే బృందాలు రెగ్యులర్ గా విద్యార్థుల హెల్త్ చెకప్ చేసేలా చూడాలని అన్నారు. పాఠశాలల్లో న్యూట్రిషన్ గార్డెన్ ఏర్పాటు చేయాలని అన్నారు. రెసిడెన్షియల్ పాఠశాలలో పిల్లలకు ఆహారం మెనూ ప్రకారం అందించాలని, నాన్ వెజ్ వండే సమయంలో నాణ్యతను ఒకటికి రెండు సార్లు పరిశీలించాలని, వంట సరిగ్గా చేయాలని అన్నారు. త్రాగునీటి కలుషితం కాకుండా జాగ్రత్త వహించాలని అన్నారు.అడల్ట్ అక్షరాస్యత పెంచాలని, ఓపెన్ స్కూల్లో నమోదు చేయాలని అన్నారు. భవిత సెంటర్ లో దివ్యాంగ పిల్లలకు నాణ్యమైన విద్య అందేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. విద్యా శాఖ సంచాలకులు డాక్టర్ ఈ. నవీన్ నికోలస్ మాట్లాడుతూ.. పీఎం శ్రీ సంబంధించి బడ్జెట్ విడుదలఅవుతుందని, విద్యాశాఖ అధికారులు, మండల విద్యా శాఖ అధికారులు పీఎం శ్రీ పాఠశాలలను క్షేత్ర స్థాయిలో తనిఖీ చేసి అవసరమైన ప్రతిపాదనలను పక్కాగా పంపాలని ఆదేశించారు. కృత్రిమ మేధస్సు ద్వారా కనీస విద్యా ప్రమాణాల పెంపు అంశంపై పుస్తకాలను అందిస్తామని, ఏఐ ల్యాబ్ వినియోగంపై ఉపాధ్యాయులకు అవగాహన కార్యక్రమాలు కూడా నిర్వహిస్తామని తెలిపారు. వనమహోత్సవ కార్యక్రమం క్రింద ప్రతి పాఠశాలకు కేటాయించిన లక్ష ్యం మేరకు మొక్కలు నాటి వాటి సంరక్షణకు చర్యలు తీసుకోవాలని అన్నారు.

రెసిడెన్షియల్ స్కూల్స్, మోడల్ స్కూల్స్, కేజీబీవీలలో అవసరమైన మరమ్మత్తులు, ఇతర వసతుల కల్పనకు ప్రతిపాదనలు పంపితే ప్రభుత్వంతో చర్చించి వెంటనే నిధులు మంజూరు చేస్తామని అన్నారు. అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ మాట్లాడుతూ రెసిడెన్షియల్ విద్యా సంస్థలకు డిమాండ్ ఉందని, వీటిలో సీట్లు రాని వారికి జూనియర్ కళాశాల, కేజీబీవీ లలో అడ్మిషన్ తీసుకునేలా చర్యలు తీసుకుంటామని అన్నారు. సాంకేతిక కారణాల వల్ల పాఠ్య పుస్తకాలు, వర్క్ బుక్స్, ఏకరూప దుస్తులు పంపిణీ వివరాలు ఆన్ లైన్ లో నమోదు పూర్తి కాలేదని, త్వరలో ఈ వివరాలను అప్ డేట్ చేస్తామని అన్నారు. అనంతరం ఎస్.ఎస్.సీలో అత్యధిక ఉత్తీర్ణత శాతం సాధించిన, స్కూల్ రీ ఓపెన్ చేసిన, ఎన్రోల్మెంట్ పెంచిన ఎం.ఈ.ఓ లను సన్మానించారు. ఓపెన్ స్కూల్ గోడపత్రికను ఆవిష్కరించారు. ఈ సమీక్షలో టి.జి.ఆర్.ఈ.ఐ.ఎస్. కార్యదర్శి రమణ కుమార్, అడిషనల్ డైరెక్టర్ రాజీవ్, భద్రాద్రి ట్రైనీ కలెక్టర్ సౌరబ్ శర్మ, ఆర్.జె.డి. సత్యనారాయణ రెడ్డి, జెడిఎస్ మదన్ మోహన్, సమగ్ర శిక్ష జెడి వెంకటనర్సమ్మ, కెజిబివి రాష్ట్ర కో ఆర్డినేటర్ డాక్టర్ హెచ్. హరీష్, మోడల్ స్కూల్స్ రాష్ట్ర ఏ.ఎం.ఓ. బిడిఆర్ఎస్ మంజరి, సి.ఎస్.ఎఫ్. అసోసియేట్ డైరెక్టర్ జి.సురేష్, పి జామ్ కో ఫౌండర్ ప్రాంజలి పాఠక్, ఈడబ్ల్యుఐడిసి షఫీమియా, జిల్లా విద్యా శాఖ అధికారి ఎస్. సత్యనారాయణ, ఖమ్మం, సూర్యాపేట, భద్రాద్రి కొత్తగూడెం, మహబూబాబాద్ జిల్లాల విద్యా శాఖ అధికారులు, ఎం.ఈ .ఓలు, హెడ్మాస్టర్లు,అడల్ట్ఎడ్యుకేషన్ అధికారులు, డి.ఆర్.డి.ఓలు, సంబంధిత అధికారులు, పాల్గొన్నారు.

# హామీలు అమలు చేయని ముఖ్యమంత్రి రాజీనామా చేయాలి

**వికలాంగుల పెన్షన్ తక్షణమే పెంచాలి**

**పెన్షన్ పెంచకపోతే ఆగస్టు 13న హైదరాబాద్‌లో మహా గర్జన**

**మందకృష్ణ మాదిగ హెచ్చరిక**



**ఖమ్మం జూలై 24, ప్రభాతవార్త:**

ఎన్నికల మేనిఫెస్టోలో పొందుపరిచిన హామీలు అమలు చేయని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తక్షణమే తన పదవికి రాజీనామా చేయాలని ఎం ఆర్ పి ఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు పద్మశ్రీ అవార్డు గ్రహీత మందకృష్ణ మాదిగ డిమాండ్ చేశారు.వికలాంగుల పెన్షన్ తక్షణమే పెంచాలని, లేనిపక్షంలో పెద్ద ఎత్తున హైదరాబాద్ ఎల్ బి స్టేడియంలో మహా ధర్నా వికలాంగుల పక్షాన నిర్వహిస్తామని ఆయన ప్రభుత్వాన్ని హెచ్చరించారు. వేలాదిమందితో చేయూత పెన్షన్దారుల సన్నాహక మహాసభ ఎల్ హెచ్ పి ఎస్ జిల్లా అధ్యక్షులు బొజ్జ జీవరత్నం అధ్యక్షతన జరిగిన సభలో మందకృష్ణ మాదిగ పాల్గొని ప్రసంగించారు..వికలాంగులకు 6,000 రూపాయలు పెంచాలని, చేయూత పెన్షన్ దారులకు 4000 రూపాయలు పెంచాలని డిమాండ్ చేశారు.కాంగ్రెస్ పార్టీ కాంగ్రెస్ ప్రభుత్వం తన ఎన్నికల మేనిఫెస్టోలో మేము అధికారంలోకి రాగానే వికలాంగులకు 6000 రూపాయలు పెన్షన్ ఇస్తామని, వృద్ధులు వితంతువులకు, నేత గీత, బీడీ కార్మికులకు సమస్త ఆసరా, చేయూత పెన్షన్ దారులకు, 4000 రూపాయలు ఇస్తానని నమ్మబలికి అధికారంలోకి రాగానే ఎన్నికల మేనిఫెస్టోని తుంగలో తొక్కి సమస్త చేయూత పెన్షన్ దారులని నట్టేట ముంచారని ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణ రాష్ట్రంలో తక్షణమే పెన్షన్ల పెంపు విషయమై మాట ఇచ్చి అధికారంలోకి వచ్చారో ఇచ్చిన మాట ప్రకారం తక్షణమే పెన్షన్ పెంచాలని లేకపోతే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు.ఆగస్టు 13 లోపు వికలాంగులకు, సమస్త చేయూత పెన్షన్ దారులకు పెన్షన్ పెంచకపోతే ఆగస్టు 13న లక్షలాదిమంది వికలాంగులు, చేయూత పెన్షన్దారుల మహా గర్జన హైదరాబాద్ ఎల్బి స్టేడియంలో నిర్వహిస్తామని అందుకు ఖమ్మం జిల్లాలో ఉన్న చేయూత పెన్షన్దారుల మొత్తం సిద్ధపడి హైదరాబాద్ కు తరలిరావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వి హెచ్ పి ఎస్ జాతీయ మహిళా అధ్యక్షురాలు ఖమ్మం ఉమ్మడి జిల్లా ఇంచార్జ్ సామినేని భవాని చౌదరి, ఎం ఎస్ పి ఎమ్ ఆర్ పి ఎస్ ఖమ్మం జిల్లా ఇంచార్జ్ కందికట్ల విజయ్ మాదిగ, కూచిపూడి సత్యం మాదిగ, ఎం ఎస్ పి ఖమ్మం జిల్లా అధ్యక్షులు తూరుగంటి అంజయ్య మాదిగ, ఎం ఆర్ పి ఎస్ జిల్లా అధ్యక్షులు కూరపాటి సునీల్ మాదిగ హెచ్పిఎస్ జిల్లా, మండల అధ్యక్షులు గుడిబండ్ల సురేష్, భూలక్షి ్మ, ఉపేందర్, పుల్లమ్మ, భారతి, రాజి, సుజాత, చంద్రిక, రాయల శేషమ్మ, సాయి ని రామకోటయ్య, ఎం కృష్ణ ఎం కృష్ణ, ఉప్పలయ్య, కారుమంచి వెంకన్న, ఆంజనేయులు, పాలకేడి సీతారాములు, సుభద్ర, లక్షి ్మ, పృద్వి, కనకమ్మ, తంగిరాల సీతమ్మ, తురుగంటి బొందమ్మ, కుక్కల సుశీల, నల్లమోతు రమాదేవి, పగిడి కత్తుల ఏదయ్య, కూరపాటి ప్రభాకర్, గొల్లమందల ముత్తారావు, గాజుల నరసింహారావు,తూ రు గంటి రామన్న, బాకీ శ్రీనన్న, గోవింద సురేష్, చిప్పలపల్లి వీరస్వామి తదితరులు పాల్గొన్నారు ,

# కృత్రిమ మేధస్సుతో విద్యా ప్రమాణాలు పెంపు

**విద్యా శాఖ కార్యదర్శి డాక్టర్ యోగితా రాణా**

**ఖమ్మం నగరంలో ప్రతి ప్రాథమిక పాఠశాలలో ఏఐ ల్యాబ్ ఏర్పాటుకు చర్యలు**

**ఎన్.ఎస్.పి. కాలనీ ప్రాథమిక పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన యోగితా రాణా**

**ఖమ్మం విద్యా విభాగం జూలై 24, ప్రభాతవార్త :**

కృత్రిమ మేధస్సు ద్వారా ప్రతి విద్యార్థి కనీస విద్యా ప్రమాణాలు పెంపు లక్ష ్యంగా చర్యలు తీసుకుంటున్నామని రాష్ట్ర విద్యా శాఖ కార్యదర్శి డాక్టర్ యోగితా రాణా అన్నారు.విద్యా శాఖ కార్యదర్శి, విద్యా శాఖ సంచాలకులు డాక్టర్ ఈ. నవీన్ నికోలస్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ లతో కలిసి గురువారం ఖమ్మం ఎన్.ఎస్.పి. కాలనీ లోని ప్రాథమిక పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు.ప్రాథమిక పాఠశాలలోని కృత్రిమ మేధస్సు (ఏఐ) పై ఏర్పాటు చేసిన ఏఐఎఎక్స్ఎల్ ల్యాబ్ ను, 4వ తరగతిలో విద్యా బోధనను విద్యాశాఖ కార్యాదర్శి పరిశీలించి అక్కడి విద్యార్థులతో ముచ్చటించారు.ఏఐ కంప్యూటర్ ల్యాబ్ లో పిల్లలకు ఏం నచ్చింది, కంప్యూటర్ పాఠం అనుభవం ఎలా ఉంది, చదవడం సులభంగా వస్తుందా, అర్థం అవుతుందా వంటి వివరాలను అడిగి తెలుసుకున్నారు. 4వ తరగతిలో బోధన తీరును పరిశీలించిన విద్యా కార్యాదర్శి మంచి బోధనా పద్ధతులను అనుసరిస్తున్న ఉపాధ్యాయురాలు వలసాల ఉమను అభినందించారు. విద్యా శాఖ కార్యదర్శి డాక్టర్ యోగితా రాణా మాట్లాడుతూ..ప్రతి విద్యార్థి కనీస విద్యా ప్రమాణాలు పెంపొందించేందుకు ఏఐ ల్యాబ్ చాలా ఉపయోగపడుతుందని అన్నారు. ఖమ్మం కార్పొరేషన్ లో 30 కంటే ఎక్కువ విద్యార్థులు ఉన్న ప్రతి ప్రాథమిక పాఠశాలలో ఏఐ ల్యాబ్ ఏర్పాటు చేయాలని, ప్రతి రోజూ విద్యార్థులకు ఏఐ ల్యాబ్ తరగతి ఉండేలా షెడ్యూల్ రూపొందించాలని సంబంధిత అధికారులకు సూచించారు. ప్రతి నెలా పిల్లల పురోగతిపై సమీక్షలు పెట్టుకోవాలని, ఖమ్మం నగరాన్ని ప్రాథమిక విద్యలో ఆదర్శవంతంగా తీర్చిదిద్దాలని అన్నారు. ఈ ఆకస్మిక తనిఖీలో అడిషనల్ డైరెక్టర్ రాజీవ్, ఆర్.జె.డి. సత్యనారాయణ రెడ్డి, జెడిఎస్ మదన్ మోహన్, సమగ్ర శిక్ష జెడి వెంకట నర్సమ్మ, కెజిబివి రాష్ట్ర కో ఆర్డినేటర్ డాక్టర్ హెచ్. హరీష్, మోడల్ స్కూల్స్ రాష్ట్ర ఏ.ఎం.ఓ. బిడిఆర్ఎస్ మంజరి, సి.ఎస్.ఎఫ్. అసోసియేట్ డైరెక్టర్ జి.సురేష్, పి జామ్ కో ఫౌండర్ ప్రాంజలి పాఠక్, స్టేట్ జిసిడిఓ. శిరీష, ఈడబ్ల్యుఐడిసి షఫీమియా, జిల్లా విద్యా శాఖ అధికారి ఎస్.సత్యనారాయణ, ప్లానింగ్ కో ఆర్డినేటర్ రామకృష్ణ, హెడ్ మాస్టర్ బుర్రీ వెంకన్న, సీఎంఓ రాజశేఖర్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా కేటీఆర్ జన్మదిన వేడుకలు

**పినపాక, ప్రభాతవార్త, జూలై 24:**



బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారకరామారావు జన్మదిన వేడుకలను ఆ పార్టీ శ్రేణుల ఆధ్వర్యంలో మండల వ్యాప్తంగా గురువారం ఘనంగా నిర్వహించారు. పార్టీ మండల అధ్యక్షుడు పగడాల సతీష్ రెడ్డి ఆదేశాలతో బిఆర్ఎస్ నాయకుల ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి,స్వీట్లు పంచిపెట్టారు. సహకార సంఘ చైర్మన్ రవి శేఖర్ వర్మ,ఆత్మ కమిటీ చైర్మన్ భద్రయ్య ఆధ్వర్యంలో జానంపేట లో గల ఆలయంలో ప్రత్యేక పూజాలు నిర్వహించారు. అనంతరం పినపాక,జానంపెట ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో రోగులకు బ్రెడ్,అరటి పండ్లు అందించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు,మాజీ ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

## ఘనంగా కేటీఆర్ జన్మదిన వేడుకలు

**కరకగూడెం, ప్రభాతవార్త:**



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు,పినపాక మాజీ ఎమ్మెల్యే రేగా కాంతారావు ఆధ్వర్యంలో మండలంలోని పార్టీ కార్యాలయం నందు తెలంగాణ రాష్ట్ర బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్,మాజీ మంత్రివర్యులు,సిరిసిల్ల ఎమ్మెల్యే కేటీఆర్ జన్మదిన సందర్భంగా పార్టీ శ్రేణులతో కలిసి కేక్ కట్ చేసి,కేటీఆర్ కి ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు రావుల సోమయ్య,మాజీ ఎంపీపీ రేగా కాలిక,మండల బీఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు , తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించాలి

**- మండల తహశీల్దార్‌కు వినతి పత్రం అందజేసిన ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ**

**అశ్వాపురం(ప్రభాతవార్త):**



ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ ఆధ్వర్యంలో ఉపాధ్యాయ, విద్యారంగ సమస్యల తక్షణ పరిష్కారం కోసం దశలవారి పోరాటాల్లో భాగంగా గురువారం అశ్వాపురం మండల ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ (యూఎస్పిసి) ఆధ్వర్యంలో మండల తహశీల్దార్ కి మెమోరాండం సమర్పించడం జరిగింది.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యా, ఉపాధ్యాయ రంగంలో ఏళ్ల తరబడి ఉన్న సమస్యలను ప్రభుత్వం సత్వరమే పరిష్కరించాలని జీవో నెంబర్ 25 ను సవరించాలని,60 మంది విద్యార్థులు దాటితేనే ముగ్గురు ఉపాధ్యాయులు అన్న నిబంధనను తక్షణమే ఉపసంహరించుకోవాలని,ఉపాధ్యాయుల బదిలీలు ప్రమోషన్లు వెంటనే నిర్వహించాలని,317 జీవో ద్వారా స్థానికతను కోల్పోయిన ఉపాధ్యాయులను వారి స్థానిక జిల్లాలకు పంపాలని,సిపిఎస్ విధానాన్ని రద్దుచేసి ఓపిఎస్ విధానాన్ని పునరుద్ధరించాలని,రిటైర్ అయిన ఉపాధ్యాయుల బెనిఫిట్స్ వెంటనే చెల్లించాలని,పెండింగ్ లో ఉన్న డిఎ లను సత్వరమే విడుదల చేయాలని, పిఆర్సి రిపోర్టు తెప్పించుకొని అమలు చేయాలని,అన్ని రకాల పెండింగ్ బిల్లులను వెంటనే విడుదల చేయాలని తదితర 30 డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని తహసిల్దార్ ద్వారా పై అధికారులకు చేరవేయాలని చెప్పడం జరిగింది ఈ కార్యక్రమంలో యు ఎస్ పి సి సంఘాల నాయకులు టిఎస్ యుటిఫ్ జిల్లా కార్యదర్శి బి.రాము,టిపిటిఫ్ మండల అధ్యక్ష కార్యదర్శులు క్రాంతికిరణ్,కృష్ణయ్య, టిఎస్ యుటిఫ్ ప్రధాన కార్యదర్శి చంద్రు,మండల నాయకులు రాంబాబు,సుధీర్ కుమార్ అశ్వాపురం మండల ఉపాధ్యాయులు సంఘనాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా కేటీఆర్ జన్మదిన వేడుకలు

**అశ్వాపురం(ప్రభాతవార్త):**



అశ్వాపురం మండలం బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు,పినపాక మాజీ శాసనసభ్యులు ఆదేశాల మేరకు బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు కోడి అమరేందర్ ఆధ్వర్యంలో బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు జన్మదినం సందర్భంగా మండల బి ఆర్ ఎస్ పార్టీ కార్యాలయంలో కేక్ కట్ చేసి అనంతరం సీతారామపురం గ్రామంలో ఉన్నటువంటి మానవీయ వృద్ధాశ్రమంలో వృద్ధులకు పాలు,పండ్లు,బ్రెడ్ పంపిణీ చేసి గ్రీన్ ఇండియా ఛాలెంజ్ లో భాగంగా మొక్కను నాటారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ అధికారంలో ఉన్నా,ప్రతిపక్షంలో వున్నా నిత్యం ప్రజల కోసం పరితపించే నాయకుడు కేటీఆర్ అని,ఐటీ రంగంలో దేశంలోనే తెలంగాణా ను అగ్రభాగాన నిలిపాడని,అందుకే ఇప్పటికీ కూడా ప్రతిపక్షంలో వున్నా వివిధ దేశాల దిగ్గజ కంపెనీల నుండి ఆహ్వానాలు,వారి వేదికలపై ప్రసంగాలు. కేటీఆర్ గొప్పతనాన్ని చాటుతున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో మండల బిఆర్ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శి మర్రి మల్లారెడ్డి,మాజీ ఎంపీపీ కొల్లు మల్లారెడ్డి,మాజీ వైస్ ఎంపీపీ కంచుగట్ల వీరభద్రం,సీనియర్ నాయకులు జాలే రామకృష్ణారెడ్డి,ఈదర సత్యనారాయణ,కందుల కృష్ణార్జునరావు,నియోజకవర్గ ఎస్సీ సెల్ అధ్యక్షుడు వెన్న అశోక్ కుమార్,పాటి మన్మధ రెడ్డి,చిలకా వెంకట రామయ్య,భూక్యా చందు లాల్,గొర్రె ముచ్చు వెంకటరమణ,కడారి వేణు,చల్లా రాజేష్,లకావత్ రామారావు,మందా హుస్సేన్,శివారపు డాక్టర్ బాబు,నరేష్,తదితర యువజన నాయకులు పాల్గొన్నారు.

## గులాబీ దళంలో కేటీఆర్ జన్మదిన వేడుకలు

**- ప్రభుత్వ వైద్యశాలలో రోగులకు పండ్లు ఫలాలు పంపిణీ చేసిన మాజీ జెడ్పిటిసి, ఎంపిపి**



**ఆళ్లపల్లి జూలై 24 ప్రభాతవార్త:**

మండల కేంద్రంలో బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ మాజీ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు జన్మదిన వేడుకలు ఆళ్లపల్లి మర్కోడు గ్రామంలో మాజీ జెడ్పిటిసి కొమరం హనుమంతు మాజీ ఎంపీపీ కొండ్రు మంజు భార్గవి గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ పినపాక శాసనసభ్యులు రేగ కాంతారావు ఆదేశాల మేరకు బిఆర్ఎస్ నేతలు కార్యకర్తల ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి కేటీఆర్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ప్రభుత్వ వైద్యశాలలో డాక్టర్ సంఘమిత్ర ఆధ్వర్యంలో అనారోగ్యంతో వచ్చినటువంటి రోగులకు పండ్లు బ్రెడ్ ప్యాకెట్లు పంపిణీ చేశారు.బిఆర్ఎస్ నేతలు కార్యకర్తలు పెద్ద ఎత్తున పటాకులు కాల్చారు. పెద్ద ఎత్తున సంబరాలు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు పాయం నరసింహారావు కార్యదర్శి బాబా కొమరం వెంకన్న యాసరపు బాబు ఎండీ ఖయ్యూం పొదిల రాము కొమరం వెంకటేశ్వర్లు వేమూరి రాంబాబు బిఆర్ఎస్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## చండ్రుగొండ మండల బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా కేటీఆర్ జన్మదిన వేడుకలు

**చండ్రుగొండ ప్రభాతవార్త :**



బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ మాజీ మంత్రి, కేటీఆర్ జన్మదిన వేడుకలు గురువారం చండ్రుగొండ మండల బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన జన్మదిన వేడుకల్లో పార్టీ మండల అధ్యక్షుడు ధారా వెంకటేశ్వరరావు,(బాబు) భారీ కేకును కట్ చేసి కేటీఆర్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... కేటీఆర్ తెలంగాణ రాష్ట్రం సాధన ఉద్యమాల్లో చురుగ్గా పాల్గొని తెలంగాణ స్వరాష్ట్రం సాధించుకోవడం జరిగిందన్నారు. సాధించుకున్న తెలంగాణ రాష్ట్రంలో మంత్రి పదవి చేపట్టి రాష్ట్రాన్ని అభివృద్ధి పదంలో నడిపించారని. ఐటి పరిశ్రమను ప్రతి జిల్లాకు వ్యాప్తి చేసి నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశం కల్పించడంలో కేటీఆర్ కృషి ఎనలేనిదని కొనియాడారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు సూర వెంకటేశ్వరరావు టిఆర్ఎస్ నాయకులు మేడామోహన్రావు భూపతి రమేష్ నల్లమోతు వెంకట్ నారాయణ సత్తి నాగేశ్వరరావు నరుకుల్లా వాసు రాఘవులు దిబ్ రామ్ రాజ్ మరియు నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

## ప్రజా పోరాట యోధుడు కామ్రేడ్ రావులపల్లి నాగభూషణం

**దుమ్ముగూడెం, ప్రభాతవార్త :**



నిత్యం ప్రజా సమస్యలపై పోరాడి భూస్వాములు, పెత్తందారులకు వ్యతిరేకంగా పోరు నడిపిన యోధుడు సిపిఐ నాయకుడు.రావులపల్లి నాగబోషణం అని, ఆయన ఆశయాలతో ముందుకు సాగాలని జిల్లా కార్యవర్గ సభ్యులు రావుల పల్లి రవి కుమార్ కోరారు. రావులపల్లి నాగభూషణం 11 వర్ధంతి సభను మండల పరిధి లోని నర్సాపురం గ్రామంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన స్తూపం వద్ద సిపిఐ పార్టీ సీనియర్ నాయకులు.మందపాటి సుధాకర్ రెడ్డి జెండా ఎగుర వేసి పూలమాలలతో నివాళ్లు అర్పించారు. అనంతరం రవికుమార్ మాట్లాడుతూ...మండలంలోని నిరుపేద గిరిజన, గిరిజనేతర సాగుచేస్తు న్న అడవి భూములు హక్కుల కోసం వారి పక్షాన నిలబడ్డారని ఆయన అన్నారు. నర్సాపురం గ్రామానికి చెందిన హరిజనులకుఆనాటి ప్రభుత్వంతో దెబ్బలాడి పక్క ఇల్లు నిర్మించిన మహోన్నత వ్యక్తిని ఈనాటికి మర్చిపోలేదాని గుర్తు చేశారు. కార్యక్రమంలో పూలమాలవేసి నివాళులర్పించిన వారిలో మండల కార్యదర్శి బొల్లోజు వేణు,కిలిమి ఎల్లారెడ్డి, సహాయ కార్యదర్శు లు తాటి పూడి రమేష్,కాకా వెంకటేశ్వరరావు,చప్పిడి రామచంద్రరావు, బొంగాల లింగయ్య, రాచకొండ సురేష్ చంచల కృష్ణ, కుర్సం ప్రసాద్, దేగల వినోద్, చంటి తదితరులు పాల్గొన్నారు.

## తహశీల్దార్ కార్యాలయం ముందు విద్యార్థిని ధర్నా

**పెనుబల్లి, జూలై 24, ప్రభాతవార్త:**



పెనుబల్లి తహశీల్దార్ కార్యాలయంలో గురువారం ఓ విద్యార్థిని ధర్నాచేసింది. అగ్రికల్చర్ బిఎస్సి లో చేరేందుకు ఈ నెల 14న ఓ ధ్రువీకరణ పత్రం కోసం మీ సేవ ద్వారా దరఖాస్తును చేసుకుంది ఈనెల 26వ తారీఖున కౌన్సిలింగ్ ఉండటంతో అట్టి ధ్రువీకరణ పత్రాన్ని సమర్పించవలసి ఉంది గురువారం నాటికి అట్టి ధ్రువీకరణ పత్రం రెవెన్యూ అధికారులు మంజూరు చేయకపోవడంతో విద్యార్థిని ఆందోళన చెంది కార్యాలయం ముందు ధర్నాకు కూర్చుంది. తహశీల్దార్ యస్ వి నారాయణ మూర్తి వివరణ కోరగా దరఖాస్తు అందిన మాట వాస్తవం గిర్దావర్ నివేదిక సక్రమంగా లేదని మళ్ళీ విచారణ కొరకు రాశానని గిర్దావర్ బదిలీ అయ్యారని తెలిపారు. ధర్నా విషయం తెలుసుకుని సమస్య పరిష్కరించానని ధ్రువీకరణ పత్రం మంజూరు చేసామని తెలిపారు.